నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

సంపుటి11 | సంచిక 72a
శుక్రవారం | 5 జనవరి 2018 | విజయవాడ | పేజీలు 12+12+12 | వెల: రూ. 5.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం: శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత రుతువు, పుష్య మాసం, బహుళ పక్ష తిథి : చవితి రా.12.35, ఆశ్లేష ఉ.9.07, వర్జ్యం రా.8.36 నుంచి 10.08 వరకు, రాహుకాలం: ఉ.10.30 నుంచి 12.00 వరకు; దుర్ముహూర్తం: ఉ.8.24 నుంచి 9.12 వరకు, తిరిగి మ.12.24 నుంచి 1.12 వరకు, సూర్యోదయం : ఉ. 6.51 గం; సూర్యాస్తమయం: సా. 5.51 గం.

పేదరిక నిర్మూలన

- పేదరిక నిర్మూలనే ఆశయం
- పరిశుభ్రత కోసం పనిచేయండి
- సింగపూర్‌ను ఆదర్శంగా తీసుకోండి
- మరుగుదొడ్లు నిర్మించుకోకుంటే నిరాహార దీక్ష చేస్తా
- సమస్యల పరిష్కారానికి కలెక్టర్లపై పోరాటం
- చంద్రన్న బాట కింద రోడ్ల నిర్మాణం
- ఇంటర్నెట్‌తో ఇల్లే విజ్ఞాన ఖని
- సిక్కోలు జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి చర్యలు
- ఉద్దానం కిడ్నీ సమస్యకు పరిష్కార మార్గాలు
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు పాటుపడతామని, ప్రతి ఒక్కరూ ప్రతినబూనాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని ప్రతీ గ్రామంలో ప్రతీ కుటుంబానికి మరుగుదొడ్డి ఉండాలని దీనిపై జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. అవసరమైతే ఒక రోజల్లా నిరాహార దీక్ష చేసి సమస్య పరిష్కారానికి కలెక్టర్లపై పోరా టం చేస్తానని స్పష్టం చేశారు.



(శ్రీకాకుళం నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి): గురువారం శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అసమానతలు పోవాలని, మీ భవిష్యత్తు కోసం రాత్రింబళ్లు కష్టపడుతున్నానన్నారు. విభజన వల్ల అనేక కష్టాలు పడ్డామని, ఆర్థిక ఇబ్బందులు వచ్చినా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెరగాలని, గ్రామాలు ఐకమత్యంగా ఉండాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. జన్మభూమిలో నేడు స్వచ్ఛాంధ్రప్రదేశ్ అంశాన్ని తీసుకున్నామని,

మిగతా 6లో

హామీల అమలెక్కడ?

రాజ్యసభలో ప్రశ్నించిన కేవీపీ రామచంద్రరావు

- విభజన హామీలు అమలు కాలేదని తెలుస్తోంది
- రాజ్యసభలో కేవీపీ విమర్శలు
- ఏపీ పునర్విభజన చట్టాన్ని కేంద్ర సర్కారు అమలు చేయడం లేదు
- మరో వైపు చేస్తున్నామని చెప్పుకుంటున్నారు
- అమలు చేస్తే లోక్‌సభలో టీడీపీ ఎంపీలు ప్రైవేట్ మెంబర్ బిల్లులు ఎందుకు వేస్తారు?

న్యూఢిల్లీ : ఆంధ్ర ప్రదేశ్ పునర్విభజన చట్టాన్ని అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం సరి అయిన రీతిలో వ్యవహరించడం లేదని కాంగ్రెస్ ఎంపీ కేవీపీ రామచంద్రరావు ఆరోపించారు. గురువారం రాజ్యసభలో జీరో అవర్‌లో ఆయన మాట్లాడుతూ, ఆంధ్ర ప్రదేశ్ పునర్విభజన చట్టం గురించి ప్రస్తావించారు. పలు సందర్భాలలో కేంద్ర మంత్రులు విభజన చట్టంలో పేర్కొన్న చాలా విషయాలను అమలు చేశామని చెబుతున్నప్పటికీ అవన్నీ అసత్యాలేనని అన్నారు. ఇటీవల టీడీపీ ఎంపీ రామమ్మోహన్ నాయుడు విశాఖపట్నానికి రైల్వే జోను కోసం ప్రైవేటు మెంబర్ బిల్లు పెట్టిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని ఉటంకిస్తూ కేంద్ర ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉంటున్న తెలుగు దేశం ఎంపీలే విభజన హామీలు అమలు చేయవలసిందిగా కోరుతూ లోక్ సభలో ప్రైవేట్ మెంబర్ బిల్లులు ఫైల్ చేస్తున్నారని కేవీపీ అన్నారు.



వీటిని బట్టే కేంద్ర ప్రభుత్వం విభజన హామీలు అమలు చేయడం లేదని రుజువు అయిందని అన్నారు. కాబట్టి ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరిచి విభజన హామీలన్నింటినీ అమలు చేయాలని ఆయన కోరారు.

పార్లమెంటరీ కమిటీకి తలాక్?


పంతం నెగ్గించుకున్న కాంగ్రెస్

- బీజేపీకి రాజ్యసభలో మైనారిటీ
- ట్రిపుల్ తలాక్‌ను వ్యతిరేకిస్తున్న ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు
- ప్రస్తుత రూపంలో వద్దంటున్న అన్నా డీఎంకే, తెలుగు దేశం
- పార్లమెంటరీ కమిటీకి వెళ్లనున్న కీలక బిల్లు



6లో

కోడిపందేలు జరగకూడదు



- గత తీర్పుల్లో మార్పులేదు
- స్పష్టం చేసిన తెలుగు రాష్ట్రాల హైకోర్టు
- సమీపిస్తున్న సంక్రాంతి
- ఉభయ గోదావరి జిల్లాల్లో వెలుస్తున్న పందెం బరులు
- కత్తులు కట్టకుండా అయితే ఓకేనన్న చంద్రబాబు

వివరాలు 6లో

దేవినేనికి హరీశ్ ఫోన్



- తుంగభద్ర ఆయకట్టుకు త్వరలో నీటి విడుదల
- ఏపీ మంత్రి దేవినేనితో మాట్లాడిన హరీశ్‌రావు
- రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ ఆయకట్టు రైతులకు ఆనందం
- దేవినేనితో మాట్లాడిన తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జోషి
- హరీశ్‌తో ఏపీ సాగునీటి పారుదల కార్యదర్శి శశిభూషణ్



6లో

మోడీ కోసం నెతన్యాహూ అరుదైన కానుక

- గత సంవత్సరం ఇజ్రాయెల్‌లో పర్యటించిన నరేంద్ర మోడీ
- నెతన్యాహూతో కలసి సముద్ర తీర విహారం
- ఉప్పు నీటిని మంచి నీరుగా చేసే వాహనంపై ప్రయాణం
- అదే వాహనాన్ని ఇండియాకు తేనున్న ఇజ్రాయెల్ ప్రధాని



11లో

లోటు ఉన్నా రుణ మాఫీ

- ప్రతి గ్రామంలో డంపింగ్ యార్డులు
- 2019 లోపు 30 లక్షల ఎల్ఈడీ బల్బులు
- ఏపీ ఐటి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి నారా లోకేశ్

(వెలగపూడి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి) : నవ్యాంధ్రను 2022 నాటికి దేశంలో అభివృద్ధి చెందిన మొదటి మూడు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఏపీ ఐటి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. 2029 నాటికి దేశంలో మొదటి స్థానంలోనూ, 2050 నాటికి ప్రపంచంతో పోటీ పడాలని టార్గెట్ పెట్టుకున్నామని వెల్లడించారు. గ్రామాల అభివృద్ధి కి 10 స్టార్ ఫార్ములా అమలు చేయబోతున్నామని, 10 స్టార్ ఆధారంగా గ్రామాలకు ర్యాంకింగ్స్ ఇస్తామని, ర్యాంకింగ్స్ ఆధారంగా గ్రామాలకు ప్లాటినం, గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ అవార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఆరునెలల్లో అత్తోట పంచాయతీలో మిగిలి ఉన్న సిసి రోడ్లు, డ్రైనేజీ, పంచాయతీ భవన నిర్మాణాలను పూర్తి చేస్తామని చెప్పారు. గురువారం గుంటూరు జిల్లా తెనాలి నియోజ కవర్గం కొల్లిపార మండలంలోని అత్తోట జన్మభూమి కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు అధికారుల చుట్టూ తిరగాల్సిన



అవసరం లేదని, ప్రభుత్వం, అధికారులే ప్రజల ముందుకు వస్తున్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని విధంగా రియల్ టైం గవర్నెన్స్ అందిస్తున్నామని, ప్రజా సమస్యలను ముందుగానే గుర్తించి ప్రజలు ఫిర్యాదు చేసే లోపే వాటిని పరిష్కరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 2014 లో మనల్ని కట్టు బట్టలతో బయటకి గెంటేశారని, అప్పులు ఒక రాష్ట్రానికి, ఆస్తులు ఒక రాష్ట్రానికి ఇచ్చారని, ఆఫీస్ లేని

మిగతా 6లో

అంతా ఇంతే!



అంతా మీ కుటుంబం కోసమే అంటున్నారు సార్

కుప్పం నుంచే తొలి గెలుపు



- ప్రజా సంకల్పయాత్రలో వై.ఎస్.జగన్
- కుప్పంలో బాబును ఓడిస్తేనే బీసీలకు మేలు జరుగుతుంది
- బస్సు యాత్ర చేస్తా-కుప్పంలో ప్రతి మండలం తిరుగుతా
- కుప్పంలో వైసీపీ అభ్యర్థిని గెలిపిస్తే బాబు కంటే మెరుగైన అభివృద్ధిచేసి చూపిస్తాం
- పాదయాత్రలో జగన్

(పెద్దూరు నుంచి సూర్య పొలిటికల్‌బ్యూరో ప్రత్యేక ప్రతినిధి) వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కుప్పం నియోజకవర్గం నుంచే ప్రారంభం కావాలని ఆ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా ఆయన గురువారం పెద్దూరులో తనను కలిసి మద్దతు తెలిపిన ప్రజలతో మాట్లాడారు. చంద్రబాబు సొంత నియోజకవర్గమైన కుప్పంలోనే అత్యధికంగా బీసీలు ఉన్నారని, వారందరికీ చంద్రబాబు ఏం చేశారని వైఎస్ జగన్ సూటిగా ప్రశ్నించారు. కుప్పంలో చంద్రబాబును ఓడిస్తే

మిగతా 6లో





వ్యవసాయ రంగానికి పెరిగిన ప్రాధాన్యత

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: రాష్ట్రంలో వ్యవసాయరంగానికి నిరంతర విద్యుత్, ఎకరాకు పెట్టుబడిగా ముందస్తు రూ.8000 చెల్లింపు, కోటి ఎకరాలకు సాగునీరు, నాణ్యమైన విత్తనాల సరఫరాతో రాష్ట్రంలో వ్యవసాయ శాఖకు ప్రాధాన్యత పెరిగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం సచివాలయంలోని తన చాంబర్ లో వ్యవసాయ శాఖ-2018 క్యాలండర్‌ను తెలంగాణ విత్తన ధృవీకరణ ఏజెన్సీ డైరీ, వ్యవసాయ విస్తరణ అధికారుల డైరీ, ఉద్యాన విశ్వవిద్యాలయం క్యాలెండర్-2018 లను ఆయన ఆవిష్కరించారు. అనంతరం పోచారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యవసాయ శాఖకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారని చెప్పారు. 5000 ఎకరాలకు ఒక ఏఈఓ , మండలానికి ఒక ఏఓ ను నియమించడం జరిగిందన్నారు. గత ఏడాదితో రూ.17000 కోట్ల రుణమాఫీ పూర్తి చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో రైతులు తిరిగి అప్పుల బారిన పడకుండా బతకడానికి ఎకరాకు రూ. 8000 ను ముందస్తు పెట్టుబడిగా అందిస్తున్నామని పోచారం అన్నారు. రాష్ట్రంలోని 24 లక్షల కరంటు మోటార్లకు ఇకనుంచి నిరంతర విద్యుత్‌ను అందించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. దేశంలో వ్యవసాయ రంగానికి 24 గంటలు కరంటు సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని పేర్కొన్నారు. కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి, సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో కోటి ఎకరాలకు సాగనీరందించే చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. కేంద్రం ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర తగ్గకుండా పంటల ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నామన్న ఆయన, గత ఏడాది రాష్ట్రంలో 5400 కోనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి లక్షలాది టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. మంచి దిగుబడులు రావాలంటే నాణ్యమైన విత్తనం అవసరమని పోచారం తెలిపారు. తెలంగాణ విత్తన ధృవీకరణ ఏజెన్సీకి దేశంలోనే మంచి పేరొచ్చిందన్న ఆయన, మన రాష్ట్ర ఏజెన్సీని ఐదు రాష్ట్రాల నోడల్ ఏజెన్సీగా కేంద్ర ప్రభుత్వం నియమించిందని చెప్పారు. రాష్ట్రంలో సీడ్ విలేజ్ ప్రోగ్రాంను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. రైతులకు మూలవిత్తనం ఇచ్చి బైబ్యాక్ ద్వారా వారినుండి ధృవీకరణ విత్తనాన్ని కొనుగోలు చేస్తున్నామన్నారు.

ఇంజనీరింగ్ విభాగంలో 'టీమ్'

- ఆన్‌లైన్‌లో మెజర్మెంట్ వివరాలు
- ఎలక్ట్రానిక్ విధానం ద్వారా పనుల పర్యవేక్షణ, నిర్ధారణ
- అక్రమాలకు చెల్లు
- టీమ్‌పై ఇంజనీర్లకు శిక్షణ



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: హైదరాబాద్ మహానగర పాలక సంస్థలో అవినీతి, అక్రమాలకు నిలయాలుగా మారిన విభాగాల్లో బల్దియా కమీషనర్ డాక్టర్ బి.జనార్థన్‌రెడ్డి నూతన సాంకేతిక విధానాన్ని అమలు చేస్తూ అక్రమాలకు ఒక్కొక్కటిగా చెక్ పెడుతున్నారు. ఇప్పటి వరకు పారిశుద్ధ్యం, టౌన్‌ప్లానింగ్ విభాగంలో ఆన్‌లైన్ విధానంతో పర్యవేక్షణ, పనుల నిర్ధారణ, అనుమతుల విధానాన్ని ప్రవేశపెట్టిన ఆయన నేడు ఇంజనీరింగ్ విభాగంలో అక్రమాలకు చెక్‌పెట్టేందుకు నూతన సాంకేతిక విధానాన్ని 'టీమ్'ను ప్రవేశపెట్టారు. గ్రేటర్ హైదరాబాద్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు చేపట్టే పలు ఇంజనీరింగ్ పనులను ఆన్‌లైన్‌లో మెజర్మెంట్ చేపట్టి బిల్లులను చెల్లించేందుకు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా పనుల నిర్ధారణ, పర్యవేక్షణ విధానాన్ని (టీమ్)ను జీహెచ్‌ఎంసీ అమలు చేస్తోంది. బిల్లుల చెల్లింపు, ఎంబీ బుక్‌లో మెజర్మెంట్లను పారదర్శకంగా చేపట్టడం ద్వారా బిల్లుల చెల్లింపులో ఏవిధమైన ఆరోపణలకు తావివ్వకుండా ఉండేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని జీహెచ్‌ఎంసీ నిర్ణయించింది. దీనిలో భాగంగా ఇంజనీరింగ్ పనుల నిర్వహణపై ప్రత్యేక సాఫ్ట్‌వేర్ మొబైల్ అప్లికేషన్ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ రూపొందించింది. టీమ్ అని పిలిచే ఈ ఆధునిక సాంకేతిక విధానం నిర్వహణపై జీహెచ్‌ఎంసీలోని అన్ని ఇంజనీరింగ్ విభాగాల ఇంజనీర్లకు నేడు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్ డా.బి.జనార్థన్‌రెడ్డి, అడిషనల్ కమిషనర్ భారతిహోలీకేరి, సిఇలు జియాఉద్దీన్, సురేష్, శ్రీధర్ ఈ శిక్షణ శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీహెచ్‌ఎంసీ కమిషనర్ డా.బి.జనార్థన్‌రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ పనుల నిర్వహణ, బిల్లుల చెల్లింపులో పారదర్శకత ఉండేందుకు ఈ టీమ్ విధానం తోడ్పడుతుందని తెలిపారు. దేశంలో మొట్టమొదటి సారిగా ప్రభుత్వ సంస్థలో ఈ విధమైన విధానం అమలుచేస్తున్న మొదటి కార్పొరేషన్‌గా హైదరాబాద్‌గు గుర్తింపు వస్తుందన్నారు. టీమ్ విధానం వల్ల జీహెచ్‌ఎంసీ చేపట్టే ఇంజనీరింగ్ పనులు, చెల్లింపులలో పారదర్శకత, జవాబుదారితనం పెరగడంతో పాటు బిల్లుల చెల్లింపులో వివిధ స్థాయిల్లో మెరుగైన పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు. మెజర్మెంట్ బుక్ నమోదులో ఏవిధమైన జాప్యంలేకుండా వేగంగా, సమర్థవంతంగా పనుల నిర్వహణ ఉంటుందని తెలిపారు. నేడు నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమానికి చీఫ్ ఇంజనీర్ నుండి సహాయ ఇంజనీరింగ్ వరకు దాదాపు 400మంది హాజరయ్యారు.అనంతరం

జీహెచ్‌ఎంసీ సెంట్రల్ జోన్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్‌గా పనిచేస్తున్న నల్లవెల్లి జనార్థన్‌రెడ్డి రచించిన జీహెచ్‌ఎంసీలో జీఎస్టి ని అర్థం చేసుకోవడం అనే పుస్తకాన్ని జీహెచ్‌ఎంసీ కమిషనర్ డా.బి.జనార్థన్‌రెడ్డి ఆవిష్కరించారు.

10న ఉప రాష్ట్రపతి వెంకయ్య తిరుమలకు రాక



తిరుమల, సూర్యప్రతినిధి: శ్రీవేంకటేశ్వర స్వామివారి దర్శనార్థం ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు తిరుమలకు ఈనెల 10న రానున్నారు. తిరు మల, తిరుపతి దేవస్థానానికి సమాచారం అందింది. న్యూఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో తిరుపతికి సాయంత్రం 5.35 గంటలకు చేరుకుంటారు. అనం తరం ఇక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం 6.30 గంటలకు తిరుమల పద్మా వతి విశ్రాంతి సముదాయానికి చేరుకుని బస చేస్తారు. 11న శ్రీవారిని దర్శిం చుకుని ఉదయం 11 గంటలకు తిరుమల నుంచి బయలుదేరి రేణిగుంట నుంచి హెలికాప్టర్‌లో నెల్లూరు బయలుదేరి వెళ్లనున్నారు. ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం రెండోసారి తిరుమలకు వస్తున్నారు.

17న మంత్రి మండలి సమావేశం

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : సచివాలయం 1వ బ్లాక్ మొదటి అంతస్తులోని మంత్రి మండలి సమావేశ మందిరంలో ఈ నెల 17వ తేదీ సాయంత్రం 3 గంటలకు మంత్రి మండలి సమావేశం జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు సచివాలయ నియమ నిబంధనలను అనుసరించి సమయానికి ప్రతిపాదనలు పంపాలని సీఎస్ కోరారు.

18, 19 తేదీల్లో కలెక్టర్ల సమావేశం

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : సచివాలయం 5వ బ్లాక్ మొదటి అంతస్తులోని సమావేశ మందిరంలో ఈ నెల 18, 19 తేదీల్లో రెండు రోజులు కలెక్టర్ల సమావేశం జరుగుతుందని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) డాక్టర్ మన్మోహన్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి తమతోపాటు హాజరుకావాల్సిన అవసరం ఉన్న శాఖాధిపతులను మాత్రమే ఆహ్వానించాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులను ఆయన కోరారు.

'సీఎం కేసీఆర్‌కు ఎన్జీవోలంటే ఎంతో ఇష్టం'



హైదరాబాద్: సీఎం కేసీఆర్‌కు ఎన్జీవోలంటే ఎంతో ఇష్టమని మంత్రి హరీశ్‌రావు అన్నారు. రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన టీఎన్జీవోల డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 2018 డైరీ, కేలండర్‌ను ఆవిష్కరించిన మంత్రి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రభుత్వం తమదేనన్నారు. విభజన చట్టంలోని లొసుగుల వల్ల ఇబ్బందులెదుర్కొంటున్నామని చెప్పారు. ఇప్పటికే కొంత మంది ఉద్యోగులను తెలంగాణకు తీసుకొచ్చామని వెల్లడించారు. 24గంటల పాటు విద్యుత్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. ప్రతిపక్ష కాంగ్రెస్ నేతలు అయోమయంలో ఉన్నారన్నారు. కరెంట్ ఘనత వాళ్లదేనని కాంగ్రెస్ నేతలు చెప్పుకోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు రాష్ట్ర సాధనకు కలిసి రాలేదని, రాష్ట్రాభివృద్ధిలోనూ కలిసిరావడంలేదని మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు.


గవర్నర్‌ను కలిసిన టీఎస్‌పీఎస్సీ చైర్మన్



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తెలంగాణలో ఉద్యోగాల భర్తీకి పబ్లిక్ సర్వీస్ కమిషన్ అవలంభిస్తోన్న విధానాలను ఆ సంస్థ చైర్మన్ ఘంటా చక్రపాణి, సభ్యులు గవర్నర్ నర్సింహన్‌కు వివరించారు. టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యులు రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగ నియామకాల ప్రక్రియతో పాటు ఇప్పటివరకు జరిగిన నియామకాల గురించి నరసింహన్‌కు వివరించినట్టు టీఎస్‌పీఎస్సీ చైర్మన్ ఘంటా చక్రపాణి తెలిపారు. త్వరలో భర్తీ కానున్న ఉద్యోగాల గురించి గవర్నర్ అడిగి తెలుసుకున్నట్లు ఆయన చెప్పారు.

వైసీపీ నేతలకు విషయ పరిజ్ఞానం లేదు

ఏపీ జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకూ కడప జిల్లాల్లో సాగునీటి ప్రాజెక్టుల కోసం 2, 182 కోట్ల రూపాయల మేర ఖర్చు చేశామని ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నీరు-చెట్టు కింద మరో 502 కోట్ల రూపాయల్ని వినియోగించామని వెల్లడించారు. ఎండిపోతున్న చీని చెట్లకు నీరందించి రైతులను కాపాడితే చెంబుతో నీళ్లు పోశారంటూ వైసీపీ నేతలు బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నారని మంత్రి ఆక్షేపించారు. జిల్లా వ్యాప్తంగా 4 మీటర్ల మేర భూగర్భ జలాలు పెరగడంతో రాయలసీమ వాసులంతా ఈ ఏడాది సంతోషంగా ఉన్నారని మంత్రి వ్యాఖ్యానించారు. రాయలసీమ ప్రాంతానికి గత ఏడాదిలో 123 టీఎంసీల నీటిని విడుదల చేశామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పులివెందులకు ఒక్క చుక్క నీటిని కూడా ఎందుకు ఇవ్వలేకపోయారో వైసీపీ నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాలని ఎద్దేవా చేశారు. కుప్పం నియోజకవర్గం కంటే ముందు పులివెందులకు నీటిని విడుదల చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని మంత్రి ఉమా అన్నారు. సాగునీటి ప్రాజెక్టులపై విషయ పరిజ్ఞానం లేకుండా వైసీపీ నేతలు, జగన్ మాట్లాడుతుండటం వారి అజ్ఞానాన్ని బయటపెడుతోందని విమర్శించారు. ఈ నెల 8న ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు క్షేత్రస్థాయిలో పనులు పరిశీలిస్తారని ఆయన తెలిపారు. 12వ తేదీ పుణెలో నిర్వహించే పోలవరం త్రీడీ మోడల్‌ను కూడా సందర్శించి డీడీఆర్పీ సమావేశానికి హాజరవుతామని స్పష్టం చేశారు.

కాపుల బీసీ హామీని సంక్రాంతికి అమలు చేయాలి

కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం

వెంకటగిరి,సూర్యప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం కాపులకు ఇచ్చిన హామీని సంక్రాంతి పండుగ కానుకగా చంద్రన్న బీసీ రిజర్వేషన్ పేరుతో సంక్రాంతి నుంచి అమలు చేయాలని కాపు ఉద్యమ నేత, మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం అన్నారు. గురువారం సందర్భంగాఆయన సూర్యప్రతినిధితో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలకు చంద్రన్న కానుక ఇచ్చారన్నారు. అదేవిధంగా కాపు రిజర్వేషన్ కూడా సంక్రాంతి పండుగ నుంచి అమలు చేయాలన్నారు. కాపులకు తహశీల్దారు కార్యాలయంలో బీసీలుగా ధ్రువీకరణ పత్రాలు ఇచ్చిన రోజు నిజమైన పండుగ అన్నారు. గత పది సంవత్సరాలుగా చేస్తున్న ఉద్యమం వల్ల ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ గుర్తుకు వచ్చి అసెంబ్లీలో తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ బిల్లు అమలు చేసేందుకు రాష్ట్రపతి వద్దకు పంపినట్లు చెప్పారన్నారు. వాస్తవానికి గవర్నర్ సంతకంతో రాష్ట్రంలో బిల్లు అమలు చేయవచ్చన్నారు. రెండో చాప్టర్‌లో వచ్చినప్పుడు రాష్ట్రపతి వద్దకు పంపాలన్నారు. కేంద్రప్రభుత్వంలో వచ్చే ఉద్యోగాలు, విద్య విషయంలో ఈ సదుపాయాలు అమలు చేసేందుకు ఇక్కడి నుంచి కేంద్ర బీసీ కమిషన్‌కు, పార్లమెంట్‌కు పంపిన తర్వాత రాష్ట్రపతి సంతకం అవసరమన్నారు. రాష్ట్ర పరిధిలో ఉన్న విద్య, ఉద్యోగాల విషయాల్లో మీరు ఇచ్చిన సదుపాయాలకు అనుగుణంగా అమలు చేయవచ్చని చెబుతున్నారని పరిశీలించి అమలు చేయాలని ఇటీవల సీఎంకు లేఖ రాశానన్నారు. గత మూడేళ్లుగా తమ జాతి పిల్లలు విద్యలో నష్టపోయారన్నారు. భవిష్యత్తులో ఇలాంటి నష్టం జరగకుండా చూడాలన్నారు. గవర్నర్ సంతకం చేశారని తెలిసిందన్నారు. రెండో షెడ్యూల్ మార్చి 31లోగా పూర్తి చేయాలని కోరారు. ఈమేరకు కాపు పెద్దలతో డిసెంబరు 12న సమావేశం పెట్టి తీర్మానం చేశామన్నారు. 9వ షెడ్యూల్ మార్చి 31లోగా పూర్తి చేయాలన్నారు. సినీ నటుడు పవన్ కల్యాణ్‌తో తనకు అంత సంబంధాలు లేవన్నారు. వారి అన్న చిరంజీవితో కొంత పరిచయం ఉందన్నారు. వైసీపీ తో ఎలాంటి సంబంధాలు లేవన్నారు. అవన్నీ ఊహాగానాలే అన్నారు. ఈ సందర్భంగా వెంకటగిరి రాజ కుటుంబీకులు, మాజీ ఎమ్మెల్యే సాయికృష్ణ యాచేంద్రను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణంలోని ప్రముఖ న్యాయవాది బీరం రామదాసు, వైద్యులు కమలాకర్ సాయిని మర్యాదపూర్వకంగా కలిసి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలోని పలువురు కాపులతో ముచ్చటించారు. ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు.

తిరుపతిరావు కమిటీ సిఫార్సుల్ని ఉపసంహరించుకోవాలి

విద్యార్థి పేరెంట్స్ అసోసియేషన్ డిమాండ్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణపై అధ్యయనానికి నియమించిన తిరుపతిరావు కమిటీ చేసిన ప్రతిపాదనల పట్ల పేరెంట్స్ అసోసియేషన్ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తోంది. కమిటీ ప్రతిపాదనలు ప్రైవేట్ స్కూళ్లకు అనుకూలంగా ఉన్నాయని పేరెంట్స్ కమిటీ ప్రతినిధులంటున్నారు. కార్పొరేట్ స్కూల్ యాజమాన్యాలకు వత్తాసు పలికేవిధంగా ఉన్న తిరుపతిరావు కమిటీ ప్రతిపాదనల్ని పునసమీక్షించాలని పేరెంట్స్ అసోసియేషన్ నేతలు కోరుతున్నారు. ఈమేరకు విద్యాశాఖమంత్రి, డిప్యూటీ సీఎం కడియం శ్రీహరిని కలిశారు. ఉపముఖ్యమంత్రితో భేటీ అనంతరం పేరెంట్స్‌కమిటీ ప్రతినిధులు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఏటా పది శాతం ఫీజులు పెంచుకోవ్చని, తిరుపతిరావు కమిటీ చెప్పడం దారుణమని మండిపడ్డారు. తక్షణమే ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సంక్రాంతికి శుభవార్త చెబుతామని గతంలో ప్రకటించారని, బంగారు తెలంగాణలో విద్య అందని ద్రాక్షగా మారే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు.


రూ.2 లక్షల కోట్లతో బడ్జెట్

ఏపీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు



రాజమహేంద్రవరం, సూర్య ప్రతినిధి : నవ్యాంధ్రలో 2018-19 సంవత్సరానికి రూ.2 లక్షల కోట్లతో బడ్జెట్‌కు ప్రతిపాదించనట్లు ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు చెప్పారు. ఆర్థికవేత్తలతో చర్చించిన తర్వాత బడ్జెట్ కేటాయింపులు ఉంటాయన్నారు. తూర్పుగోదావరి జిల్లాలోని పెదగాడవల్లిలో జన్మభూమి కార్యక్రమంలో గురువారం ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1100 ద్వారా వచ్చే ఆర్థికపరమైన సమస్యల పరిష్కారానికి కేటాయింపులు ఉంటాయని ఆయన తెలిపారు. జీఎస్టీ వల్ల రాష్ట్రానికి కొంత ఆదాయం తగ్గిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులున్నాయని, నెలాఖరుకు కేంద్రం నిధులు వస్తాయని ఆశిస్తున్నామని యనమల పేర్కొన్నారు.

మైనారిటీ శాఖ కార్యదర్శిగా దానకిశోర్ బాధ్యతలు స్వీకరణ



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ప్రభుత్వ ఆశయాలకనుగుణంగా మెనారిటీ సంక్షేమ శాఖ ద్వారా వివిధ పథకాలను అల్ప సంఖ్యాక వర్గాలకు అందేలా కృషి చేస్తానని యం. దానకిశోర్ అన్నారు. గురువారం సచివాలయంలో మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా సయ్యద్ ఒమర్ జలీల్ నుండి ఆయన అదనపు బాధ్యతలు స్వీకరించారు. మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి అదనపు బాధ్యతలు అప్పగించినందుకు ప్రభుత్వానికి అయన కృతజ్ఞతలు తెలిపారు. బదిలీ పై వికారాబాద్ జిల్లా కలెక్టర్ గా వెళ్తున్న సయ్యద్ ఒమర్ జలీల్ కు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. మైనారిటీస్ సంక్షేమ శాఖ కార్యదర్శి బాధ్యతలు ఒక చాలెంజింగ్ జాబ్ అని, దానకిశోర్‌అన్నారు. ఇదివరకు మైనారిటీ శాఖ కార్యదర్శిగా పనిచేసిన అనుభవం ఉన్నందున సమర్థవంతంగా నిర్వహించగలడని సయ్యద్ ఒమర్ జలీల్ అన్నారు. ఈ సందర్భంగా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులను నూతన కార్యదర్శి కి పరిచయం చేశారు. గత 3 సంవత్సరాలలో మైనారిటీల అభివృద్ధికై చేపట్టిన పథకాల వివరాల బుక్ లెట్ ను ఈ సందర్భంగా అందచేశారు.

ప్రజా చైతన్యంతోనే అద్భుత ఫలితాలు

- మన సంస్కృతిలో అది ఒక భాగం కావాలి
- గ్రామసభలు రాజకీయ వేదికలు కాదు
- ప్రజల్లో సంతృప్తి మనకు ఎంతో ముఖ్యం
- జన్మభూమి - మావూరు 3వ రోజు నిర్వహణపై టెలికాన్ఫరెన్స్‌లో సీఎం

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి జన్మభూమి కన్నా మెరుగైన వేదికలేదని, ఇంతకన్నా మెరుగైన అవకాశం లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజలను చైతన్యపరచడం చాలా కష్టమని, కానీ ఒకసారి అలవాటు అయితే చైతన్యం మన సంస్కృతిలో భాగం అవుతుదన్నారు. ప్రజా చైతన్యం మన సంస్కృతిలో ఒక భాగం కావాలని, ప్రజా చైతన్యంతోనే అద్భుత ఫలితాలు సాధ్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. గురు వారం తన నివాసం నుంచి 3వరోజు జన్మభూమి-మావూరు నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, అధికారులు, ప్రజా ప్రతినిధులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇదో వినూత్న కార్యక్రమం ఈనో,10రోజుల నిరంతర ప్రక్రియ, 16వేల గ్రామాలు, వార్డులలో జరిగే అభివృద్ధి యజ్ఞం అన్నారు. అంకితభావంతో, సేవా ధృక్పథంతో జన్మభూమిలో అందరూ పాల్గొనాలని, సమాజం పట్ల మనకున్న బాధ్యత నిర్వర్తించాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. జన్మభూమి గ్రామ సభలు అభివృద్ధి వేదికలే తప్ప రాజకీయ వేదికలు కాదని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రకరకాల వ్యక్తులు వేర్వేరు అజెండాలతో గ్రామసభలకు వస్తారంటూ, ఎవరు ఏ ఉద్దేశాలతో గ్రామసభలకు వచ్చినా మనం బాధ్యతతో వ్యవహరించాలని, సంయమనం పాటించాలని అధికారులకు సూచించారు. 1,89,171 రేషన్ కార్డులు కొత్తగా అందిస్తున్నామని, గతంలో ఆమోదం పొంది పంపిణీ చేయని మరో 57వేల కార్డులు కూడా అందజేస్తున్నామంటూ, మొత్తం 2.46 లక్షల రేషన్ కార్డులు ఈ జన్మభూమిలో పంపిణీ చేస్తున్నట్లుగా ప్రకటించారు. నియోజకవర్గానికి 2వేల చొప్పున 4లక్షల పెన్షన్లు కొత్తగా అందజేసున్నామని, పేదరికం, పెద్ద నియోజకవర్గాలను బట్టి మరో 50వేలు అదనంగా ఇస్తామంటూ, వీటితో కలిపి రాష్ట్రంలో పెన్షన్ లబ్దిదారుల సంఖ్య 50లక్షల 50వేలకు చేరుతుందన్నారు. పెన్షన్లు,రేషన్ కార్డులు సంతృప్త స్థాయికి వచ్చే దాకా అందజేస్తామన్నారు. ఇళ్ల స్థలాల కొరత దృష్ట్యా ఆయా ప్రాంతాలలో 1 ప్లస్ 3 గృహ సముదాయాలకు మొగ్గు చూపాలని సూచించారు. సమస్యల పరిష్కారం ఎంత ముఖ్యమో, ప్రజల్లో సంతృప్తి తీసుకురావడం అంతే ముఖ్యమని, ఏ శాఖకు ఆ శాఖ బాధ్యతగా వ్యవహరించాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాజకీయ యంత్రాంగం, అధికార యంత్రాంగం కలిసి పని చేస్తేనే ప్రజల్లో సంతృప్తి సాధ్యమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభిప్రాయబడ్డారు. పశువైద్య శిబిరాల నిర్వహణపై ప్రజల్లో సంతృప్తి 50శాతం లోపే ఉందంటూ, ఆ శాఖాధికారులు, సిబ్బంది మరింత చురుకుగా పాల్గొనాలని, ప్రజల్లో సానుకూలత సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా రెండవరోజు వ్యక్తం అయిన ప్రజాభిప్రాయ సేకరణ వివరాలను ముఖ్యమంత్రి తెలియజేశారు. జన్మభూమిలో మీరు పాల్గొన్నారా అంటే 47శాతం అవునని, 32శాతం లేదని,21 శాతం జరగలేదని తెలిపారు. జన్మభూమికి అధికారులు హాజరయ్యారా అంటే 90శాతం అవునని, 10శాతం లేదని తెలిపారు. వివిధ అంశాలపై అధికారులు అవగాహన కల్పించారా అన్న ప్రశ్నకు 72శాతం



అవునని, 22 శాతం లేదని, 6 శాతం తెలియదని చెప్పారు. అధికారుల స్పందన బాగుందా అని అడిగితే 54శాతం అవునని, 36శాతం లేదని, 10శాతం తెలియదని పేర్కొన్నారు. సాధికార మిత్రలు పాల్గొన్నారా అన్న ప్రశ్నకు 48శాతం అవునని, 52శాతం లేదని తెలిపారు. జన్మభూమిలో జరిగిన డిబేట్ అంశం అర్థమైందా అని అడిగితే 88శాతం అవునని, 12శాతం లేదని జవాబిచ్చారు. పింఛన్లు అందరికీ అందుతున్నాయా అన్న ప్రశ్నకు 64శాతం అవునని, 36శాతం లేదని తెలిపారు. రేషన్ కార్డులు అందరికీ ఉన్నాయా అన్న ప్రశ్నకు 65శాతం అవునని, 35శాతం లేదని చెప్పారు. చంద్రన్న బీమా ఎలా జరుగుతోందన్న ప్రశ్నకు 63శాతం బాగుందని, 37శాతం లేదని చెప్పారు. దీనిని బట్టి పింఛన్లు, రేషన్ కార్డులు ఇంకా ఆశిస్తున్న వారి సంఖ్య ఎక్కువగానే ఉన్నట్లుగా తెలుస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. అర్జీల పరిష్కారం బాగుందా అన్న ప్రశ్నకు 48శాతం అవునని, 52శాతం లేదని జవాబిచ్చారు. దీనిని బట్టి ఫిర్యాదుల పరిష్కార వేగం మరింత పుంజుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

సమాయత్తం చేయండి-సానుకూలత పెంచండి

గ్రామాభివృద్ధికి ప్రజలను సమాయత్తం చేయండి..వారిలో సానుకూలత పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకం చేశారు. గ్రామసభల వద్ద ఫొటో ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆ ఊళ్లో నిర్మించిన సిమెంట్ రోడ్లు, తవ్విన పంటకుంటలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాల ఫొటోలు ప్రదర్శించాలని కోరారు. దీనివల్ల ఆ ఊళ్లో గత మూడున్నరేళ్లలో ఏం చేశామో, ఇంకా ఏం చేయాలనేదానిపై ప్రజల్లో విజిబిలిటి వస్తుందన్నారు. వ్యక్తిగతంగా, సామాజికంగా గ్రామానికి, నియోజకవర్గానికి, రాష్ట్రానికి, దేశానికి మేలు జరిగేందుకు చేస్తున్న జన్మభూమి కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గత మూడున్నరేళ్లలో అనేక సమస్యలు పరిష్కరించామని, మిగిలినవాటిని కూడా త్వరితగతిన పరిష్కరిస్తామనే విషయం ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. 24గంటలు విద్యుత్ సరఫరా, గ్రామగ్రామానా సిమెంట్ రోడ్లు, పచ్చదనం-పరిశుభ్రత, గ్రామాలలో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు తదితర అంశాలను వివరించాలన్నారు. కర్నూలు జిల్లాలో కేవలం 6మీటర్లలోపే భూగర్భజలాలు ఉన్నాయని, గోదావరి జిల్లాల కంటే ఎగువన గ్రవుండ్ వాటర్ కర్నూలులో ఉండటం ఊహాతీత అంశం అంటూ ఇది జలసంరక్షణ చర్యల ఫలితం, నీరు-ప్రగతి సాధించిన విజయంగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

7వ తేదీన 5కె రన్ నిర్వహించండి

7వ తేదీన అన్ని పట్టణాలు,మేజర్ పంచాయితీలలో 5కె రన్ నిర్వహించాలని చంద్రబాబు కోరారు. జన్మభూమి-మావూరు కార్యక్రమాలలో యువతను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని, శరీరానికి ఆహారం ఎంత ముఖ్యమో ప్రతిరోజూ వ్యాయామం కూడా అంతే ముఖ్యమనేది ప్రజల్లోకి దీనిద్వారా పెద్దఎత్తున తీసుకువెళ్లాలన్నారు. 5కె,10కె రన్ కార్యక్రమాలను ఉత్సాహంగా ఆయా పట్టణాలలో స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ద్వారా నిర్వహించి ప్రజలను స్వచ్ఛాంధ్రపై చైతన్యపరచాలని కోరారు. గ్రామసభలకు హాజరయ్యే సిబ్బందికి వర్కింగ్ లంచ్ ఇవ్వాలని, ప్రజలకు పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో రాష్ట్ర మంత్రులు చింతకాయల అయ్యన్నపాత్రుడు, జవహర్, ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్, వ్యవసాయ, గ్రామీణ, పట్టణాభివృద్ధి, ప్రణాళిక, ఆర్థికశాఖ, రియల్ టైం గవర్నెన్స్ అధికారులు రాజశేఖర్, జవహర్ రెడ్డి, సంజయ్ గుప్తా, సునీత, అహ్మద్ బాబు పేదరిక నిర్మూలన సంస్థ సీఈవో కృష్ణమోహన్, వివిధ జిల్లాల కలెక్టర్లు,నోడల్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చంద్రబాబూ.. నీ వేదికపై రౌడీలెందుకు?

బొత్స సత్యనారాయణ ప్రశ్న

హైదరాబాద్, మేజర్‌న్యూస్: జన్మభూమి సభ అధికారిక కార్యక్రమం అని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ సభా వేదికపైకి రౌడీలను, గుండాలను ఎందుకు ఎక్కించారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. కడప జిల్లా పులివెందులలో జరిగిన జన్మభూమి సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ వై.ఎస్.అవినాష్‌రెడ్డిపై టీడీపీ నేతలు, చంద్రబాబు ప్రవర్తించిన తీరును ఖండిస్తున్నామన్నారు. గురువారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జన్మభూమి సమావేశం పేరుతో పోలీసులు అవినాష్‌రెడ్డిని గృహనిర్బంధం చేయాలని ప్రయత్నించారన్నారు. సభకు వచ్చిన ఎంపీని మాట్లాడనివ్వకుండా చంద్రబాబు అలా ప్రవర్తించడం, చేతిలో మైకు లాక్కోవడం ఏమిటని ప్రశ్నించారు. అసలు ఇది ప్రజాస్వామ్యమా లేక నియంత పాలననా అని నిలదీశారు. ముందు స్థానిక ఎంపీతో మాట్లాడించి తరువాత సీఎం మాట్లాడాలని అదే ప్రోటోకాల్ అని, కానీ చంద్రబాబు విరుద్ధంగా ప్రవర్తించారని ధ్వజమెత్తారు. అవినాష్‌రెడ్డి ఎవరినైనా నిందించారా లేక దుర్భాషలాడారా, ఎందుకు ఆయన చేతిలో మైక్ లాక్కున్నారని బొత్స ప్రశ్నించారు. "గండిపేట నుంచి, పైడిపాలెం ప్రాజెక్టు నుంచి నీరు ఇస్తానని చెప్పారు. పైడిపాలెం ప్రాజెక్టు విలువ రూ. 700 కోట్లు ఉంటే చంద్రబాబు కేవలం రూ. 23 కోట్లే ఖర్చు చేశారు. గండిపేట ప్రాజెక్టుకు టీడీపీ ప్రభుత్వం ఖర్చు చేసింది రూ.72 కోట్లే కానీ, దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి రూ.11వందల కోట్లు ఖర్చు చేశారు. ఈ విషయాన్ని ఎంపీ అవినాష్‌రెడ్డి వేదికపై గుర్తు చేశారు. వాస్తవం మాట్లాడినందుకు చేతిలో మైక్ లాక్కుంటారా' అని బొత్స ధ్వజమెత్తారు. వైఎస్ఆర్ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేసి దాదాపు పూర్తి చేశారని చంద్రబాబే చెప్పుకోవాలన్నారు. 4 లక్షల పెన్షన్లు, రేషన్ కార్డులు ఇస్తున్నామని చంద్రబాబు గొప్పలు చెబుతున్నారు. 2014లో మీరు అధికారంలోకి రాకముందు గత ప్రభుత్వం ఎంత మందికి పెన్షన్ ఇచ్చిందో మీ 4 లక్షలతో కలుపుకొని చూసుకుంటే మీ పెన్షన్ల కంటే ఎక్కువగానే ఉంటాయన్నారు.

మధ్యాహ్న భోజన పథకం
నిధులను కేంద్రం సమీక్షించాలి

• రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకంపై ఏటా రూ.557 కోట్లు ఖర్చు • మధ్యాహ్న భోజనంలో పోషకాహారాన్ని ఇవ్వాలంటే ఇప్పుడిచ్చే నిధులు సరిపోవు • రాష్ట్రంలో పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకందిస్తున్నాం • అక్షయపాత్ర ఫౌండేషన్‌లో మధ్యాహ్న భోజనంలో తృణధాన్యాలు • ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం కింద ప్రాథమిక పాఠశాలలో ఒక్కో విద్యార్థికి 4రూపాయల 13పైసలు, ఉన్నత పాఠశాల విద్యార్థికి 6 రూపాయల 18 పైసలు ఖర్చుచేస్తోందన్నారు. ఇంత తక్కువ డబ్బులతో పోషకాహారం అందించడం సాధ్యం కాదన్నారు. దీనిని గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు రోజు ఒక గుడ్డును అందించాలని నిర్ణయించి అమలు చేస్తోందన్నారు. అదేవిధంగా దొడ్డుబియ్యం తినలేకపోతున్నారని గమనించి రాష్ట్రమంతా విద్యార్థులకు సన్నబియ్యం అందిస్తున్నామన్నారు. ఇప్పుడు చిరుధాన్యాలు కూడా అందించడం సంతోషకరమన్నారు. గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలో అయితే వారానికి మూడు రోజులు గుడ్డు, నెలకు నాలుగు రోజులు చికెన్, రెండు రోజులు మటన్, ఉదయాన్నే పావులీటర్ పాలు, రాగిజావ, బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్నామన్నారు. వీటితో పాటు రోజు 50 గ్రాముల నెయ్యి కూడా విద్యార్థులకు ఇస్తున్నామని చెప్పారు. దేశంలో ఎక్కడా కూడా ఇలాంటి భోజనాన్ని విద్యార్థులకు అందించడం లేదన్నారు. ఇదేవిషయాన్ని త్వరలోనే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి మధ్యాహ్న భోజన పథకాన్ని సమీక్షించాలని కోరుతామని, మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచాలని కోరుతామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. అక్షయ పాత్ర ఫౌండేషన్, నార్సింగిలో మధ్యాహ్న భోజనంలో తృణధాన్యాలు (మిల్లెట్స్) అందించే కార్యక్రమాన్ని కడియం శ్రీహరి గురువారం ప్రారంభించారు. పోషకాలతో కూడిన ఆహారాన్ని మధ్యాహ్న భోజన పథకం ద్వారా పిల్లలకు అందిస్తున్న అక్షయపాత్ర ఫౌండేషన్ కృషి చాలా గొప్పదని ఆయన అభినందించారు. గ్రేటర్ పరిధిలో రోజు రెండు లక్షల మందికి అక్షయ పాత్ర ద్వారా భోజనం అందుతోందని చెప్పారు. అదేవిధంగా దేశంలో 16 లక్షల మందికి భోజనం అందిస్తున్నారని తెలిపారు. పిల్లలకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించేందుకు అక్షయపాత్ర చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అయితే వీరి సేవలు కేవలం నగరానికి పరిమితం కావడం మంచిది కాదని తానే స్వయంగా వరంగల్ జిల్లాకు ఆహ్వానించానని, దానికి వారు ఒప్పుకుని ఇప్పుడు అక్కడ ఐదు రూపాయల భోజనం అందిస్తున్నారని తెలిపారు. ఇటీవల పిల్లల ఆహారం, వారి పెరుగుదలపై జరిగిన సర్వేలో తినే ఆహారంలో కావల్సిన స్థాయిలో పోషకాలు ఉండడం లేదని తేలిందని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. తాము చిన్నతనంలో ఇప్పుడు అక్షయపాత్ర ఫౌండేషన్ ఇస్తున్న సజ్జలు, రాగులు, జొన్నలు, కొర్రలు బాగా తినేవాళ్లమని, వీటితో పాటు పప్పులు కూడా బాగా తినేవాళ్లమని తన చిన్ననాటి స్మృతులను గుర్తు చేసుకున్నారు. వచ్చే ఏడాది మధ్యాహ్న భోజన పథకం మరింత మంచిగా అందించేందుకు త్వరలోనే జాతీయ పోషకాహార సంస్థ, ఇక్రిసాట్ సంస్థలతో కలిపి సమావేశం ఏర్పాటు చేసి పోషకాలతోకూడిన భోజనం విద్యార్థులకు ఇవ్వడంపై చర్చిస్తామన్నారు. ఈ సమావేశానికి రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ సునీతా మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, అక్షయపాత్ర ఫౌండేషన్ అధ్యక్షులు సత్య గౌర చంద్ర దాస, ఇక్రిసాట్ డైరెక్టర్ జనరల్ డేవిడ్ భర్గివిన్సన్, యునిసెఫ్ ప్రతినిధి ఖ్యాతి తివారి, జాతీయ పోషకాహార సంస్థ(ఎన్.ఐ.ఎన్) డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఏ. లక్ష్మయ్య, స్థానిక నేతలు, అధికారులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి అక్కడున్న విద్యార్థులకు తృణధాన్యాలతో తయారు చేసిన స్వీట్లు, ఆహార పదార్థాలు అందించారు.

గజల్ శ్రీనివాస్ బెయిల్ పిటిషన్ తిరస్కరణ

పోలీసు కస్టడీకి నిరాకరించిన కోర్టు



హైదరాబాద్,క్రైం బ్యూరో: ప్రముఖ గాయకుడు గజల్ శ్రీనివాస్ లైంగిక వేధింపుల కేసులో అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. బాధితురాలి ఫిర్యాదు మేరకు పక్కా ఆధారాలతో గజల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రస్తుతం చంచల్‌గూడ జైలులో శిక్ష అనుభవిస్తున్న గజల్‌ను నాలుగు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని పంజాగుట్ట పోలీసులు కోర్టును కోరారు. ఇందుకు స్పందించిన కోర్టు గాయకుడ్ని కస్టడీకి ఇవ్వడానికి నిరాకరించింది. ఇదిలా ఉంటే గజల్ బెయిల్ పిటిషన్‌ను కూడా కోర్టుకొట్టేసింది. ఈ పిటిషన్‌పై నాంపల్లి కోర్టు శుక్రవారం విచారణ జరపనుంది. గజల్ శ్రీనివాస్కు ఈ నెల 12 వరకు రిమాండ్ విధించారు. దీంతో అతడిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. జైలు అధికారులు గజల్‌కు ఖైదీనెంబర్ 1327ను కేటాయించారు. గజల్ శ్రీనివాస్ తరపు న్యాయవాదులు బెయిల్ పిటిషన్ వేశారు.గజల్ శ్రీనివాస్ కస్టడీ పిటిషన్‌ను నాంపల్లి కోర్టు తిరస్కరించింది. వేధింపుల కేసులో దర్యాప్తు పురోగతి కోసం గజల్ శ్రీనివాస్‌ను పోలీసులు 4 రోజుల కస్టడీ కోరారు. పోలీసుల విజ్ఞప్తిని న్యాయస్థానం తిరస్కరించింది. రేడియో జాకీని వేధించిన కేసులో గాయకుడు గజల్ శ్రీనివాస్‌ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. బాధితురాలు ఆధారాలతో సహా పోలీసులకు ఫిర్యాదు చేసింది. మరిన్ని ఆధారాల సేకరణ నిమిత్తం గజల్ శ్రీనివాస్‌ను పోలీసులు కస్టడీ కోరారు. గజల్ శ్రీనివాస్ బెయిల్ పిటిషన్ రేపు విచార్ణు రానుంది.

అజ్ఞాతంలో యాంకర్ ప్రదీప్?



(హైదరాబాద్,క్రైం బ్యూరో): డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో యాంకర్ ప్రదీప్ కౌన్సిలింగ్‌కు హాజరుకావడంపై ఉత్కంఠ నెలకొంది. రెండు రోజులుగా కౌన్సిలింగ్‌కు రాకుండా ప్రదీప్ తప్పించుకుంటున్నాడు. ఘటన జరిగినప్పటి నుంచి ప్రదీప్ అజ్ఞాతంలో ఉన్నాడు. డిసెంబర్ 31 రాత్రి మద్యం తాగి వాహనం నడుపుతూ ప్రదీప్ ట్రాఫిక్ పోలీసులకు చిక్కాడు. జూబ్లీహిల్స్ రోడ్‌నెంబర్ 45లో ప్రదీప్‌కు బ్రీత్‌అనలైజర్ పరీక్ష నిర్వహించగా మోతాదుకు మించి మద్యం సేవించినట్లు తేలింది. ప్రదీప్‌కు నిర్వహించిన బ్రీత్‌అనలైజర్ టెస్టులో 178పాయింట్లు నమోదు అయ్యింది. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడినప్పటి నుంచి వారం రోజుల్లోపు కౌన్సిలింగ్కు రావాల్సి ఉంటుంది.అయితే గత రెండు రోజులుగా ప్రదీప్ కౌన్సిలింగ్‌కు వస్తాడని భావించినప్పటికీ అతడు రాలేదు. దీంతో గురువారం నాడు సైతం ప్రదీప్ కౌన్సిలింగ్‌కు వస్తాడనుకున్న ప్రదీప్ రాలేదు. దీంతో కౌన్సిలింగ్‌కు రాని ప్రదీప్‌ను పరారీలో ఉన్న వ్యక్తిగా చూపిస్తూ ఈ కేసును లాఅండ్‌ఆర్డర్‌కు అప్పగించే అవకాశం ఉంది. డిసెంబర్ 31రాత్రి ప్రదీప్ నుంచి స్వాధీనం చేసుకున్న బీఎండబ్ల్యూ కారు కూడా పోలీసుల అదుపులోనే ఉంది. మరోవైపు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి రెండు రోజులుగా పోలీసులు కౌన్సిలింగ్ ఇస్తున్నారు. కుటుంబసభ్యులకు అవగాహన కల్పిస్తున్నారు. అయితే ప్రదీప్ కూడా కుటుంబ సభ్యులతోనే హాజరుకావాల్సి ఉంది.

దుర్గ గుడి ప్రక్షాళనపై సీఎం దృష్టి

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న

విజయవాడ, సూర్య బ్యూరో : దుర్గగుడి వ్యవహారానికి ఫుల్‌స్టాప్ పెట్టేందుకు ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న రంగంలోకి దిగారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఆలయ పాలకమండలితో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ దుర్గగుడి ప్రక్షాళనపై సీఎం దృష్టిపెట్టారని తెలిపారు. దుర్గగుడి వ్యవహారంపై తనను చంద్రబాబు తన నివాసానికి పిలిపించుకొని మాట్లాడారని, దుర్గగుడి వివాదాలపై పాలకమండలితో చర్చించాలని ఆయన సూచన మేరకు దుర్గగుడి పాలకమండలితో సమావేశం అయినట్లు చెప్పారు. ఈవో సూర్యకుమారి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని పాలకమండలి సభ్యులు చెప్పారని, ఇకపై వివాదాలకు స్వస్తి పలకాలని పాలకమండలికి సూచించినట్లు బుద్దా వెంకన్న చెప్పారు. తాంత్రిక పూజలు జరిగాయని విచారణలో తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు. ఈ అంశంపై వైసీపీ నేతలు కావాలనే రాజకీయం చేస్తున్నారని బుద్దా వెంకన్న మండిపడ్డారు.

ప్రజాసంకల్పయాత్ర 52వ రోజు సాగిందిలా



చిత్తూరు, మేజర్‌న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర చిత్తూరు జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోంది. గురువారం 52వ రోజు వైఎస్ జగన్ పాదయాత్ర కలికిరి నుంచి ప్రారంభమైంది. వైఎస్ జగన్ వెంట నడిచేందుకు వైసీపీ కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. వారందరితో కలిసి జననేత ముందుకు సాగారు. అక్కడి నుంచి అసిరెడ్డిగారిపల్లి, కొత్తపల్లి క్రాస్ మీదుగా కరెవాండ్లపల్లి క్రాస్ చేరుకున్నారు. తమ ఊరికి వచ్చిన వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికి కరెవాండ్లపల్లి వాసులు ఘనస్వాగతం పలికారు. ఈ రోజు యాత్రలో భాగంగా పుంగనూరు నియోజకవర్గంలోని ఊటుపల్లి క్రాస్, మిట్టపల్లిలో జనంతో జగన్ మమేకం అవుతూ ముందుకు సాగారు. పెద్దూరు, చెరువు ముందరపల్లి, చెనకవారిపల్లి, కురవపల్లిలో పార్టీ జెండా ఆవిష్కరించారు.

గుడంబారహిత రాష్ట్రంగా తెలంగాణ

ఎక్సైజ్ శాఖ మంత్రి పద్మారావు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీని ఎక్సైజ్‌శాఖ మంత్రి టి. పద్మారావు గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ లో వున్న అన్నీ యూనియన్లు ఒకే తాటి పై నిలువాలని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయం లో ఎక్సైజ్ శాఖ ఉద్యోగులు తమ ఉద్యోగాలను పణంగా పెట్టి ఉద్యమంలో పాల్గొన్నారని పేర్కొన్నారు. నూతన రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు గుడుంబా పై ఉక్కుపాదం మోపి, గుడుంబా నుండి బాధితులను కాపాడడంలో అధికారుల పాత్ర మరువలేనిదన్నారు. తెలంగాణ రాష్ట్రం గుడుంబా రహితరాష్ట్రంగా ఉండటం కోసం నిరంతరంగా శ్రమ పడుతున్నా కానిస్టేబుల్ నుండి డీసీ వరకు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఎక్సైజ్ సిబ్బందికి ప్రభుత్వ వాహనాలు అందించే అంశాన్ని ముఖ్యమంత్రి గదృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. త్వరలోనే దీనిపై సీఎం ఒక నిర్ణయం తీసుకుంటారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఛైర్మన్ దేవి ప్రసాద్ రావు, ప్రిన్సిపాల్ సెక్రెటరీ సోమేష్ కుమార్, అడిషనల్ కమిషనర్ రాజశేఖర్ రావు, జాయింట్ కమిషనర్ అజయ్ రావు, మంత్రి ఓఎస్‌డి రాజేశ్వర్ రావు, అసోసియేషన్ ప్రెసిడెంట్ వివేకానంద రెడ్డి, జనరల్ సెక్రెటరీ హరికిషన్, ట్రెజరర్ గణేశ్ గౌడ్, గౌరవాధ్యక్షులు ఖురేషీ, గౌరవ జనరల్ సెక్రెటరీ జీవన్ సింగ్, అసోసియేషన్ ప్రెసిడెంట్లు వెంకటేష్ నేత, శీలం శ్రీనివాస రావు, జి. అంజన్ రావు తదితరులు పాల్గొన్నారు.

స్వాతిని మరిపిస్తున్న జ్యోతి కథ

• ప్రియుడితో భర్తను చంపించిన వైనం
• భయంతో నిజం బయటపెట్టిన నిందితుడు
• మృతుడు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నాగరాజు



(హైదరాబాద్,క్రైం బ్యూరో): ఇటీవల కాలంలో నాగర్‌కర్నూల్‌లో కట్టుకున్న భర్తను ప్రియుడి సహాయంతో కడతేర్చిన స్వాతిరెడ్డి కథ ముగియకముందే జ్యోతి కథ వెలుగుచూసింది. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నాగరాజు భార్య జ్యోతి తన ప్రియుడి సహాయంతో అంతమొందించింది. వివరాల్లోకి వెళితే.. మెహిదీపట్నంలో యువకుడి ఆత్మహత్యాయత్నం కలకలం రేపింది. బ్లేడుతో గొంతుకోసుకుని నరేష్ అనే యువకుడు ఆత్మహత్యకు యత్నించాడు. ఇదిలవుండగా డిసెంబర్ 31న మెహిదీపట్నంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నాగరాజు హత్య జరిగింది. ముగ్గురు యువకులు కలిసి ఈ హత్య చేశారు. హత్య అనంతరంమృత దేహాన్ని సాగర్ కాలువలో పడేశారు. హత్యకు పాల్పడ్డ ముగ్గురిలో నరేష్ కూడా ఉన్నాడు. మిగిలిన ఇద్దరూ నేరం మొత్తాన్ని తనపై వేసేందుకు యత్నిస్తున్నారని నరేష్ ఆరోపించాడు. కేసులో ఇరికిస్తారన్న భయంతోనే ఆత్మహత్యకు యత్నించినట్లు నరేష్ పోలీసుల ఎదుట చెప్పాడు. ప్రస్తుతం నరేష్ గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.నిందితుడు ఇచ్చిన వివరాలను పోలీసులు వెల్లడించారు. గురువారం లాలాపేటలో నరేష్ అనే యువకుడు 100కు ఫోన్ చేసి ఒక సమాచారం చెప్పాల్సి ఉందని చెప్పి.. ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇది గమనించిన స్థానికులు ఆయనను గాంధీ ఆస్పత్రిలో చేర్పించారు. పోలీసులు ఆస్పత్రికి వెళ్లగా... డిసెంబర్ 31 రాత్రి తాను ఇంట్లో ఉండగా ఫ్రెండ్ దీపక్ వచ్చాడని, అతనితోపాటు మరో ఇద్దరు ఉన్నారని, అందరం కలిసి బయటకు వచ్చామని చెప్పాడు. దీపక్ ఫ్రెండ్ కార్తీక్‌కు గర్ల్ ఫ్రెండ్ ఉందని, ఆమెకు ఇష్టం లేని పెళ్లి జరిగిందని, ఆమె భర్తను తప్పిస్తే తామిద్దరం సంతోషంగా ఉంటామని కార్తీక్ దీపక్‌ను కోరాడని నరేష్ చెప్పాడు. దీపక్ తమ స్నేహితుడు కావడంతో తామంతా కలిసి నాగరాజును హతమార్చామని నరేష్ చెప్పినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో పోలీసులు లోతుగా దర్యాప్తు చేయగా హత్య కాబడిన వ్యక్తి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నాగరాజుగా తేలింది. హత్య చేసిన అనంతరం మృతదేహాన్ని చౌటుప్పల్ ప్రాంతంలోని సాగర్ కాలువలో పడేశారు. నరేష్ ఇచ్చిన సమాచారం మేరకు దర్యాప్తులో నాగరాజును హత్య చేయించింది అతని భార్య జ్యోతి అని పోలీసుల విచారణలో తేలింది. తన అక్రమ సంబంధానికి భర్త అడ్డుగా వస్తున్నాడని, సుపారి ఇచ్చి ఈ దారుణానికి పాల్పడినట్లు తేలింది. దీంతో జ్యోతితోపాటు హత్యకు పాల్పడిన నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మూడు రోజుల క్రితం మృతదేహం లభ్యం కాగా అది గుర్తు తెలియని మృతదేహంగా చౌటుప్పల్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇవాళ నరేష్ ఇచ్చిన వాంగ్మూలంతో కేసు మిస్టరీ వీడినట్లయింది. నిందితులను పూర్తి స్థాయిలో విచారణ జరుపుతున్నారు.

జన్మభూమిలో రాజకీయాలకు తావులేదు

• యువతను భాగస్వాములను చేయండి
• అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి
• 7న మేజర్ పంచాయతీల్లో 5 కె రన్
• టెలికాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : జన్మభూమి గ్రామసభలు అభివృద్ధి వేదికలే తప్ప రాజకీయ వేదికలు కాదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రకరకాల వ్యక్తులు వేర్వేరు అజెండాలతో గ్రామసభలకు వస్తారన్న ఆయన ఎవరు ఏ ఉద్దేశాలతో గ్రామసభలకు వచ్చినా మనం బాధ్యతతో వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. పులివెందులలో వైసీపీ ఎంపీ పార్టీ కండువాతో గ్రామసభకు వచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. జన్మభూమి - మావూరు మూడో రోజు నిర్వహణపై జిల్లాల కలెక్టర్లు, నోడల్ అధికారులు, ప్రజాప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం ఉదయం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి జన్మభూమి కంటే మెరుగైన వేదిక లేదని, ఇంతకన్నా మంచి అవకాశం రాదని వెల్లడించారు. అంకితభావంతో, సేవా దృక్పథంతో జన్మభూమిలో అందరూ పాల్గొనాలని, సమాజం పట్ల మనకున్న బాధ్యత నిర్వర్తించాలని సూచించారు. రాజకీయ యంత్రాంగం, అధికార యంత్రాంగం కలిసి పనిచేస్తేనే ప్రజల్లో సంతృప్తి సాధ్యమని అభిప్రాయపడ్డారు. అన్ని శాఖలు బాధ్యతగా వ్యవహరిస్తూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నియోజకవర్గానికి 2వేల చొప్పున 4లక్షల పెన్షన్లు కొత్తగా అందజేస్తున్నామన్న ముఖ్యమంత్రి వీటితో కలిపి రాష్ట్రంలో పెన్షన్ లబ్దిదారుల సంఖ్య 50లక్షల 50వేలకు చేరుతుందని తెలిపారు. గ్రామసభలకు హాజరయ్యే సిబ్బందికి వర్కింగ్ లంచ్ ఇవ్వాలని, ప్రజలకు పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేయాలని ఆదేశించారు. ఏడో తేదీన అన్ని పట్టణాలు, మేజర్ పంచాయితీల్లో 5కె రన్ నిర్వహించాలన్నారు. జన్మభూమి-మావూరు కార్యక్రమాలలో యువతను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రి కష్టానికి ప్రతిఫలం కనిపించాలి

ఏపీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు



నరసారావుపేట, సూర్య ప్రత్యేక ప్రతినిధి : నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం దేశంలో ఏ సీఎం పడని కష్టం ఏపీ సీఎం చంద్రబాబు పడుతున్నారని ఏపీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. మూడోరోజు జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట నియోజకవర్గం రోంపిచర్ల మండలం పరగటిచర్ల గ్రామంలో పర్యటించిన ఆయన ఒక్క రోజే కోటి 60లక్షల రూపాయలతో పలు అభిం1ద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. గ్రామంలో నూతనంగా వేసిన సీసీ రోడ్లు, ఎన్టీయార్ హసింగ్ స్కీమ్ కింద నిర్మించిన ఇళ్లు ప్రారంభించడంతో పాటు వేయవలసిన రోడ్లు, కట్టవలసిన ఇళ్లకు. శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ కోడెల మాట్లాడుతూ 5వ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలను ఉపయోగించుకుని ప్రజలు తమ సమస్యలు పరిష్కారించుకోవాలని పిలుపునిచ్చారు. జన్మభూమి- మా ఊరు కార్యక్రమం ద్వారా మొత్తం ప్రభుత్వ శాఖలన్ని ప్రజల ముందుకు వచ్చాయని ఈ అవకాశం ప్రజల ఉపయోగించుకోవాలన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు పరిపాలన దక్షితతో అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో దూసుకుపోతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం విషయంలో రాజధాని, పోలవరం, పట్టిసీమ, సచివాలయం, 24గంటల విద్యుత్, దేశంలోనే మొదటిసారిగా కృష్ణా, గోదావరి కలయిక, పెద్ద ఎత్తున విదేశీ పెట్టుబడులు, జాతీయ, అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు ఇలా ప్రపంచ బ్యాంకే పెట్టుబడులకు అనుకూలమైన రాష్ట్రం ఏపీని ప్రకటించిందంటే అది సీఎం చంద్రబాబు పరిపాల దక్షిత అన్నారు. సంక్షేమంలో 200ఉన్న పెన్షన్ 1000రూపాయల పెంపు, గ్రామాల్లో 80శాతం సీసీ రోడ్లు, శ్మశానవాటికలు, మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు, పంటకుంటలు, వ్యవసాయానికి రైతు రథం ట్రాక్టర్లు, ఆయిల్ ఇంజన్లు, తైవాన్ స్పేయర్లు, సకాలంలో నాణ్యమైన ఎరువులు ఇలా ఎన్నో ఈ ప్రభుత్వం చేస్తుందన్నారు. దేశంలోనే మొదటిసారిగా ఆర్థిక లోటులో సైతం రాష్ట్ర బడ్జెట్లో 24వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత మన ప్రభుత్వానిదన్నారు. గతంలో రైతులు ఎరువుల కోసం క్యూ లైన్ లో ఉండి పోలీస్ లాఠీచార్జి తిన్నారని, కానీ నేడు రైతులకు ఎక్కడైనా అలాంటి పరిస్థితి ఉందా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎదుర్కొన్న కరెంట్ సమస్యలను అధికారంలోకి వచ్చిన వెంటనే రూపుమాని 24గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తున్న ఘనత మన ప్రభుత్వానిదన్నారు. గతంలో ప్రభుత్వ పదకాలు పేదలకు అందాలంటే లంచాలు ఇవ్వాలి కాని నేడు ఈ పరిస్థితి ఎక్కడైనా ఉందా? అని కోడెల అన్నారు. ఒక పేట్లు ఇడ్లీకి పెట్టే ఖర్చుతో 15రూపాయలతో 5లక్షల ప్రమాద భీమా కల్పిస్తుందన్నారు. పేద ముస్లిం యువతుల వివాహనికి వివిధ పథకాల కింద వివాహనికి ప్రభుత్వం చేయూత ఇస్తుందన్నారు. ప్రజలు తమ తమ పిల్లలను స్కూలుకు పంపించడం, మొక్కలు నాటడం, కట్టుకున్న మరుగుదొడ్లు వాడుకోవడం, పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలన్నారు. నియోజకవర్గం పరిధిలో కోత్తగా ఇళ్లు, రేషన్, పెన్షన్ కావలసిన పేదలు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఇప్పటికే దాదాపు 80శాతం రోడ్లు పూర్తయ్యాయని, మిగిలినవి రానున్న సంవత్సర కాలంలో పూర్తిచేసుకుందామని కోడెల పిలుపునిచ్చారు. ప్రపంచంలో ఎవ్వరూ ఊహించని విధంగా, ఆదర్శంగా తీసుకునే విధంగా శ్మశానవాటికలు, మరుగుదొడ్ల నిర్మాణంతో రికార్డు సృష్టించామన్నారు. ఈ సందర్భంగా చంద్రన్న సంక్రాంతి కానుక ,కోత్త రేషన్ కార్డులు, పిల్లలకు అక్షరాభ్యాసం, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, చేశారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ కోడెల, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ చంద్రమోహన్, ఎంపీపీ రామారావు, మార్కెట్ యార్డు చైర్మన్ లింగా వెంకటేశ్వర్లు, నాయకులు వెంకటేశ్వరరెడ్డి, బ్రహ్మయ్య ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

సంపాదకీయం

editpage@suryaa.com

“ ఎన్నికల సంవత్సరం సోమవారం మొదలైంది. మార్చి నెల లోపే ఈశాన్య ప్రాంత రాష్ట్రాలైన మేఘాలయ, త్రిపుర, నాగాలాండ్‌లలో శాసనసభలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇదే సంవత్సరం రాజస్థాన్, మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ కూడా శాసనసభ ఎన్నికలను చూడనున్నాయి. మొదటి మూడింటిలోకి రెండింటిలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా, ఒక రాష్ట్రంలో సిపిఐ (ఎం) నేతృత్వంలోని లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వం ఉన్నది. మిగిలిన మూడు రాష్ట్రాలు బిజెపి పాలనలో ఉన్నాయి. కాగా, ఎన్నికలు జరగనున్న మరొక రాష్ట్రం కర్నాటకలో కూడా ఇటీవలి గుజరాత్ ఎన్నికలలో వలె పోటీ ఉద్ధృతంగా ఉండబోతున్నది. రానున్న ఎన్నికలలో పోటీ ఎలా ఉండబోతున్నదో అప్పుడే సంకేతాలు కూడా వెలువడ్డాయి. కేంద్రంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డిఎ) సారథ్యంలోని ప్రభుత్వంలో సహాయ మంత్రిగా ఉన్న అనంత కుమార్ హెగ్డే నోటి దురుసుతో విమర్శలకు ఆస్కారం ఇచ్చారు. రాజ్యాంగంపైన, సెక్యులరిజంపైన మంత్రి విరుచుకుపడుతూ చేసిన వ్యాఖ్యలు పార్లమెంట్‌లో దుమారమే లేపాయి. ”

ఎన్నికల నామ సంవత్సరం

ఎన్నికల సంవత్సరం సోమవారం మొదలైంది. మార్చి నెల లోపే ఈశాన్య ప్రాంత రాష్ట్రాలైన మేఘాలయ, త్రిపుర, నాగాలాండ్‌లలో శాసనసభలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇదే సంవత్సరం రాజస్థాన్, మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ కూడా శాసనసభ ఎన్నికలను చూడనున్నాయి. మొదటి మూడింటిలోకి రెండింటిలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా, ఒక రాష్ట్రంలో సిపిఐ (ఎం) నేతృత్వంలోని లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వం ఉన్నది. మిగిలిన మూడు రాష్ట్రాలు బిజెపి పాలనలో ఉన్నాయి. కాగా, ఎన్నికలు జరగనున్న మరొక రాష్ట్రం కర్నాటకలో కూడా ఇటీవలి గుజరాత్ ఎన్నికలలో వలె పోటీ ఉద్ధృతంగా ఉండబోతున్నది. రానున్న ఎన్నికలలో పోటీ ఎలా ఉండబోతున్నదో అప్పుడే సంకేతాలు కూడా వెలువడ్డాయి. కేంద్రంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డిఎ) సారథ్యంలోని ప్రభుత్వంలో సహాయ మంత్రిగా ఉన్న అనంత కుమార్ హెగ్డే నోటి దురుసుతో విమర్శలకు ఆస్కారం ఇచ్చారు. రాజ్యాంగంపైన, సెక్యులరిజంపైన మంత్రి విరుచుకుపడుతూ చేసిన వ్యాఖ్యలు పార్లమెంట్‌లో దుమారమే లేపాయి. అయితే, ఆ తరువాత హెగ్డే తన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పారు. కాని జరగవలసిన నష్టం జరిగేపోయింది. ఈ సంవత్సరానికి ఇది కర్టెన్ రైజరే అయితే శుభ సూచకం కాదనాలి.

ఒకప్పుడు, ఇంకా స్పష్టంగా చెప్పాలంటే, ఆనాటి స్వర్ణ యుగంలో వ్యతిరేకతతో కూడిన రాజకీయ ప్రసంగాన్ని ‘పార్లమెంటరీ భాష’గా వర్గీకరించేవారు. ‘మంత్రిగారు అబద్ధం చెబుతున్నారు’ అని పేర్కొనడం సరి కాదని అనేవారు. అందుకు ఉపయోగించదగిన వాక్యం ‘మంత్రి సభను తప్పు దోవ పట్టిస్తున్నారు’ అన్నది. అసలు ఎన్నికలు శాసనసభ్యులకు ఎంచుకునేందుకు నిర్వహించే పోటీలు. వారు పదవిలో ఉండగా పార్లమెంటరీ సూత్రాలు పాటించవలసి ఉంటుంది. కాని ఇప్పుడు పరిస్థితి ఎలా మారిందంటే దారుణమైన పదజాలం ఉపయోగిస్తూ అధికారాన్ని కోరుకోవడం అంగీకారయోగ్యం కావడం. గుజరాత్‌లో సాగిన ఎన్నికల ప్రచారం వదలిన సంకేతాలు అత్యంత విచారకరమైనవి. అవి రాజకీయ చర్చ స్థాయిని దారుణంగా దిగజార్చాయి. దురుద్దేశంతో చేసే వ్యాఖ్యలు వృద్ధి, అభివృద్ధి వంటి వోటును నిర్ధారించే అర్థవంతమైన అంశాల నుంచి ప్రజల దృష్టిని మళ్లిస్తాయి.

గడచిపోయిన సంవత్సరంలో గుజరాత్‌తో పాటు ఉత్తర ప్రదేశ్ కూడా రాజకీయంగా కీలకమైంది. ఉత్తర ప్రదేశ్‌లో తిరిగి అధికారంలోకి వచ్చిన బిజెపి గుజరాత్‌లో అధికారాన్ని కష్టం మీద నిలబెట్టుకున్నది.

మొత్తం 19 రాష్ట్రాలలో బిజెపి అధికారంలో ఉన్నది. అయితే, గట్టి సవాల్ ఎదురైన పక్షంలో బిజెపికి ఇబ్బందులు తప్పవనే సూచనలు కూడా కనిపించాయి. రాహుల్ గాంధి నేతృత్వంలో కాంగ్రెస్ నూతనోత్సాహంతో బిజెపికి గట్టి పోటీ ఇవ్వసాగింది. ప్రభుత్వ వ్యతిరేక పవనాలు కొద్దిగా వీచడంతో గుజరాత్‌లో బిజెపికి చావు తప్పి కన్ను లొట్టపోయినట్లయింది. ఈ ఏడాది శాసనసభ ఎన్నికలు జరగనున్న మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లలో కూడా ప్రభుత్వ వ్యతిరేకత కానరావచ్చు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాలలో ఇబ్బందుల వల్ల నెలకొన్న అసంతృప్తి, యువతలో నిరుద్యోగం ప్రభావం కూడా ఆయా రాష్ట్రాలలో చూపవచ్చు.

ఆ మూడు రాష్ట్రాల కన్నా ముందు ఎన్నికలు జరగనున్న కర్నాటకలో తన అధికారాన్ని నిలబెట్టుకోవడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తుంది. ఆ రాష్ట్రంలో తిరిగి అధికారం కైవసం చేసుకోవడంపై బిజెపి అధ్యక్షుడు అమిత్ షా దృష్టి పెట్టారు. ఆయన తదనుగుణంగానే పావులు కదపసాగారు కూడా. అక్కడ తమ ప్రభుత్వం పట్ల ప్రజలలో ఒకింత వ్యతిరేకత నెలకొందని గ్రహించిన కాంగ్రెస్ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వారిని ఆకర్షించే పథకాలకు తెర తీశారు. అయితే ఆ రాష్ట్ర ప్రజలు ఆయన ఎత్తుగడకు లొంగుతారా అన్నది వేచి చూడవలసి ఉంటుంది.

మరొక వైపు ఒక్కొక్క రాష్ట్రంలో బిజెపి తన పరిస్థితిని మెరుగుపరచుకుంటుంటే వివిధ ప్రాంతీయ పార్టీల అవకాశాలు కుంచించుకుపోతున్నాయి. సమాజ్‌వాది పార్టీ ఉత్తర ప్రదేశ్‌లో కంగు తినగా తమిళనాడులో ముఖ్యమంత్రి జయలలిత మరణం దరిమిలా ఎఐఎడిఎంకె చీలికలతో సతమతం అవుతోంది. ఢిల్లీలో సూపర్ విజయం సాధించిన ఆమ్ ఆద్మీ పార్టీ పంజాబ్ శాసనసభ, ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో పరాజయం పొందింది. ప్రాంతీయ పార్టీలలో పశ్చిమ బెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్ ఒక్కటే మినహాయింపు. బెంగాల్‌లో బిజెపి వోట్ల శాతాన్ని క్రమంగా మెరుగుపరచుకుంటున్నా తృణమూల్ ఎన్నికలలో విజయాన్ని నమోదు చేస్తూనే ఉన్నది.

2018లో జరిగే శాసనసభ ఎన్నికలలో 2017 గుజరాత్ ఎన్నికల ఉదంతం పునరావృతం అయిన పక్షంలో ప్రజల శ్రేయస్సు కోసం చేసే కృషి అంతా వృథా ప్రయాసే అవుతుంది. భారతీయ జనతా పార్టీ శాశ్వతంగా ప్రచార ధోరణిలో ఉండిపోతోంది. బిజెపి ప్రత్యర్థులు కూడా అదే పంథా అనుసరించవలసి వస్తోంది. అయితే, నోరు జారి తప్పుడు వ్యాఖ్యలు చేయడానికి, దిగజారిపోయి ఎలక్ట్రానిక్ వోటింగ్ యంత్రాల ట్యాంపరింగ్ జరిగిందంటూ ఆరోపణలు చేయడానికి స్వస్తి వాచకం పలకవలసిన తరుణం ఆసన్నమైంది. గుజరాత్ ఎన్నికల ప్రచార సమయంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడుగా ఉండి ఆ తరువాత అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరించిన రాహుల్ గాంధి తొలుత ఒక మంచి ప్రకటన చేశారు. విజయం కోసం తమ పార్టీ దిగజారి వ్యాఖ్యలు చేయబోదని ప్రకటించడం ద్వారా రాహుల్ మార్గదర్శనం చేయగలనని సూచించారు. కాని ఆ దరిమిలా ఆయన తన మాటలకు చేతలకు పొంతన లేనట్లుగా వ్యవహరించారు. రెండు పార్టీల ప్రముఖులు ఎన్నికల అనంతరం తాము శాసనాలు చేయవలసి ఉంటుందని, ప్రభుత్వాలను నడపవలసి ఉంటుందని గుర్తు పెట్టుకోవాలి. గెలిచిన తరువాత తమ మధ్య మాటలే ఉండవనే ఉద్దేశంతో వారు యథేచ్ఛగా విమర్శనాస్త్రాలు సంధించినట్లయితే పాలన కుంటుపడుతుంది. ఎన్నికల అనంతరం పాలన సజావుగా సాగుతుందని వోటర్లు ఆశలు పెట్టుకుంటుంటారు. సమరసభావంతో కూడిన చర్చలకు ఆస్కారం ఇవ్వకుండా పార్టీలు సాధించే విజయాలను కాదు జనం కోరుకునేది 2018లో. అన్ని పక్షాలు సంయమనం పాటించినట్లయితే దేశంలో రాజకీయాలు తిరిగి సరైన దారిలో సాగుతాయి.

రజనీ రాజకీయాల్లో రాణించేనా?

– శ్రీనివాసకుమార్ మామిళ్లపల్లి

- ప్రజాకర్షక నాయకుడు లేక తమిళనాట రాజకీయ శూన్యత
- రజనీ తమిళనాడులో విప్లవం సృష్టిస్తాడంటున్న అభిమానులు
- 1996లోనే ఈ పనిచేస్తే బాగుండేదని కొందరి వాదన
- అభిమానులు, బీజేపీ ఒత్తిడితోనే రజనీ ప్రకటన అంటూ విమర్శలు




తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ రెండు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్న సస్పెన్స్‌కు తెరదించుతూ రాజకీయ రంగ ప్రవేశం ప్రకటన చేశాడు. తమిళ సూపర్‌హిట్ చిత్రం కబాలిలో పంచ్ డైలాగ్ నాన్ వందత్తేను సొల్లు (నేనొచ్చానని వాళ్లకి చెప్పండి) అని లక్షలాది తన అభిమానుల మధ్య ప్రకటించాడు. అలా చేసిన స్టార్‌లలో ఆయనే ప్రథముడుకాదు. ఎంజీ. రామచంద్రన్, జె. జయలలిత, కెప్టెన్ విజయకాంత్ వంటివారు, ఇతరులు అనేక మంది వున్నారు. డీఎంకే మాజీ ముఖ్యంత్రులు సి.ఎన్. అన్నాదురై, ఎం. కరుణానిధి కూడా తమిళ సినిమారంగం నుండి వచ్చినవారే. తమిళ రాజకీయాలు ప్రత్యేకమైనవి. వారికి నచ్చిన వారికోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టడానికి కూడా తమిళ ప్రజలు ఏమాత్రం వెనుకాడరు. గతంలో అలా జరిగిన ఉదాహరణలు కూడా వున్నాయి. రాజకీయాలకు నేను కొత్తేమీ కాదు. వాటి లోతు పాతులు నాకు తెలుసు. 1996 నుండి సన్నిహితంగా రాజకీయాలను గమనిస్తున్నాను. నేను రాజకీయాల్లోకి ప్రవేశిస్తే తప్పక విజయం సాధించవలసి వుంటుంది. అని కూడా అన్నాడు. ప్రజాకర్షక నాయకుడు లేకపోవడంవల్ల తమిళనాడులో రాజకీయ శూన్యత నెలకొన్న విషయం నిజం. అయితే, క్రింది స్థాయి నుండి నిర్మాణం లేకుండా, కార్యకర్తలు లేకుండా కేవలం సినీ అభిమానుల మీద ఆధారపడి రాజకీయాల్లో రజనీ రాణించగలడా అన్నదే ప్రశ్న. వ్యక్తి ఆరాధన రాజకీయాలకు ఆలవాలమైన తమిళనాడు రాష్ట్రంలో గతంలో మాదిరిగా ప్రజలను ఆకర్షించే స్థాయి గల నాయకులు ప్రస్తుతం లేరన్నది వాస్తవం. జయలలిత మృతి, కళైనార్ కరుణానిధి రాజకీయ చిత్రంలో లేకపోవడంతో తమిళ రాజకీయ దృశ్యం మారిపోయింది. కానీ ఇప్పటికీ రాజకీయ క్రీడ పోటాపోటీగానే వుంది. ఆ విషయం రజనీకి కూడా తెలియంది కాదు. రజనీ తమిళనాడులో విప్లవం సృష్టిస్తాడని, 2021లో జరుగనున్న శాసనసభ ఎన్నికల్లో ఆయన ముఖ్యమంత్రి అవుతాడని కొందరు విశ్వసిస్తుండగా, శివాజీ గణేశన్, అమితాబ్ బచ్చన్, చిరంజీవి, ఇతరుల మాదిరిగానే రజనీ కూడా చేతులు కాల్చుకుంటారని భావించేవారు కూడా వున్నారు. 1996లో ఆయన వయస్సులో వుండి, ఆరోగ్యం కూడా బాగున్నప్పుడు పార్టీ పెట్టి చేసి పోటీ చేసి వుండి వున్నట్లయితే, ఆయన విజయం సాధించి, ముఖ్యమంత్రి అయ్యేవాడని కొందరు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రజనీ తాను రాజకీయాల్లోకి వస్తానని గతంలో చాలాసార్లు సూచించారు. అయితే బహుశా తన అభిమానుల ఒత్తిడి, బీజేపీ కూడా ఆయనను ఉపయోగించుకొని లబ్ధి పొందాలని భావిస్తున్నందున ఆదివారం రజనీ తన నిర్ణయం ప్రకటించి వుండవచ్చు. దాని గురించి ఇప్పటి వరకు ఏమీ ప్రకటించలేదు. ఆయన ఒక అపరిచిత పదప్రయోగం చేశారు. ద్రవిడియన్ రాజకీయాల ఆధిపత్యం గల రాష్ట్రంలో మతం, ఆధ్యాత్మికతలను రజనీ అతిగా వక్కాణించారంటే బీజేపీ నుండి ఆయన దారి మళ్లుతున్నాడా అన్న ఆశ్చర్యాన్ని కలిగించింది. ద్రావిడ సైద్ధాంతానికి కాకపోయినట్లయితే, ఆయన దేనికి ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు అన్న ప్రశ్న కూడా తలెత్తుతోంది. పట్టలిమక్కల్ కచ్చి వంటి అనేక కుల ఆధారిత పార్టీలతో తమిళనాడు అస్థిత్వ రాజకీయాలకు పేరెన్నికగన్నది. నిబద్ధత గల కార్యకర్తలు, చెరొక 30 శాతం ఓటు బ్యాంకుతో పాతుకుపోయిన పార్టీలు డీఎంకే, ఏఐడీఎంకేలు. మూడవది, అతి ముఖ్యమైనది 2021 శాసనసభ ఎన్నికల్లో మొత్తం 234 స్థానాల్లో పోటీ చేస్తానని రజనీ ప్రకటించడం. 2019లో జరుగనున్న లోక్‌సభ ఎన్నికలు తన లక్ష్యం కాదని కూడా ఆయన స్పష్టం చేశాడు. ఎన్నికలు కోట్లాది రూపాయల వ్యయభరితంగా మారిన ప్రస్తుత కాలంలో భారీగా నిధులు సమకూర్చుకున్న డీఎంకే, ఏఐడీఎంకేలకు వ్యతిరేకంగా పోటీ చేసేందుకుగాను తన పార్టీ నిర్వహణకు, ఎన్నికల కొరకు నిధులు సేకరించే సామర్థ్యం ఆయనకి వుందా? ఒకవేళ ఎన్నికలపొత్తు వుంటే బీజేపీ ఆయన్ని ఆదుకోవచ్చని భావిస్తున్నారు.కాగా ఈ నెల 15న రజనీ కొత్తపార్టీని ప్రకటించనున్నారు. ఆ పార్టీలో ఏరకమైన ప్రజలు చేరతారన్నది నాల్గవ ప్రశ్న. రాజకీయాల్లో అనుభవంలేని మరో సూపర్‌స్టార్ కమల్‌హాసన్ మినహా ఆయనకు మద్దతు యివ్వనున్నట్లు విశ్వసనీయమైన ఏ రాజకీయనాయకుడు ఇప్పటివరకు కనీసం సూచన ప్రాయంగా కూడా వెల్లడించలేదు. రాజకీయాల్లో రాణించేందుకు సమర్థవంతమైన రాజకీయ రక్షకుల గ్రూపు అవసరం కూడా ఆయనకుంది. కానీ, ఇప్పటికి రజనీకి వున్నది అభిమానులు మాత్రమే. వాళ్లనికూడా నిర్దిష్టంగా నిర్మితం చేయవలసివుంటుంది. కార్యకర్తలను సమకూర్చుకోవాల్సివుంది. ఆఫీసులను ఏర్పాటుచేయాలి. అన్నింటికీమించి, మచ్చలేని అభ్యర్థులను ఎంపిక చేసుకోవడం ప్రధానం. ఎన్నికల్లో భారీ విజయం సాధించినప్పటికీ తగినంతగాను, విశ్వసనీయ కొత్త ముఖాలను ఆకర్షించలేకపోయిన ఆమ్ ఆద్మీపార్టీ నుండి ఆయన గుణపాఠం నేర్చుకోవాలి. కీలకమైన సామాజిక, ఆర్థిక సమస్యలను ఆయన ఎంతమేరకు అవగాహన చేసుకున్నారన్నది ఐదవప్రశ్న. ఆర్థిక, విదేశాంగ విధానంపై ఆయన అభిప్రాయలేమిటో ఎవరికీ తెలియదు. ఓట్లు రాబట్టుకొనేందుకు ఆయన నూతన వ్యూహం ఏమిటో కూడా ఆయన వెల్లడించలేదు. ఆయనకు పరిపాలనా సామర్థ్యం ఏమేరకు వుందో తెలియనిది. అందుచేత, పాలనాపరమైన సవాళ్లను ఆయన ఏ ప్రాతిపదికన అధిగమించగలరని ఎవరైనా ఏ విధంగా భావించగలరు. ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ గత రెండు దశాబ్దాలుగా చేసిన విధంగా రజనీకి ఒక మంచి బృదాన్ని కనుగొనవలసివుంటుంది. మూడేళ్లలో యిచ్చిన హామీలను నెరవేర్చకపోతే మేము రాజీనామా చేస్తాము అనికూడా రజనీ ప్రకటించాడు. అది ఆచరణ సాధ్యమైనా అన్న సందేహం కూడా లేకపోలేదు. రజనీకి విపరీతంగా ప్రజల్ని రాబట్టే సామర్థ్యమైతేవుందిగానీ, దాన్ని ఓట్లుగా ఆయన మలుచుకోగలడా అన్నది కూడా మిలియన్ డాలర్ల ప్రశ్న. ఎంజీఆర్, జయలలితల్లాగా రజనీ విజయ సాధకుడు అవుతాడోలేదో వేచి చూడవలసిందే. ఇదిలాఉండగా ఇంకా పార్టీ పెట్టనే లేదు. అప్పుడే పొత్తులు షురూ అయ్యాయి. తను పార్టీ పెట్టబోతున్నట్టు రజనీకాంత్ ప్రకటించి పట్టుమని వారం రోజులు కూడా కాలేదు. ఇంతలోనే డీఎంకే గుమ్మం తొక్కారు సూపర్ స్టార్. ఆ పార్టీ అధ్యక్షుడు కరుణానిధిని కలుసుకున్నారు. తమది స్నేహపూర్వక భేటీ మాత్రమే అని రజనీ చెబుతున్నప్పటికీ చాలామందికి మాత్రం విషయం అర్థమైపోయింది. రజనీ, కరుణానిధి మధ్య దాదావు 20నిమిషాల పాటు చర్చలు సాగాయి. మరో 10రోజుల్లో పార్టీ జెండా, ఎజెండాను ప్రకటించనున్న నేపథ్యంలో.. కరుణానిధితో రజనీ చర్చలు జరపడం ప్రాధాన్యం సంతరించుకుంది. కచ్చితంగా ఇది ఎన్నికల ముందు పొత్తు అనుకోవాల్సిందే. ప్రస్తుతం తమిళనాట రజనీకాంత్ పార్టీపై కరుణానిధి యాంగిల్ లో చర్చ షురూ అయింది. పార్టీ రజనీకాంత్ దే అయినప్పటికీ.. దాన్ని వెనక నుంచి నడిపించే బాధ్యతను మాస్టర్ బ్రెయిన్ కరుణానిధి తీసుకుంటారనే ప్రచారం జరుగుతోంది. రజనీకి ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు అందిస్తూ ఎన్నికల్లో దిశానిర్దేశం చేస్తారని తెలుస్తోంది.

ఆ ‘బాండ్ల’తో పారదర్శకత సాధ్యమేనా?

– ధాతారం మూర్తి, సీనియర్ జర్నలిస్టు, హైదరాబాద్

- జైట్లీ గత బడ్జెట్‌లో చేసిన ప్రకటనకు కార్యాచరణ
- ఎన్నికల కమిషన్ విజ్ఞప్తితో ఇదివరకే కొన్ని మార్గదర్శకాలు
- ఏ పార్టీకి ఎంత ఇవ్వదలిస్తే ఆ మేరకు బాండ్లు ఇవ్వవచ్చు
- దాతలు ప్రభుత్వంనుంచి వేధింపులకు గురయ్యే అవకాశం?
- కాంగ్రెస్ పార్టీతోపాటు పలు వర్గాలు నుంచి తీవ్ర వ్యతిరేకత



ప్రధాన రాజకీయ పార్టీలు ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బు ఖర్చుచేస్తూ అవినీతి మార్గాలకు పాల్పడుతున్నందున ఎన్నికల ప్రక్రియ వక్రీకరణకు గురవుతోంది. బడా పారిశ్రామిక సంస్థలు అధికారంలో ఉన్న పార్టీలను బట్టి తమ నల్లధనాన్ని, కొంత తెల్లధనాన్ని దామాషా పద్ధతిలో పంచిపెడుతుంటాయి. బిజెపి అధికారంలోకి వచ్చాక దాని వాటా భారీగా పెరిగింది. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలకు వ్యక్తులు, సంస్థల విరాళాలను పారదర్శకం చేస్తామంటూ ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ గత బడ్జెట్‌లో చేసిన ప్రకటనకు కార్యాచరణ రూపమిస్తూ ఎన్నికల బాండ్ల వివరాలను ప్రకటించారు. దీంతో కాంగ్రెస్‌కు విరాళాల ఆదాయం భారీగా కోతకు గురైంది. రాజకీయ విరాళాలను కొంతమేర పారదర్శకం చేసేందుకై ఎన్నికల కమిషన్ విజ్ఞప్తి మేరకు ఇదివరకే కొన్ని మార్గదర్శకాలు అమలులో ఉన్నాయి. వాటి ప్రకారం, రూ.20వేలకు పైబడిన విరాళాల మూలాలను ఆదాయపు పన్ను శాఖకు తెలిపి పన్ను మినహాయింపు పొందాలి. రూ.20 వేల లోపు విరాళాలను కూడా లెక్కల్లో చూపి ఐటి మినహాయింపు పొందాలి. అయితే ఈ విరాళాలకు మూలాలు అంటే దాతల పేర్లు వెల్లడించాల్సిన పనిలేదు. అయితే రాజకీయ పార్టీ నిధులకు మరింత పారదర్శకత, జవాబుదారీతనం తెచ్చేందుకుగాను రూ.2000, ఆ పై బడిన విరాళాలకు కూడా మూలాలు వెల్లడించటం మంచిదని ఎన్నికల కమిషన్ కేంద్రప్రభుత్వానికి సిఫారసు చేయగా, ఆర్థికమంత్రి గత బడ్జెట్ ప్రసంగంలో, ఎన్నికల్లో అవినీతి సొమ్మును అంతం చేసేందుకు ఆ సూచనను ఆమోదిస్తున్నట్లు ప్రకటించి హర్షధ్వానాలు పొందారు. అప్పుడే ప్రకటించారీ ఎన్నికల బాండ్ల పథకాన్ని. ప్రభుత్వం ఇప్పుడు నోటిఫై చేసిన ఆ పథకం ప్రకారం, దాతలు నగదు బదులు బాండ్ల రూపంలో విరాళం అందచేయాలి. రూ.1000, రూ.10,000, రూ.1లక్ష, రూ.10లక్షలు, రూ.1కోటి ముఖ విలువతో బాండ్లు ఉంటాయి. రాజకీయ విరాళాలిచ్చే దాతలు తమ బ్యాంకు ఖాతాల నుంచి బాండ్లను కొనుగోలు చేసి ఏ పార్టీకి ఎంత ఇవ్వదలిస్తే ఆ మేరకు బాండ్లు ఇవ్వవచ్చు. రాజకీయ పార్టీలు ప్రత్యేక ఖాతా తెరిచి, 15 రోజుల్లో ఆ బాండ్లను తమ ఖాతాలో జమచేయాలి. ఆ బాండ్లపై దాత పేరు ఉండదు. అయితే ఎవరైనా సరే నో యువర్ కస్టమర్ రూల్సు పాటించి తమ బ్యాంక్ ఖాతాలోని నిల్వ సొమ్ము నుంచి బాండ్లు కొనుగోలు చేయాలి కాబట్టి ఏ వ్యక్తి, ఏ సంస్థ ఎంత విలువ బాండ్లు కొన్నదో బ్యాంకుకు తెలుస్తుంది. కాని ఆ సమాచారం ఆటోమేటిక్‌గా ఐటి వారికి వెళ్లదు. బాండ్ల కొరకు వెచ్చించిన సొమ్ము కంపెనీ బ్యాలెన్స్‌షీట్‌లో చూపబడుతుంది. ఇందులో బదిలీ అయ్యేదంతా తెల్లధనమే అయినందున కావలసినంత పారదర్శకత ఉంటుందన్నది ప్రభుత్వ అంచనా. అయితే ఏ దాత ఏ పార్టీకి ఎంత విరాళమిచ్చాడో తెలిసే అవకాశం లేనందున, ఇప్పుడున్న కొద్దిపాటి పారదర్శకత కూడా లేకుండా పోతుందని మాజీ ఎన్నికల ప్రధానాధికారి ఒకరు అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. పైగా దాతలు ప్రభుత్వంనుంచి వేధింపులకు గురయ్యే అవకాశముంది. దాతలపేర్లు బ్యాంకులో లభ్యమవుతాయి. కాబట్టి, ఎవరు బాండ్లు కొన్నారో, ఏ పార్టీకి ఇచ్చారో తెలుసుకునే అవకాశం ఆర్థిక శాఖ వారికి ఉంటుంది. ఆ సమాచారాన్ని ఉపయోగించుకుని పాలక పార్టీవారు ప్రతిపక్ష పార్టీలకు ఎక్కువ విరాళమిచ్చిన దాతలను వేధించే అవకాశం ఉంటుంది. ఆ కారణాన ప్రతిపక్షాలకు విరాళాల మొత్తం తగ్గిపోవచ్చునన్నది సందేహం. పూర్తిగా తెల్ల ధనమే విరాళంగా ఇచ్చేటప్పుడు చెక్కుద్వారా చెల్లింపును కంపల్సరీ చేయవచ్చు కదా లేదా పార్టీ ఖాతాకు ఆన్‌లైన్‌లో బదిలీ చేయవచ్చు కదా ఈ బాండ్ల చికాకు ఎందున్నది మరో సందేహం.ఏది ఏమైనా, ఇదొక ప్రయోగం. నిజం నిలకడమీద తెలుస్తుంది. ఎన్నికల బాండ్ల జారీకి సంబంధించి డోనర్స్ (దాతలు) పేర్లు బయటపెట్టకూడదన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ తప్పుపట్టింది. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత పాటిస్తామని చెబుతున్న కేంద్రం విరాళాలు ఇచ్చేవారి పేర్ల విషయంలో గోప్యత పాటించడం ఎందుకని కాంగ్రెస్ నిలదీసింది. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం తిరోగమన చర్యగా పార్టీ అధికార ప్రతినిధి రణదీప్ సుర్జేవాల అభివర్ణించారు. ఎన్‌డిఏ ప్రభుత్వ ఎలక్ట్రోల్ బాండ్ల విధానాన్ని ఆయన ఎద్దేవా చేశారు. పైగా దీన్ని అధికార పార్టీ పూర్తి స్థాయిలో దుర్వినియోగం చేసుకోడానికి వీలుంటుందని, ఆ దృష్టితోనే బాండ్ల విధానాన్ని తెరమీదకు తెచ్చారని సుర్వేవాల ఆరోపించారు.రాజకీయ పార్టీలకు విరాళాలు ఇవ్వదలచుకున్న వారు ఎస్‌బీఐ నుంచి బాండ్లు కొనుగోలు చేయవచ్చని ఆర్థిక మంత్రి జైట్లీ చేసిన ప్రకటనను ఆయన తప్పుపట్టారు. డోనర్ పేర్లు బయటకు రాకుండా ఎన్నికల వ్యయ ప్రక్షాళన ఏమిటని కాంగ్రెస్ ప్రశ్నించింది. డోనర్ పేరే లేనప్పుడు పారదర్శకత నేతిబీరకాయలో నెయ్యి వంటిదని సుర్జేవాల తన ట్వీట్‌లో విరుచుకుపడ్డారు. దేశంలోని కంపెనీలే కాకుండా వ్యక్తులు, వ్యక్తుల సమూహాలు, ఎన్జీవోలు, మత సంస్థలు, ఇతర సంస్థలు ఇక నుంచి యథేచ్ఛగా నల్లడబ్బును రాజకీయ పార్టీలకు బాండుల రూపంలో చెల్లించవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. రాజకీయ పార్టీలకు ఇచ్చే విరాళాల్లో పారదర్శకతను పాటించేందుకు ఎన్నికల బాండ్ల స్కీమ్‌ను తీసుకొస్తామని 2017, ఫిబ్రవరి నెలలో కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ దేశ ప్రజలకు హామీ ఇచ్చిన విషయం తెల్సిందే. కాగా ప్రతి స్కీమ్‌కు ఆధార్‌ను లింక్ చేయాల్సిందేనంటూ సుప్రీం కోర్టు సాక్షిగా బల్లగుద్ది వాదిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ స్కీమ్ విషయంలో ఆధార్ కార్డును పూర్తిగా విస్మరించింది. నో యువర్ కస్టమర్ నిబంధనలను బ్యాంకులు పాటించినప్పుడు మాత్రమే బాండులు తీసుకునేవారు తమ గుర్తింపును రుజువు చేసుకోవాల్సి ఉంటుంది. నో యువర్ కస్టమర్ నిబంధనలు 50 వేల రూపాయల లోపు లావాదేవీలకు వర్తించవన్న విషయం తెల్సిందే. ఎన్నికల బాండులు అందుకున్న రాజకీయ పార్టీలు తాము ఎవరి నుంచి బాండులు స్వీకరించిందో వారి వివరాలను వారు బయటకు వెల్లడించాల్సిన అవసరం లేదు. వారు నమోదు చేసుకోవాల్సిన అవసరం కూడా లేదు. ఎన్నికల బాండ్లను తీసుకున్న రాజకీయ పార్టీలు బ్యాంకులకు వెళ్లి వాటిని నగదు రూపంలో మార్చుకున్నప్పుడు ఏ పార్టీకి ఆ విరాళాలు వెళ్లాయో, ఏ వ్యక్తి లేదా సంస్థ నుంచి (వారు సరైన వివరాలను వెల్లడించినట్లయితే) అవి అందాయో ఆ బ్యాంకు బ్రాంచ్‌కు మాత్రమే తెలుస్తోంది. అవసరం అనుకుంటే అధికారంలో ఉన్న రాజకీయ పార్టీ తెలుసుకోగలదు. ఇతర ఏ పార్టీకి ఈ వివరాలు తెలిసే అవకాశం లేదు. కొన్ని ప్రజా పెట్టుబడులు కలిగిన కంపెనీలు తప్పించి వ్యక్తులు, ఎన్జీవో సంస్థలు, ట్రస్టీలు తమ ఆదాయ వివరాలను ప్రభుత్వ విభాగానికి వెల్లడించాలే తప్ప ప్రజలకు బహిర్గతం చేయాల్సిన అవసరం లేదు. ఈ కారణంగా నల్లడబ్బుతో ఎన్నికల బాండ్లను యథేచ్ఛగా కొనుగోలు చేసి, తమకు లబ్ధి చేకూర్చే పార్టీలకు అందజేయవచ్చు. విరాళాలిచ్చే వారి వివరాలు బహిర్గతం చేయరు కనుక నల్లకుబేరులే కాకుండా నేరస్థులు, హవాలా వ్యాపారలు కూడా ఎన్నికల బాండ్లను రాజకీయ పార్టీలకు అందజేయడం ద్వారా లబ్ధి పొందవచ్చు. ఈ రాజకీయ బాండులను కాంగ్రెస్ పార్టీతోపాటు పలు వర్గాలు వ్యతిరేకిస్తున్నాయి. ఇందుకు ముందు కంపెనీలు నల్లడబ్బును తమ ఇష్టానుసారంగా రాజకీయ పార్టీలకు కొన్ని నిబంధనలు ఉండేవని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యుడు, పార్టీ పరిశోధనా విభాగం అధ్యక్షుడు రాజీవ్ గౌడ తెలిపారు. కంపెనీలు తమ మూడేళ్ల నగదు సరాసరి ఆదాయంలో 7.5 శాతం నిధులను రాజకీయ పార్టీలకు ఇవ్వొచ్చని, అంతేకాకుండా అది కూడా బోర్డు సభ్యుల అనుమతితో ఇవ్వాలన్న నిబంధన ఉండేదని అన్నారు. 2017లో తీసుకొచ్చిన ఆర్థిక బిల్లు ద్వారా బీజేపీ ప్రభుత్వం ఈ నిబంధనలకు నీళ్లొదిలిందని ఆయన ఆరోపించారు.

చరిత్రలో ఈరోజు

జనవరి 5

జననాలు

1592: షాజహాన్, మొఘల్ సామ్రాజ్యపు ఐదవ చక్రవర్తి.
1893: పరమహంస యోగానంద, భారతదేశంలో ప్రముఖ గురువు.
1902: ఆర్. కృష్ణసామి నాయుడు, స్వాతంత్ర్య సమరయోధుడు.
1927: బెజవాడ పాపిరెడ్డి, రాజకీయ నాయకుడు.
1936: కె.ఎస్.ఆర్.దాస్, తెలుగు, కన్నడ సినిమా దర్శకుడు.
1942: వేగుంట మోహనప్రసాద్, ప్రముఖ కవి, రచయిత.
1955: మమతా బెనర్జీ, మొదటి బెంగాల్ మహిళా ముఖ్యమంత్రిణి.
1973: ఉదయ్ చోప్రా, బాలీవుడ్ నటుడు, సహాయ దర్శకుడు.
1986: దీపిక పడుకొనే, భారతీయ బాలీవుడ్ నటి.

బెజవాడ పాపిరెడ్డి

బెజవాడ పాపిరెడ్డి (జనవరి 5, 1927– జనవరి 7, 2002) సోషలిస్టు నాయకుడు, లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ అనుచరుడు, మాజీ పార్లమెంటు సభ్యుడు, మాజీ శాసనసభ్యుడు. వీరు ప్రముఖ రాజకీయ నాయకులు బెజవాడ రామచంద్రరెడ్డి కుమారుడు. పాపిరెడ్డి 1927, జనవరి 5న నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంలో జన్మించారు. ఆయన 1983 నుంచి 1985 వరకు తెలుగుదేశం ఉపా ధ్యక్షుడిగా పనిచేశారు. శాసనమండలి సభ్యుడిగా, అల్లూరు శాసనసభ్యుడిగా, రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారు. ఈ మూడింటిని కూడా ఆయన ఇండిపెండెం ట్‌గానే దక్కించుకున్నారు. 1983లో టీడీపీ తరఫున అల్లూరు నుంచి శాసనసభకు పోటీచేసి గెలుపొందిన పాపిరెడ్డి పార్టీ ఆదేశానుసారం 1984లో ఒంగోలు లోక్‌సభ స్థానానికి పోటీ చేసి విజయం సాధించారు.

మమతా బెనర్జీ



మమతా బెనర్జీ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి. ఈమె 5 జనవరి 1955 నాడు మమతా బెనర్జీ (బందోపాధ్యాయ) వుట్టింది. దిగువ మధ్య తరగతి కుటుంబానికి చెందిన ప్రోమిలేశ్వర్ బెనర్జీ, గాయత్రి బెనర్జీలకు వుట్టింది. 1970 దశకంలో రాజకీయ జీవితం ప్రారంభించి, అతివేగంగా, (1976–1980) రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పదవిని పొందింది. జాగమయాదేవి కాలేజిలో ఆనర్స్ డిగ్రీ, కలకత్తా విశ్వవిద్యాలయం నుంచి ఎమ్.ఏ (ఇస్లామిక్ చరిత్ర) పట్టాను పొందింది. శ్రీ శిక్షాయతన్ కాలేజి నుంచి ఉపాధ్యాయ విద్యలో కూడా పట్టా పొందింది. జోగేష్ చంద్ర కళాశాల నుంచి 'లా' డిగ్రీని పొందింది. మొండి పట్టుదలకు మొదటి పేరు, సింగూరులో టాటా కంపెనీని గుజరాత్‌కి తరిమేసి, అక్కడి, బలవంతపు భూసేకరణను ఆపి వేయించి, రైతు బంధుగా రైతుల అభిమానాన్ని పొందింది.

దీపికా పదుకొనే



దీపిక పడుకోన్ లేదా దీపికా పడుకోణె వుట్టిన తేది జనవరి 5, 1986. భారతీయ బాలీవుడ్ నటి. మోడలింగ్‌లో విజయవంతమైన తరువాత, పడుకోణె నటనవైపు దృష్టి సారించింది. ఆమె హిమేష్ రేషమ్మియా తీసిన స్వతంత్ర ఆల్బం ఆప్ కా సురూర్ లోని నాం హై తేరాఅనే పాటకి మ్యూజిక్ వీడియోలో నటించడం ద్వారా తన కెరీర్‌ని మొదలుపెట్టింది. 2006లో, పడుకోణె ఉపేంద్రహీరోగా కన్నడ సినిమా ఐశ్వర్యతో సినిమా రంగంలోకి అడుగుపెట్టింది. ఆ తరువాత ఆమె 2007లో షారుఖ్ ఖాన్ హీరోగా ఫరాఖాన్ తీసిన విజయవం తమైన బాలీవుడ్ చిత్రం ఓం శాంతి ఓంలో నటించింది. ఆ సినిమాలో ఆమెను 1970లలో సినీతార శాంతి ప్రియగాను ఆ తరువాత అచ్చం శాంతి ప్రియని పోలి ఉండే సంధ్య అనే యువతిగాను చూపించారు. ఆమె ప్రదర్శనకుగాను సానుకూల స్పందన లభించి, ఫిల్మ్ ఫేర్ బెస్ట్ ఫిమేల్ డెబ్యూ అవార్డు సంపాదించి పెట్టింది. ఆలానే ఫిల్మ్ ఫేర్ ఉత్తమ నటికి గాను నామినేట్ అయింది. ఆ తరువాత పడుకోణె సిద్ధార్థ్ ఆనంద్ సినిమా బచ్నా ఏ హసీనోలో రణబీర్ కపూర్ తోనూ మరియు వార్నర్ బ్రదర్స్–బాలీవుడ్ కలిసి తీసిన చాందిని చోక్ టు చైనాలోనూ కనిపించింది. ఇప్పటికీ బాలీవుడ్‌లో అగ్ర నటి.



బిట్ కాయిన్‌ను మరిపిస్తున్న రిపిల్, ఏడాదిలో 49,500 శాతం లాభం!

● గత వారం రోజుల్లోనే 160 శాతం అప్
● 122 బిలియన్ డాలర్లకు మార్కెట్ విలువ
● బిట్ కాయిన్ తర్వాత రెండో స్థానానికి చేరిక

న్యూఢిల్లీ: బిట్ కాయిన్ గురించి ఇటీవలి కాలంలో తెగ ప్రచారం వినిపిస్తోంది. ఇదొక క్రిప్టోకరెన్సీ. గడిచిన ఏడాది కాలంలో 13 రెట్లు పెరిగింది. ఇదే విభాగంలో మరో క్రిప్టోకరెన్సీ అయిన రిపిల్ కూడా లాభాల్లో బిట్ కాయిన్ ను మరిపిస్తోంది. ఎందుకంటే గడిచిన ఏడాది కాలంలో ఇది కూడా ఏకంగా 49,500 శాతం పెరిగింది. ముఖ్యంగా బుధవారం ఈ క్రిప్టో కరెన్సీ ఏకంగా 29 శాతం పెరిగి 3.20 డాలర్లకు చేరింది. రిపిల్ కు ఎక్స్ఆర్పీ అసలు పేరు. నిజానికి రిపిల్ అన్నది కంపెనీ పేరు. ఇది ఎక్స్ఆర్పీ అనే క్రిప్టోకరెన్సీని సృష్టించింది. దీని మార్కెట్ క్యాపిటలైజేషన్ తాజాగా 122.7 బిలియన్ డాలర్లకు చేరింది. క్రిప్టో కరెన్సీల్లో మార్కెట్ విలువ పరంగా బిట్ కాయిన్ తర్వాత రెండో స్థానంలోకి వచ్చింది. బిట్ కాయిన్ మార్కెట్ విలువ 251 బిలియన్ డాలర్లు. ఒక్క గత వారం రోజుల్లోనే రిపిల్ 160 శాతం పెరిగి ఇన్వెస్టర్లను తెల్లబోయేలా చేసింది. పెద్ద పెద్ద ఆర్థిక సంస్థల మధ్య బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ఆధారంగా దేశాంతర లావాదేవీలకు రిపిల్ వీలు కల్పిస్తుంది.


బిజినెస్

3-1-2018 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	33,630.72
గరిష్ఠం	33,850.21
కనిష్ఠం	33,621.67
ముగింపు	**33,969.64**
మార్పు (పా)	176.26
మార్పు (శా)	0.57

నిఫ్టీ	
ఆరంభం	10,469.40
గరిష్ఠం	10,513.00
కనిష్ఠం	10,441.45
ముగింపు	**10,504.80**
మార్పు (పా)	61.60
మార్పు (శా)	0.59

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	10,958.75	+64.86	+0.60
S&P BSE SENSEX Next 50	37,076.51	+251.57	+0.68
S&P BSE 100	11,023.55	+66.84	+0.61
S&P BSE Bharat 22 Index	3,806.80	+43.19	+1.15

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
SJVN	38.60	+4.10	+11.88
JINDALSTEL	244.10	+24.45	+11.13
STRTECH	334.80	+30.65	+10.08
PRAJIND	119.75	+10.85	+9.96
RCOM	33.35	+2.80	+9.17

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
RELIGARE	68.35	-2.20	-3.12
NIITLTD	104.80	-3.35	-3.10
GMRINFRA	21.15	-0.65	-2.98
OFSS	4056.95	-120.90	-2.89
WHIRLPOOL	1540.05	-42.35	-2.68

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
JISLJALEQS	136.10	183.16	14240096
APOLLOPIPES	713.90	126.65	1917819
RCOM	33.35	120.40	38675580
JINDALSTEL	244.10	95.65	4025752
PHILIPCARB	1189.85	90.64	719912

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	63.4833	యూరో	76.5418
యన్	56.5500	పౌండ్	86.4071

రూ. 500కే ఆధార్ సమాచారం

● రూ.500 ఇస్తే ఎవరి ఆధార్ సమాచారమైనా వాట్సాప్‌లో చూసుకోవచ్చు ● అక్రమార్కుల చేతుల్లోకి ఆధార్ డేటా? ● వాట్సాప్ వేదికగా కీలక సమాచారం విక్రయం ● మరో రూ.300 ఇస్తే ఆధార్ కార్డుల ముద్రణ సాఫ్ట్ వేర్ ● బయటపెట్టిన ద ట్రిబ్యూన్ ● అవన్నీ పుకార్లే ● అందరి ఆధార్ కార్డుల వివరాలు భద్రంగా ఉన్నాయి ● యూఐడీఏఐ ప్రకటన ● కొందరు ఆధార్ వివరాలు వాట్సప్ ద్వారా అమ్ముతున్నారని వార్తలు ● రూ.500 ఇస్తే వాట్సప్ ద్వారా ఎవరి ఆధార్ వివరాలైనా పొందవచ్చని ప్రచారం ● ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు- యూఐడీఏఐ ● ఎటువంటి వివరాలు బయటకు వెళ్లవని హామీ



న్యూఢిల్లీ: ప్రతీ వ్యక్తికి సంబంధించి అన్ని రకాల వివరాలకు కేంద్రమైన ఆధార్ డేటా అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లిందా...? తాజా ఉదంతం చూస్తే ఈ సందేహమే వస్తోంది. ద ట్రిబ్యూన్ పత్రిక స్టింగ్ ఆపరేషన్ తో ఈ విషయాన్ని వెలుగులోకి తీసుకొచ్చింది. కేవలం రూ.500కే వాట్సాప్ ద్వారా ఎవరి ఆధార్ వివరాలైనా తేలిగ్గా పొందే అవకాశం ఉందని ఈ సంస్థ పేర్కొంది. కొన్ని వాట్సాప్ గ్రూపులతో ఈ రాకెట్ ఆరు నెలల క్రితమే మొదలైందని బయటపెట్టింది. ద ట్రిబ్యూన్ కు చెందిన రిపోర్టర్లు స్వయంగా ఈ అనుభవాన్ని చవి చూశారు. రూ.500 చెల్లించి పది నిమిషాల్లోనే ఎవరి వ్యక్తిగత వివరాలైనా (యూఐడీఏఐకు ఇచ్చినవి) పొందేందుకు వీలుగా ఏజెంట్ వారికి ఓ పోర్టల్ కు సంబంధించి లాగిన్, పాస్ వర్డ్ వివరాలు ఇచ్చాడు. మరో రూ.300 ఇవ్వగా ఆధార్ కార్డులను ప్రింట్ చేసేందుకు ఉద్దేశించిన సాఫ్ట్ వేర్ ను కూడా పంపించడం విశేషం. ఈ విషయం యూఐడీఏఐ చండీగఢ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా దీనిని జాతీయ భద్రతా ఉల్లంఘనగా పేర్కొన్నారు. యూఐడీఏఐ చండీగఢ్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ సంజయ్ జిందాల్ మాట్లాడుతూ, డైరెక్టర్ జనరల్, తనకు తప్ప పంజాబ్‌లో మూడో వ్యక్తికి లాగిన్ అయ్యే అవకాశం లేదని పేర్కొన్నారు. ఒకవేళ ఎవరైనా ఇలా లాగిన్ అయితే అది చట్టవిరుద్ధమని, భద్రతా ఉల్లంఘనగా పేర్కొన్నారు.

కాగా, కొందరు ఆధార్ వివరాలు వాట్సప్ ద్వారా అమ్ముతున్నారని ద ట్రిబ్యూన్ అనే ఆంగ్ల పత్రిక స్టింగ్ ఆపరేషన్ నిర్వహించి చెప్పినట్లు వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. రూ.500 ఇస్తే వాట్సప్ ద్వారా ఎవరి ఆధార్ వివరాలైనా తేలిగ్గా పొందవచ్చని వస్తోన్న ఆ వార్త దేశ వ్యాప్తంగా కలకలం రేపుతోంది. దీనిపై భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) స్పందిస్తూ ఇదంతా వుకారేనని, ఆధార్ సమాచారమంతా భద్రంగా ఉందని స్పష్టం చేసింది. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఇటువంటివి సృష్టిస్తున్నారని, వాటిని ప్రజలు నమ్మొద్దని, ఆధార్కి సంబంధించిన ఎటువంటి వివరాలు బయటకు వెళ్లవని హామీ ఇస్తున్నామని ప్రకటన విడుదల చేసింది.

ఏటీఎంలలో రూ.200 నోట్లను చేర్చండి

● బ్యాంకులకు ఆర్బీఐ తాజా ఆదేశాలు ● ఏటీఎంలలో వీలైనంత త్వరగా మార్పులు చేయాలి ● చిన్న నోట్లతో సౌకర్యంగా ఉంటుంది ● బ్యాంకులు, ఏటీఎం తయారీ కరె నీలకు ఆర్ బీఐ ఆదేశాలు



న్యూఢిల్లీ: ఆర్బీఐ రూ.200 నోట్లను ప్రవేశపెట్టి చాలా నెలలైనప్పటికీ చాలా మంది ఇప్పటికీ వాటి ముఖం చూసి ఉండరు. ఏటీఎం యంత్రాల్లో నోట్లను పెట్టే బాక్స్ లను రూ.200 నోట్లు పట్టేందుకు అనుగుణంగా మార్పులు చేయాల్సి ఉండడంతో బ్యాంకులు పెద్ద నోట్లతోనే నింపేస్తున్నాయి. కానీ, రూ.200 నోట్లను పట్టే విధంగా మార్పులు చేయడానికి ఆసక్తి చూపించడం లేదు. దీంతో ఆర్బీఐ తాజా ఆదేశాలు ఇవ్వాల్సి వచ్చింది. తక్కువ విలువ కలిగిన నోట్ల సరఫరాను పెంచాలన్న లక్ష్యంతో ఉన్న ఆర్బీఐ ఏటీఎం మెషిన్లలో మార్పులు చేయాలని ఆదేశించింది. వీలైనంత త్వరలో ఏటీఎం మెషిన్లు రూ.200 నోట్లను డిస్పెన్స్ చేసే విధంగా వాటిల్లో మార్పులు చేయాలని బ్యాంకులు, ఏటీఎం తయారీ కంపెనీలను ఆదేశించింది. 2,000 నోట్ల కంటే చిన్న నోట్లను కలిగి ఉండడం సౌకర్యంగా పేర్కొంది. అయితే, దీన్ని పూర్తిగా అమలు చేసేందుకు ఐదారు నెలలు పడుతుందంటున్నారు.

దేశవ్యాప్తంగా ఉన్న 2.2 లక్షల ఏటీఎంలను ఇందుకు అనుగుణంగా మార్పు చేయాల్సి ఉంటుంది. ఇందుకు బ్యాంకులు ఎంతలేదన్నా రూ.110 కోట్లను ఖర్చు చేయాల్సి వస్తుంది. మరోవైవు పెద్ద నోట్లు ఉండడంతో విత్ డ్రా చేసుకునే మొత్తం కూడా పెరిగిపోతుండడం కేంద్ర ప్రభుత్వాన్ని ఆందోళనకు గురి చేస్తోందని, ఏటీఎంల నుంచి ఉపసంహరణల మొత్తాన్ని తగ్గించేందుకు వీలుగా చిన్న నోట్లతో నింపేయాలన్నది వ్యూహంగా పరిశీలకులు పేర్కొంటున్నారు.

లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

● సెన్సెక్స్ లాభం 176 పాయింట్లు ● నిఫ్టీ లాభం 62 పాయింట్లు ● డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ. 63.40 ● ఈ జనవరిలో స్టాక్ మార్కెట్ల గమనం ఎటు? ● జనవరి నెలలో ఎక్కువగా బేర్స్ హవా ● కానీ, ఈ జనవరిలో బుల్స్ జోరుండొచ్చన్న అంచనాలు ● గతేడాది జనవరిలోనూ నిఫ్టీకి లాభాలే



ముంబై: గురువారం నాడు మార్కెట్లు ఆరంభంలో కొంత నెమ్మదిగా నడిచాయి. దీంతో గత రెండజుల్లాగానే ఇవాళ కూడా నష్టాలు వస్తాయేమోనని మదుపర్లు అనుకున్నారు. కానీ వారి అంచనాలకు విరుద్ధంగా ముగింవు సమయానికి మార్కెట్లు వుంజుకున్నాయి. సెన్సెక్స్ 176 పాయింట్లు ఎగబాకి 33,970 వద్ద స్థిరపడగా, నిఫ్టీ 62 పాయింట్ల లాభంతో 10,505 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లతో పాటు ఐటీ, బ్యాంకింగ్, ఆటోమొబైల్, లోహ రంగాల కంపెనీల షేర్లు రాణించడం వల్లే ఈ లాభాలు సాధ్యమైనట్లు విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఇక డాలర్తో రూపాయి మారకం విలువ రూ. 63.40గా కొనసాగుతోంది. లాభపడిన షేర్లలో టాటాస్టీల్, డాక్టర్ రెడ్డీస్, ఎల్అండ్టీ, ఏషియన్ పెయింట్స్, ఓఎన్జీసీలు ఉండగా, టాటామోటార్స్, ఐషర్ మోటార్స్, భారత్ పెట్రోలియం, ఇన్ఫోసిస్, పవర్గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు స్వల్పంగా నష్టపోయాయి.

కాగా, దేశీయ స్టాక్ మార్కెట్ల గమనం ఈ నెలలో ఎటువైవు ఉండొచ్చు అన్నది అంచనా వేయాలంటే గత రికార్డులను పరిశీలిస్తే తెలుస్తుంది. జనవరి మాసం బేర్స్ కు అనుకూలంగానే ఉంటుందని చరిత్ర చెబుతోంది. కానీ, గడిచిన 12 నెలల కాలంలో చిన్న కరెక్షన్లు ఉన్నప్పటికీ మార్కెట్లు పై దిశగా కదిలినందున ఈ ఏడాది జనవరి నెలలో బుల్స్ హవా ఉంటుందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. నిఫ్టీకి 10,250 కీలక మద్దతుగా పేర్కొంటున్నారు. చారిత్రక గణాంకాలను చూస్తే జనవరి నెలలో 60 శాతం నిఫ్టీ నష్టాల్లోనే ఉన్నట్టు తెలుస్తోంది. 2008 జనవరి నెలలో మాత్రం ఏకంగా 16 శాతం నష్టపోయింది. అలాగే 2011లో 10 శాతం, 2010లో 6.6 శాతం చొప్పున నిఫ్టీ తగ్గింది. అయితే, 2012లో 12 శాతం ర్యాలీ చేసింది. 2015లో 6.3 శాతం, చివరికి 2017 జనవరిలోనూ 5.6శాతం పెరిగింది.

ఫ్లిప్‌కార్ట్‌తో వీడియోకాన్ భాగస్వామ్యం

న్యూఢిల్లీ: వీడియోకాన్ స్మార్ట్ ఫోన్ విభాగం వీడియోకాన్ హాయ్ 5 తాజాగా ఈ కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. దీనిప్రకారం వీడియోకాన్ స్మార్ట్ ఫోన్లు ఫ్లిప్‌కార్ట్ వేదికపై అందుబాటులోకి రానున్నాయి. ఈ తొలి దశ భాగస్వామ్యంలో భాగంగా వీడియోకాన్ హై 5 తన ఉత్పత్తులైన యాక్సరీస్ అంటే స్మార్ట్ ఫోను పవర్ బ్యాంక్, స్మార్ట్‌ఫోన్ చార్జర్ మొదలైనవి ఫ్లిప్‌కార్ట్‌లో లభ్యంకానున్నాయి. దీనితోపాటు స్మార్ట్‌ఫోన్ కేబుల్స్, హెడ్ ఫోన్స్, బ్లూటూత్ స్పీకర్స్ కూడా వినియోగదారులకు అందుబాటులో ఉంచుతున్నట్టు వీడియోకాన్ తెలిపింది. వీడియోకాన్ ప్రతీనెల సుమారు ఒక మిలియన్ పవర్ బ్యాంక్స్ విక్రయిస్తుండగా, వాటిలో 50 శాతం ఆన్‌లైన్‌లోనే విక్రయమవుతున్నాయని సంస్థ పేర్కొంది.

మరో మైలురాయిని దాటిన హోమ్ క్రెడిట్స్

న్యూఢిల్లీ: దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న బ్యాంకేతర ఆర్థిక సంస్థ హోమ్ క్రెడిట్స్ ఇండియా ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ గడచిన ఐదేళ్లలో 5 మిలియన్ కస్టమర్ మైలురాయిని దాటినట్టు వెల్లడించింది. 2012లో తొలిసారిగా భారత్ లో ఆవిష్కృతమైన సంస్థ 2016 నాటికి ఒక మిలియన్ కస్టమర్ బెంచ్ మార్కును దాటింది. దీంతో వినియోగదారులకు అత్యుత్తమ సేవలు అందిస్తున్న సంస్థగా పేరొందింది. ఈ సందర్భంగా హోమ్ క్రెడిట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పావెల్ మాకో మాట్లాడుతూ దేశంలోని వినియోగదారులందరికీ అందుబాటులో సేవలు అందిస్తుండటంతో ఈ విజయాన్ని సొంతం చేసుకోగలిగామన్నారు.

మియర్స్క్ లైన్‌కు భాగస్వామిగా నేపాల్



ముంబై: ప్రముఖ కంటైనరైజ్డ్ డివిజన్ మియర్స్క్ గ్రూపునకు చెందిన మియర్స్క్ లైన్ తాజాగా నేపాల్‌లోని ఖాట్మాండూలో వాణిజ్య సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా నేపాల్‌లో తన వ్యాపార విస్తరణను సాగించనున్నట్లు ప్రకటించింది. గడచిన 5 సంవత్సరాల్లో మియర్స్క్ నేపాల్‌లో రెండింతల దిగుమతుల వాణిజ్యాన్ని సాధించింది. మియర్స్క్ తొలిసారిగా విశాఖపట్నం నుంచి నేపాల్‌కు కంటైనర్ షిప్‌మెంట్‌ను నిర్వహించింది. ఈ నూతన సేవా విభాగానికి కాట్మాండూ ఎక్స్‌ప్రెస్ అని నామకరణం చేసింది. ఈ సందర్భంగా మియర్స్క్ లైన్ ఎండీ స్టీవ్ ఫెడరల్ మాట్లాడుతూ నేపాల్ మార్కెట్‌లో అమోఘ విజయం సాధించిన నేపథ్యంలో ఇక్కడ మరింతగా వ్యాపారాన్ని విస్తరించాలనుకుంటున్నామని తెలిపారు.

డ్రీమ్ లాబో 5000ను ఇన్‌స్టలేష్ చేసిన కనాన్



విజయవాడ: దేశంలో అగ్రగామి డిజిటల్ ఇమేజింగ్ సంస్థగా పేరొందిన కనాన్ ఇండియా తాజాగా తన డ్రీమ్ లాబో 5000 ఆరవ ఇన్‌స్టలేషన్‌ను విజయవంతంగా పూర్తిచేసింది. ప్రొఫిషినల్ ప్రింటింగ్ పోర్టుఫోలియోలో ప్రతిష్టాత్మక ఉత్పత్తిగా దీనిని విజయవాడలోని ఆకృతి ప్రింటర్స్ వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కనాన్ ఇండియా ప్రెసిడెంట్ అండ్ సీఈవో కటుటక కొబయాషీ మాట్లాడుతూ దేశంలో అత్యంత డ్రీమ్ లాబో 5000 అనేది విప్లవాత్మక పరిష్కారంగా ప్రింటింగ్ విభాగంలో నిలుస్తుందన్నారు. దీనిని దేశవ్యాప్తంగా విస్తరించేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, దేవినేని అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

పీజీలో ప్రవేశాలకు అజీం వర్శిటీ ఆహ్వానం

ముంబై: ప్రముఖ అజీం ప్రేమ్ జీ విశ్వవిద్యాలయం రెండుసంవత్సరాల కాల వ్యవధి, ఒక సంవత్సరం కాల వ్యవధి కలిగిన కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తులను అహ్వానిస్తోంది. భారతదేశంలో విద్య మరియు సామాజిక అంశాలలో అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా సమర్థవంతమైన, అంకితభావం కలిగిన అధినాయకులను తయారుచేయడమే ఈ కోర్సుల ఉద్దేశం. అజీం ప్రేమ్ జీ విశ్వవిద్యాలయం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ యస్ గిరిధర్ మాట్లాడుతూ మా విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రులైన చాలా మంది విద్యార్థులు విద్య, సామాజిక అభివృద్ధి రంగాలను తమ ఉద్యోగాలకోసం ఎంచుకుంటున్నారన్నారు. ప్రవేశ పరీక్ష మరియు ఇంటర్వ్యూ ఆధారంగా విద్యార్థుల ఎంపిక జరుగుతుంది. దరఖాస్తులను సమర్పించడానికి చివరి తేదీ జనవరి 26 అని తెలిపారు.

ఈ-సిగరెట్లు హానికరం కాదు

హైదరాబాద్: అంతర్జాతీయంగా ఎంతో ప్రచారం పొందిన ఈ సిగరెట్లు ప్రజారోగ్యంపై ఏ మేరకు ప్రభావం చూపిస్తాయన్నదానిపై ఇటీవల అధ్యయనం జరిగింది. దీని ప్రకారం ఈ సిగరెట్ల వినియోగం వలన సానుకూల ప్రభావమే ఉంటుందని వెల్లడైంది. న్యూజిలాండ్‌లోని అక్లాండ్ యూనివర్శిటీ చేపట్టిన ఈ అధ్యయనంలో పలు విషయాలు వెల్లడయ్యాయి. ఈ సిగరెట్ల వినియోగా సాధారణమైపోయిందని మామూలు సిగరెట్లతో పోలిస్తే ఇవి అంతహానికరం కాదని ఈ అధ్యయనంలో తేలింది. పొగాకు ఉత్పత్తులకు ప్రత్యామ్నాయంగా ఈ సిగరెట్లు వినియోగించడం మేలని సూచించింది. నికోటిన్‌తో కూడిన ఉత్పత్తుల కన్నా ఈ సిగరెట్లు ఉత్తమమని పేర్కొంది. అలాగే దీనివలన అనారోగ్య ముప్పు స్వల్పమోతాదులోనే ఉంటుందని తెలిపింది. ఒక్క అక్లాండ్ యూనివర్శిటీనే కాదు వివిధ దేశాల్లో సాగిన అధ్యయనాల్లో కూడా ఈ సిగరెట్లు అంత హానికరం కాదని తేలింది.

నిధులు సేకరించిన ఫిన్‌టెక్ 'ఎర్లీ సాలరీ'



పుణె: సాలరీ అడ్వాన్స్‌లు, ఇన్‌స్టంట్ క్యాష్ లోన్లు అందించే ఫిన్‌టెక్ స్టార్టప్ అయిన ఎర్లీ సాలరీ తాజాగా తన వందకోట్ల సిరీస్ బీ ఫండింగ్‌ను ప్రకటించింది. ఈ సందర్భంగా ఎయిట్ రోడ్స్ ఇండియా ఈ ఫండింగ్‌కు నేతృత్వం వహించింది. అలాగే ప్రస్తుత ఇన్వెస్టర్లయిన ఐడీజీ వెంచర్స్ ఇండియా, దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్, సీడ్ ఇన్వెస్టర్ అశోక్ అగర్వాల్ ఈ రౌండ్‌లో పాల్గొన్నారు. సంస్థాగత అభివృద్ధి ప్రణాళికలను వేగవంతం చేసుకునేందుకు 2018 చివరినాటికి నెలకు లక్ష రుణాలను అందిచేందు సంస్థ ఈ రుణాలను వినియోగించనుంది. తాజాగా సంస్థ మొబైల్ యాప్ ద్వారా రియల్‌టైం సేవలను అందించే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా ఎర్లీ సాలరీ సహ వ్యవస్థాపకుడు అక్షయ్ మెహ్రత్రా మాట్లాడుతూ మా ప్రయాణంలో ఎయిట్ రోడ్స్ వెంచర్స్ భాగస్వామ్యం ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు.

ఫియోర్ కలెక్షన్ ప్రవేశపెట్టిన ఫరెవర్‌మార్క్



ముంబై: ప్రముఖ డీ బీర్స్ గ్రూప్‌నకు చెందిన ఫరెవర్‌మార్క్ సంస్థ సర్టిఫైడ్ డైమండ్ జ్యూయలరీగా పేరొందింది. తాజాగా ఫరెవర్ మార్క్, జోయలుక్కాస్ సంస్థలు ఫియోర్ కలెక్షన్స్‌ను మార్కెట్‌లోకి ప్రవేశపెట్టాయి. వీటిలో మొత్తం 20 డిజైన్లు ఉండగా, వాటిలో బ్రేస్‌లెట్స్, పెండెంట్స్, ఇయర్‌రింగ్స్, రింగ్స్ మొదలైనవి ఉన్నాయి. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా వీటిని రూపొందించినట్లు సంస్థ తెలిపింది. ఈ సందర్భంగా ఫరెవర్‌మార్క్ న్యూ ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ హెడ్ ఫెడెరికా ఇంపెరియలి మాట్లాడుతూ ఫియోరీ కలెక్షన్స్ ఆభరణ ప్రియులను అమితంగా ఆకట్టుకుంటాయన్నారు.

ఎన్యూ అల్టిమేట్‌ను ఆవిష్కరించిన ఎవాన్



న్యూఢిల్లీ: ప్రముఖ సౌందర్య ఉత్పత్తుల సంస్థ ఎవాన్ తాజాగా ఎన్యూను మార్కెట్‌లోకి ప్రవేశపెట్టింది. ఈ నూతన ఉత్పత్తి కంప్లీట్ ఏజింగ్ సొల్యూషన్ అని సంస్థ తెలిపింది. ఇది చర్మకాంతిని మరింత మెరుగుపరుస్తుందని సంస్థ పేర్కొంది. అలాగే చర్మంపై మచ్చలను, వలయాలను తొలగించడంతోపాటు, చర్మంలోని తడిని మెరుగుపరుస్తుందని తద్వారా చర్మం మరింత ఆరోగ్యవంతంగా మెరిసిపోతుందని పేర్కొంది. యూత్‌ఫుల్ ఫేస్‌ను అందిస్తుందని తెలిపింది. కాగా ఎన్యూ అల్టిమేట్ క్లీంజర్ 125 గ్రాముల ధర రూ. 999 అని, ఎన్యూ డే క్రీమ్ 50 గ్రాముల ధర రూ. 2,500 అని వెల్లడించింది. కాగా ఎవాన్ సంస్థ 130 సంవత్సరాలుగా సౌందర్య ఉత్పత్తులను రూపొందిస్తోంది. అలాగే ఏడాదికి 6 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని గడిస్తోంది.

స్మార్ట్‌ట్రాన్ బోర్డు సభ్యునిగా అనిర్బాన్ లాహిరి



హైదరాబాద్:ప్రముఖ ఐటీ కంపెనీ స్మార్‌ట్రాన్ సంస్థాగత బోర్డులో ప్రముఖ ఇండియన్ గోల్ఫర్ అనిర్బాన్ లాహిరికి సభ్యత్వం కల్పించినట్టు ప్రకటించింది. ఈ భాగస్వామ్యంలో భాగంగా స్మార్‌ట్రాన్ అతనితో 5 సంవత్సరాల ఒప్పందం కుదుర్చుకుంది. దీని ప్రకారం స్మార్‌ట్రాన్ సౌజన్యంతో జరిగే అన్ని టోర్నమెంట్లకు భారత్ తరపున అనిర్బాన్ లాహిరి మద్దతుగా నిలవనున్నారు. స్మార్‌ట్రాన్‌కు గతంలో ప్రముఖ క్రికెటర్ సచిన్ టెండుల్కర్ ప్రచారకర్తగా వ్యవహరించారు. కాగా తాజా భాగస్వామ్యంతో సంస్థ భారత్ సాధించే విజయాలను ప్రపంచానికి తెలియజేసేందుకు కృషి చేయనుంది. పీజీఏ ఛాంపియన్‌షిప్‌ను దక్కించుకున్న లాహిరి తొలిసారిగా దేశం తరపున ప్రెసిడెంట్ కప్‌లో ఆడనున్నారు. అలాగే అనిర్బన్ ప్రపంచంలోనే టాప్ గోల్ఫర్‌గా పేరొందారు.

అంతర్జాతీయ మార్కెట్లో తగ్గిన బంగారం ధరలు



న్యూఢిల్లీ: బంగారం ధరలు అంతర్జాతీయ మార్కెట్లో లాభాల స్వీకరణ కారణంగా తగ్గాయి. రెండు రోజుల క్రితమే బంగారం మూడున్నర నెలల గరిష్ట స్థాయులను చేరిన విషయం తెలిసిందే. దీంతో ఈ స్థాయిలో లాభాల స్వీకరణ చోటు చేసుకోవడంతో ఈ రోజు స్పాట్ బంగారం ఔన్స్ 1,308 డాలర్ల స్థాయిలో ట్రేడవుతోంది. అమెరికా గోల్డ్ ఫ్యూచర్స్ 1,310 డాలర్ల వద్ద ఉంది. గత డిసెంబర్ నెలలో ఐదు నెలల కనిష్ట స్థాయికి పడిపోయిన తర్వాత బంగారం ధర అక్కడి నుంచి 85 డాలర్ల మేర లాభపడింది. ఔన్స్ బంగారం 31 గ్రాములకు సమానం.

ఎన్నారైలకు నిద్రలేని రాత్రులు

● ఎన్నారైలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న ట్రంప్ ● 15 లక్షల మంది తిరిగిరాక తప్పదా? ● దడ పుట్టిస్తున్న 'బై అమెరికన్ - హైర్ అమెరికన్' ● కొత్త నిబంధనలు వాస్తవరూపం దాలిస్తే ప్రకంపనలే ● 15 లక్షల మంది ఎన్నారైలు తిరిగిరావాల్సిందే



న్యూఢిల్లీ: అమెరికాలో ఉన్న 15 లక్షల మంది భారతీయులు ఉన్నపళంగా స్వదేశానికి తిరిగిరాక తప్పదా? పీడకలలాంటి ఈ ఊహ నిజమయ్యే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. దీనికంతటికీ ట్రంప్ సర్కారు తీసుకున్న ఓ కీలక నిర్ణయమే కారణం. విదేశీయుల హెచ్1బీ వీసాలు ఆటోమేటిక్ గా రెన్యువల్ అయ్యే విధానాన్ని రద్దు చేయాలన్న ప్రతిపాదనను అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ చాలా సీరియస్ గా పరిశీలిస్తోంది. ఈ ప్రతిపాదన ప్రకారం ఆరేళ్లకు మించి హెచ్1బీ వీసా పొడిగింవు ఉండదు. ఈ వార్త ఎన్నారైల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది.

హెచ్1బీ వీసా లాటరీలో అదృష్టం వరించక, గ్రీన్ కార్డు రాక... కనీసం 7.5 లక్షల మంది ఎన్నారైలు అమెరికాను విడిచిపెట్టాల్సి ఉంటుంది. వీరితో పాటు వారి కుటుంబసభ్యులు దాదావు 8 లక్షల మంది కూడా ఇండియాకు రావాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో, దశలవారీగా దాదావు 15 లక్షల మంది ఎన్నారైలు అమెరికాలో ఉన్నత జీవితానికి ముగింవు పలకాల్సి ఉంటుంది. అమెరికా చరిత్రలో ఇంత భారీ స్థాయిలో భారతీయులను ఇంటికి పంపడం ఇదే తొలిసారి అవుతుందని ఇమిగ్రేషన్ అధికారి ఒకరు చెప్పారు. మరోవైవు మాతృ ఎదేశానికి తిరిగి రావడానికి తెలుగువారు సిద్ధమవుతున్నట్టు సమాచారం. ఒక అంచనా ప్రకారం అమెరికాలో ఉన్న దాదావు 10 లక్షల మంది వీసా హోల్డర్లు గ్రీన్ కార్డు కోసం ఎదురు చూస్తున్నారు. అయితే, తాజా ప్రతిపాదనలపై యూఎస్ ఇమిగ్రేషన్ విభాగం నోరు మెదపట్లేదు. ట్రంప్ సర్కారు జారీ చేసిన 'బై అమెరికన్ – హైర్ అమెరికన్' ఆదేశాలను అమలు చేయడానికి తగిన మార్గాలను అన్వేషిస్తున్నామని మీడియా సలహాదారు జొనాథన్ వితింగ్టన్ తెలిపారు. అనేక అంశాలను పరిశీలిస్తున్నామని... ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని ఆయన చెప్పారు. మరోవైవు ట్రంప్ సర్కారుతో చర్చలు జరిపి, తమ ఆందోళనను తెలియబరచాలని ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీలు నిర్ణయించినట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

ఏపీ మంత్రి దేవినేనికి హరీశ్‌రావు ఫోన్

తుంగభద్ర ఆయకట్టుకు త్వరలో నీటి విడుదల

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి : రాజోలి బండ డెవర్షన్ స్కీం ఆయకట్టు రైతులకు సాగు నీరు విడుదల కానుంది. ఈ మేరకు తెలంగాణ సాగునీటి పారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు ఆంధ్ర ప్రదేశ్ సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉమామహేశ్వరరావుతో ఫోన్‌లో చర్చలు జరిపారు. ఆ తర్వాత తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జోషి, ఆంధ్రప్రదేశ్ సాగునీటి పారుదల కార్యదర్శి శశిభూషణ్‌రావుతో మాట్లాడారు. నీటి విడుదలపై ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం తుంగభద్ర బోర్డుకు కావలసిన జల ప్రతిపాదనలతో కూడిన ఇండెంట్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ ఇంకా ఇవ్వాల్సి ఉంది. ఉమ్మడిగా ఇండెంట్ ఇస్తే ఇటు ఆర్డీఎస్‌కు, అటు సుంకేసులకు నీరు చేరుతుంది. తుంగభద్ర నుంచి ఏపీకి 5.2 టీఎంసీలు, తెలంగాణకు 3.5 టీఎంసీల నీటివాటా రావాల్సి ఉంది. ఆయకట్టుకు నీటిని విడుదల చేయాలని చాలా రోజులుగా ఆర్డీఎస్ పరిధిలోని రైతులు కోరుతున్నారు. ఇరురాష్ట్రాల సాగునీటి పారుదలశాఖ మంత్రులు ఫోన్‌లో చర్చలు జరిపిన తర్వాత ఉమ్మడి ఇండెంట్ పంపించడానికి ఏపీ ప్రభుత్వం అంగీ కారాన్ని తెలిపింది. దీంతో ఒకటి రెండు రోజుల్లో తుంగభద్ర నుంచి ఆర్డీఎస్ ఆయకట్టుకు సాగునీరు విడుదల కానుంది.




రాజ్యసభలో పంతం నెగ్గించుకున్న కాంగ్రెస్

- బీజేపీకి రాజ్యసభలో మైనారిటీ
- ట్రిపుల్ తలాక్‌ను వ్యతిరేకిస్తున్న ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు
- ప్రస్తుత రూపంలో వద్దంటున్న అన్నా డీఎంకే, తెలుగు దేశం
- పార్లమెంటరీ కమిటీకి వెళ్లనున్న కీలక బిల్లు



న్యూఢిల్లీ : లోక్ సభలో తనకు ఉన్న ప్రజా ప్రతినిధుల బలంతో ట్రిపుల్ తలాక్ బిల్లును ఆమోదింపజేసుకున్న బీజేపీకి రాజ్యసభలో మాత్రం చుక్కెదురైంది. రాజ్యసభలో ప్రతిపక్షాల బలం ఎక్కువగా ఉండడంతో, వారు కోరినట్టుగానే ఈ బిల్లును పార్లమెంట్ కమిటీకి పంపించాలని ప్రభుత్వం నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. దీంతో పార్లమెంట్ తదుపరి సెషన్ వరకూ ఈ బిల్లును అటకెక్కించినట్టేనని భావించవచ్చు. తదుపరి పార్లమెంట్ సమావేశాలంటే, బడ్జెట్‌పై సాగుతాయన్న సంగతి తెలిసిందే. బడ్జెట్ సమావేశాల్లో ఇటువంటి దీర్ఘకాలిక పెండింగ్ బిల్లులను తెరపైకి తెచ్చే అవకాశాలు లేకపోవడంతో, జూన్ లేదా జూలైలో జరిగే వేసవి కాల సమావేశాల వరకూ బిల్లు పార్లమెంటరీ కమిటీ టేబుల్‌పైనే ఉండనుందని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఎవరైనా ముస్లిం వ్యక్తి, తన భార్యకు మూడు సార్లు తలాక్ చెప్పడం ద్వారా విడాకులు ఇస్తే, అతనికి మూడేళ్ల జైలు శిక్ష విధించాలని చట్టంలో ఉన్న నిబంధనను కాంగ్రెస్ తదితర ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. ఇక శుక్రవారంతో పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ముగియనుండగా, గురువారం ట్రిపుల్ తలాక్ బిల్లును ఎలాగైనా ఆమోదింపజేసుకోవాలని భావించిన బీజేపీకి, ఎన్డీయే కూటమిలోని ఏఐఏడీఎంకే, బిజూ జనతా దళ్, తెలుగు దేశం వంటి పార్టీల నుంచి కూడా అడ్డంకులు ఎదురైన నేపథ్యంలోనే మోడీ సర్కార్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ఈ బిల్లుపై ఎలాగైనా చర్చ జరిపి కాంగ్రెస్ ద్వంద్వ వైఖరిని బయట పెట్టాలని బీజేపీ నేతలు భావించినప్పటికీ, ముంబయిలో దళితులు, మరాఠాల మధ్య జరుగుతున్న అల్లర్లు సభకు అడ్డంకిగా నిలిచాయి. దీంతో శుక్రవారంలోగా బిల్లు ఆమోదం పొందదన్న ఉద్దేశంతోనే పార్లమెంటరీ కమిటీకి బిల్లును పంపాలని మోడీ భావించినట్టు బీజేపీ వర్గాలు వెల్లడించాయి.

కాంగ్రెస్ కృషి వల్లే రాష్ట్రంలో విద్యుత్ వెలుగు, జిలుగులు

- కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రాజెక్టుల ప్రారంభం
- కేసీఆర్‌దంతా ప్రచార ఆర్భాటమేనంటున్న ఉత్తమ్
- నిరంతర కరెంట్‌తో భూస్వాములకే లాభమన్న కోమటిరెడ్డి
- నీళ్లు లేకుండా కరెంట్‌ను ఏం చేసుకోవాలన్న కోదండరెడ్డి
- వ్యవసాయాన్ని సుసంపన్న చేసేందుకేనంటున్న టీఆర్ఎస్ నేతలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో విద్యుత్ వెలుగు, జిలుగులు కాంగ్రెస్ కృషి ఫలితమేనని ఆపార్టీ నేతలంటున్నారు. పదేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన విద్యుత్తు ప్రాజెక్టులు చివరి దశకు తీసుకొస్తే, సీఎం కేసీఆర్ సీటులో కూర్చుని స్విచ్ ఆన్ చేస్తున్నారన్నారని ఎద్దేవా చేస్తున్నారు. గత మూడేన్నర టీఆర్ఎస్ పాలనలో కొత్తగా ఒక్క యూనిట్ విద్యుత్తు ఉత్పత్తి అయినా జరిగిందా అంటూ టీ–పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, షబ్బీర్‌అలీలు ప్రశ్నిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా జైపూర్‌లో 1200 మెగావాట్లు, భూపాలపల్లిలో 600 మెగావాట్లు, పులిచింతలలో 90 మెగావాట్ల ప్రాజెక్టులు తమ హయాంలోనే చివరి దశకు చేరాయని, ఇప్పుడు విద్యుత్పుత్తి ప్రారంభం కావడం వల్లే నిరంతర విద్యుత్ సరఫరా సాధ్యపడుతోందన్నారు. వ్యవసాయ రంగానికి నిరంతర విద్యుత్ అవసరం లేదని కాంగ్రెస్‌నేతలంటున్నారు. కేవలం తొమ్మిది గంటలపాటు పగటిపూట నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తే చాలంటు న్నారు. నిరంతర విద్యుత్తు వల్ల భూస్వాములకే మేలు జరుగుతుందని, చిన్న రైతులకు ఎలాంటి ప్రయోజనం ఉండదని సీఎల్పీ ఉపనేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఐదు గంటలు కరెంట్ ఇచ్చేందుకే ఇబ్బందిగా ఉందని విద్యుత్తు అధికారులు చెబుతుంటే, సీఎం కేసీఆర్ మాత్రం నిరంతర విద్యుత్ సరఫరా చేస్తామంటూ గొప్పలు పోతున్నారని ధ్వజమెత్తారు. 24గంటల విద్యుత్‌తో భూగర్భ జలాలు అడుగంటి పోతుందని గతంలోనే కేసీఆర్, భారీ నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లామని కోమటిరెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో 90౦ భూగర్భ జలాలు అడుగంటిపోయిన పరిస్థితుల్లో నిరంతర కరెంట్‌ను ఏం చేసుకోవాలని టీపీసీసీ కిసాన్ సెల్ ఛైర్మన్ కోదండరెడ్డి ప్రశ్నిస్తున్నారు. నిరంతర విద్యుత్తు ఇవ్వడం కన్నా రాష్ట్రంలో భూగర్భ జలాలు పెంచేందుకు కృషి చేయాలన్నారు. 24 గంటల కరెంట్‌తో రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదని సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి అన్నారు. 24గంటల కరెంటు ఇస్తామంటున్నారు సరేనని, మరి పంటలకు గిట్టుబాటు ధర ఏదంటూ టీపీసీసీ అధికార ప్రతినిధి గండ్ర వెంకటరమణారెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్‌నేతలు చేస్తున్న వాదనల్ని టీఆర్ఎస్ నేతలు తిప్పికొడు తున్నారు. వ్యవసాయరంగానికి 24 గంటల ఉచిత కరెంట్ ఇవ్వడాన్ని కాంగ్రెస్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడు తున్నారు. గతంలో కరెంట్ కోతలతో పంటలు ఎండిపోయి రైతాంగందిక్కు తోచని స్థితిలో ఏమి చేయాలో పాలుపోక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. 24 గంటల ఉచిత కరెంట్ ద్వారా వ్యవసాయాన్ని సుసంపన్నం చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ భావిస్తుంటే, కాంగ్రెస్‌నేతలు నిరంతర కరెంట్ ఎందుకునీ ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేస్తున్నారు.

కలెక్టర్,ఎస్పీ సమక్షంలో చెన్నై సిమ్స్–శ్రీ సిటీ మధ్య అవగాహనా ఒప్పందం

డెంగీ జ్వరాలకు మెరుగైన చికిత్స అందించండి

చిత్తూరు, సూర్య ప్రతినిధి : శ్రీ.సిటీ చుట్టుపక్కల ఉన్న వరదయ్య పాలెం, చిన్న పాండూరు, పెద్ద పాండూరు, సత్యవేడు తదితరుల ప్రాంతాల్లో స్థానిక ప్రజలు ఎక్కువగా డెంగీ జ్వరాల బారిన పడి సత్వర, మెరుగైన వైద్య చికిత్సలు అందక విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని అందువల్ల స్థానిక డెంగీ కేసులకు, ఆక్సిడెంట్ కేసులకు శ్రీ సిటీ లో కొత్తగా చెన్నై ఎస్ఆర్ఎం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (సిమ్స్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ట్రామా కేర్ సెంటర్, ఆస్పత్రి లో మెరుగైన వైద్య పరీక్షలు, సేవలు, చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ పిఎస్ ప్రద్యుమ్న సూచించారు. ఈ నెల 9 న 260 ఎకరాల విస్తీర్ణంలో రూ.1200 ల కోట్ల పెట్టుబడితో 600 ల మందికి ప్రత్యక్ష, మరో 600 ల మందికి పరోక్ష ఉపాధిని కల్పించే దేశంలో అతి పెద్ద అపోలో టైర్ల ఫ్యాక్టరీ శంఖుస్థాపన, భూమి పూజకు వస్తున్న ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించే నిమిత్తం బుధవారం మధ్యాహ్నం శ్రీ సిటీ సమీపంలో వరదయ్యపాలెం మండలం చిన్న పాండూరు కు వచ్చిన జిల్లా కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న, ఎస్పీ రాజశేఖర్ బాబు లు ఏర్పాట్ల పరిశీలన అనంతరం శ్రీ సిటీ కి వెళ్లి ఎండి రవీంద్రసన్నారెడ్డి తో వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న, ఎస్పీ రాజశేఖర్ బాబుల సమక్షంలో చెన్నై సిమ్స్–శ్రీ సిటీ మధ్య శ్రీ సిటీలో ట్రామా కేర్ మరియు ఆపరేషన్ థియేటర్ సదుపాయంతో పూర్తిస్థాయి ఆస్పత్రి నిర్వహణకు సిమ్స్ వైస్ ప్రెసిడెంట్ రాజు శివస్వామి, శ్రీ సిటీ ఎండి రవీంద్రసన్నా రెడ్డి లు అవగాహనా ఒప్పంద లేఖలపై సంతకాలు చేసి ఒప్పంద పత్రాలను పరస్పరం ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి, ట్రామా కేర్ వివరాలను కలెక్టర్ అడుగగా శ్రీ సిటీలో రోజురోజుకూ కంపెనీలు, ఉద్యోగుల సంఖ్య పెరుగుతోందని, ప్రస్తుతం ఉన్న చిన్న మెడికల్ సెంటర్ సరిపోవడం లేదని , మెరుగైన ఆస్పత్రి సేవలు కావాలంటే తిరుపతి, నెల్లూరు, చెన్నైకు వెళ్లాల్సి ఉందని అలాగే తిరుపతి– నాయుడుపేట, తడ–సూళ్లూరు పేట రోడ్లలో యాక్సిడెంట్ లు కూడా ఎక్కువని అందువల్ల శ్రీ సిటీ లో పూర్తి స్థాయి ఆస్పత్రి, ట్రామా కేర్ సెంటర్ నెలకొల్పాలని సంకల్పించగా చెన్నై ఎస్ఆర్ఎం మెడికల్ సైన్సెస్ (సిమ్స్) వారు ముందుకు వచ్చి శ్రీసిటీ తో అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నామని రవీంద్ర సన్నారెడ్డి కలెక్టర్ కు వివరించారు. శ్రీ సిటీలో సిమ్స్ ఆధ్వర్యంలో పూర్తి స్థాయి ఆస్పత్రి, ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు అభినందనీయమని అయితే శ్రీ సిటీ చుట్టుపక్కల గ్రామాలలో ఓపెన్ వెల్స్ వల్ల డెంగీ కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయని, సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందక ప్రాణాలు కోల్పోతున్నారని అటువంటి స్థానిక నిరుపేద ప్రజలకు, యాక్సిడెంట్ కేసులకు శ్రీ సిటీ ఆస్పత్రిలో ట్రామా కేర్ సెంటర్‌లో సకాలంలో మెరుగైన వైద్య పరీక్షలు, చికిత్స అందించి ప్రాణాలు కాపాడాలని కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న విజ్ఞప్తి చేయగా అందుకు సిమ్స్ వైస్ ప్రెసిడెంట్, శ్రీ సిటీ ఎండిలు అంగీకరించారు. ఈ సమావేశంలో సిమ్స్, శ్రీ సిటీ అధికారులు, పరిశ్రమల శాఖ జీఎం అనిల్ కుమార్ రెడ్డి, ఏపీఐఐసి జోనల్ మేనేజర్ ఎల్.రామ్ తదితరులు పాల్గొన్నారు

మొదటి పేజీ తరువాయి

పేదరిక నిర్మూలన



వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత చాలా అవసరమని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేశారని, గ్రామీణ ప్రాంతాల్లో మరు గుదొడ్లు నిర్మించుకుంటే రూ.15వేలు ఇస్తున్నామన్నారు. మరుగుదొడ్లపై ప్రజల్లో అవగాహన పెరిగిందని, మార్చి 31లోగా ప్రతీ ఇంటికి మరుగుదొడ్డి ఉండాలన్నారు. పలు చోట్ల చెంబు శవయాత్ర పేరిట కార్యక్రమాలు నిర్వహి స్తున్నారని, అది చాలా సంతోషమన్నారు. ఆరుజిల్లాల్లో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయిందని, మరో ఏడు జిల్లాల్లో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తికావాల్సి ఉందన్నారు. వారమంతా మనకోసం పనిచేసుకుందాం కానీ, శనివారం మాత్రం పరిసరాల పరిశుభ్రతకోసం పనిచేయాలని చంద్రబాబునాయుడు అన్నారు.

మరుగుదొడ్లు కట్టకుంటే మౌన దీక్ష చేస్తా

శ్రీకాకుళం జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా ఇచ్ఛా పురంలో చంద్రబాబు రోడ్‌షో నిర్వహించారు. రోడ్ షోకు టీడీపీ శ్రేణుల భారీగా హాజరైయ్యారు. గవర్నమెంట్ కాలేజీ గ్రౌండ్‌లో జన్మభూమి సభను ఏర్పాటు చేశారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సీఎం పరిశీలిం చారు. జన్మభూమి సభలో చంద్రబాబు ప్రసంగించారు. జన్మభూమి–మా ఊరు స్ఫూర్తిదాయక కార్యక్రమం అని చెప్పారు. జన్మభూమి రుణం తీర్చుకోవటానికే ఈ కార్యక్రమం తలపట్టామని తెలిపారు. 16వేల గ్రామాల్లో జన్మభూమి కార్య క్రమం జరుగుతోందన్నారు. 35 కుటుంబాలకు ఒక డ్వాక్రా మహిళను ఇన్ చార్జ్‌గా పెట్టామని చెప్పారు. పేదరిక నిర్మూలన నా ఆశయం, సమాజంలో అస మానతలు పోవాలన్నారు. రాష్ట్ర విభజన వల్ల అనేక కష్టాలు పడ్డాం. ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. విభజన కష్టాల నుంచి అవకాశాలను వెతుక్కున్నాం. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెరగాలని, గ్రామాలు ఐకమత్యంగా ఉండాలి. అభివృద్ధి కోసం ప్రజలు కలిసికట్టుగా పనిచేయాలి. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. స్వచ్ఛతలో సింగపూర్ ఆదర్శంగా తీసుకోవాలి అని సీఎం వ్యాఖ్యానించారు. మరుగుదొడ్లపై ప్రజల్లో అవగాహన పెరిగిందని సీఎం చెప్పారు. గతంలో బహిరంగ మల విసర్జనతో అవమానాలు ఎదుర్కొన్నారని, నా ఆడబిడ్డలను కష్టాల నుంచి విముక్తి కల్పించేందుకు వ్యక్తిగత మరుగుదొడ్లు కట్టిస్తున్నామన్నారు. పట్టణ ప్రాంతాల్లో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయిందని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మరుగుదొడ్లు నిర్మించుకుంటే రూ.15వేలు ఇస్తున్నామని, సెల్‌ఫోన్లపై ఉన్న ప్రేమ మరుగుదొడ్ల నిర్మాణంపై లేదన్నారు. చంద్రన్న బాట కింద పెద్ద ఎత్తున రోడ్లను నిర్మిస్తున్నామని సీఎం వ్యాఖ్యానించారు. విద్యుత్ సమస్యలను అధిగమించి నాణ్యమైన కరెంట్ ఇస్తున్నామని, వీధి దీపాలన్నీ ఎల్ఈడీలుగా మారుస్తున్నామన్నారు. భవిష్యత్‌లో కరెంట్ చార్జీలు పెంచబోమని, విభజన తర్వాత తీసుకున్న చర్యల కారణంగా ఏపీలో మిగులు విద్యుత్ సాధించగలిగామన్నారు. మహిళల కష్టాలు చూసి గ్యాస్ సిలెండర్లు ఇచ్చామని, కాంగ్రెస్ హయాంలో దీపాన్ని ఆర్పేశారని విమర్శించారు. ఇంటర్నెట్‌తో ఇల్లే విజ్ఞాన ఖనిగా మారుతోందని చంద్రబాబు వివరించారు. ఫైబర్ గ్రిడ్ ద్వారా మహిళలకు విజ్ఞానం పెరుగుతుందని, గర్భిణిలను గౌరవంగా ఇంటికి పంపించేందుకు తల్లి, బిడ్డ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించామన్నారు. ఇంటి పెద్ద చనిపోతే కుటుంబం అనాథ కాకూడదనే చంద్రన్న బీమా పథకాన్ని ప్రవేశపెట్టామన్నారు. గ్రామ పంచాయతీల్లో కూరగాయలు పండించే క్షేత్రాలు ఏర్పాటు చేశామని, ఆ కూరగాయలను గ్రామాల్లోని పిల్లలకు ఆహారంగా వినియోగిస్తామని ఆయన చెప్పారు. మార్చి 31తేదీ లోపు అందరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. మరుగుదొడ్లు కట్టకపోతే మీ ఇంటికొచ్చి కూర్చుని మౌన దీక్ష చేస్తానన్నారు.

పులివెందులలో ఎంపీ గలాటా సృష్టించాడు...

చెంబు శవ యాత్రలు విస్తృతం చేయాలని, గ్రామాల్లో ఉదయం చెంబు తీసుకెళ్లేవారు కనపడొద్దు సీఎం చంద్రబాబు అన్నారు. గవర్నమెంట్ కాలేజీ గ్రౌండ్‌లో జన్మభూమి సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత లేకపోతే చాలా సమస్యలు వస్తాయని, మరుగుదొడ్లను స్టోర్‌రూమ్‌లుగా వాడవద్దని, బతికినంత కాలం ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలన్నదే తన ఉద్దేశమన్నారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమపాళ్లలో అందిస్తున్నామని, ప్రజలకు ఏ సమస్య వున్నా 1100కు ఫోన్ చేయాలన్నారు. రాజకీయాలకు కొంతమంది జన్మభూమిని వేదిక చేయాలనుకుంటున్నారని, పులివెందులలో ఎంపీ గలాటా సృష్టించాలని ప్రయత్నించారని, పబ్లిసిటీ కోసం జన్మభూమి సభల్లో గొడవలు సృష్టిస్తున్నారు చంద్రబాబు అన్నారు. వంశధార ప్రాజెక్ట్ త్వరలో పూర్తి కాబోతోందన్నారు. వంశధార నిర్వాసిత గ్రామాల రైతులు సహకరించారని, వంశధార పూర్తయితే ఇచ్ఛాపురం వరకు నీరిస్తామని సీఎం తెలిపారు. వంశధార– నాగావళి నదుల అనుసంధానానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. తోటపల్లి ప్రాజెక్ట్‌ను పూర్తిచేసిన ఘనత తనదేనని చంద్రబాబు అన్నారు. సిక్కోలు జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉద్దానం కిడ్నీ సమస్యకు పరిష్కార మార్గాలను అన్వేషిస్తున్నామని ఆయన చెప్పారు. ఉద్దానం గ్రామాలకు వంశధార నుంచి తాగునీరు అందిస్తామన్నారు.

కుప్పం నుంచే తొలి గెలుపు

బీసీలకు మేలు జరుగుతుందన్నారు. వైసీపీ గెలుపు కుప్పం నుంచే మొదలు కావాలని, కుప్పం తమ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపిస్తే కేబినెట్‌లో కూర్చోబెట్టి చంద్రబాబు కంటే మెరుగ్గా అభివృద్ధి చేస్తామని జగన్ హామీ ఇచ్చారు. వైసీపీ నవరత్నాలు పేదల జీవితాల్లో వెలుగు నింపుతాయన్నారు. పాదయాత్ర అనంతరం సెప్టెంబర్‌లో బస్సుయాత్ర మొదలు అవుతుందని, ఆ సందర్భంగా కుప్పం వచ్చి ప్రతి మండలంలోనూ పర్యటిస్తానని ఆయన తెలిపారు. ప్రజా సంకల్పయాత్రకు పెరుగుతున్న ఆదరణ చూసి సర్కార్‌లో అలజడి మొదలైంది.

చంద్రబాబు సొంత జిల్లాలో వైఎస్సా కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రజా సంకల్పయాత్రలో విశేష ఆదరణ పెరుగుతుండటంతో ప్రభుత్వం నిఘా వ్యవస్థను పటిష్టం చేసింది. డ్రోన్ కెమెరాలను, బాడీ కెమెరాలను పెట్టి ప్రతీ అడుగును చిత్రీకరించేందుకు నిఘా ఏర్పాటు చేశారు. పాదయాత్రకు సంబంధించి ఎవరెవరు వైఎస్ జగన్‌ను కలుస్తున్నారనే విషయాలను తెలుసుకుంటున్నారు.





కోడిపందేలు జరగకూడదు : హైకోర్టు



హైదరాబాద్,మేజర్‌న్యూస్: సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు జరగకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. గత ఏడాది హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను పట్టించుకోలేదని అసంతృాప్తి వ్యక్తం చేసింది. సీఎస్, డీజీపీ, 43 మంది తహశీల్దారులు, 49 మంది స్టేషన్ హౌస్ అధికారులకు నోటీసులు జారీ చేయాలని ప్రభుత్వానికి న్యాయస్థానం ఆదేశించింది. సంక్రాంతి దగ్గర కొస్తున్నకొలదీ కోడి పందేల సందడి మొదలవుతోంది. ముఖ్యమంగా ఉభయ గోదావరి జిల్లాల్లో కోళ్ల పందేల కోసం ఏర్పాట్లు ప్రారంభించారు. భీమవరంలో సంక్రాంతి సందర్భంగా కోడిపందేలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించాలంటూ రామచంద్రరాజు అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు ఈ మేరకు ఆదేవాలు జారీ చేసింది. ఎట్టి పరిస్థితుల్లోనూ కోడిపందాలు నిర్వహించకూడదని, పూర్తి నివేదికను ఈ నెల 22 వరకు సమర్పించాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది

లాలూకు శిక్ష ఖరారు వాయిదా!



రాంచీ : దాణా కుంభకోణం కేసులో ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌కు గురువారం శిక్ష ఖరారు చేయాల్సి ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో లాలూ ప్రసాద్ యాదవ్‌ను బిర్సా ముండా సెంట్రల్ జైలు నుంచి ఝార్ఖండ్ రాజధాని రాంచీలోని సీబీఐ కోర్టుకు కూడా తీసుకువచ్చారు. అయితే, లాలూకు, మరి 15 మందికి శిక్ష ఖరారును శుక్రవారం ప్రకటించనున్నట్లు కోర్టు తెలిపింది. దీనిపై పూర్తి సమాచారం అందాల్సి ఉంది. దాణా కుంభకోణం కేసులో సీబీఐ ప్రత్యేక కోర్టు లాలు ప్రసాద్ యాదవ్‌ను, మరి 15 మందిని గత నెల 23న దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. 1990–94 కాలంలో దేవ్‌ఘర్ డిస్ట్రిక్ట్ ట్రెజరీ నుంచి రూ. 84.5 లక్షల నిధులను పక్కదారి పట్టించిన కేసులో వారంతా దోషులుగా తేలారు. ఈ కేసులో లాలు ప్రసాద్ యాదవ్‌కు ఏడు సంవత్సరాల శిక్షను విధించే అవకాశం ఉందని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

మొదటి పేజీ తరువాయి

లోటు ఉన్నా రుణమాఫీ



పరిస్థితిలో బస్సులో ఉండి ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలన ప్రారంభించారని అన్నారు. రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్ ఉన్నా రైతు రుణమాఫీ చేశామని, ఒక్క అత్తోట గ్రామంలోనే 1824 మందికి రైతు రుణ మాఫీ జరిగిందన్నారు. నిధులు లేకపోయినా డ్వాక్రా రుణాలు మాఫీ చేశామని, ఇప్పటికే రూ.6 వేలు ఇచ్చామని, మరో రూ.4 వేలు త్వరలోనే మీ అకౌంట్లలో వేస్తామన్నారు. 2014 ముందు గ్రామాల్లో కరెంట్ ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి అని, ఇప్పుడు గ్రామాల్లో 24 గంటలు విద్యుత్ ఇస్తున్నామని, 2014 ముందు చాలీచాలని రూ.200 పెన్షన్ వచ్చేదని, ఇప్పుడు పెన్షన్ 5 రేట్లు పెంచి వెయ్యి రూపాయిలు ఇస్తున్నామని, ఒక్క అత్తోట గ్రామంలోనే 494 మందికి పెన్షన్లు ఇస్తున్నామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సుమారుగా 70 లక్షల మందికి పెన్షన్స్ ఇస్తే ఇప్పుడు ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే 50 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నామన్నారు. ఈ సంవత్సరం అనుకున్నంత వర్షాలు పడకపోయినా, పట్టిసీమ ద్వారా 105 టిఎంసి నీళ్లు కృష్ణా డెల్టాకు ఇచ్చి పంటలు కాపాడిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబుదన్నారు. దేశంలో ఎంతో మంది నదుల అనుసంధానం గురించి మాట్లాడుతున్నారని, కానీ దేశంలో మొదటిసారి నదుల అనుసంధానం చేసింది మన ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమేనని లోకేష్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా మార్చేందుకు కృషి చేస్తున్నామని, పరిసరాలు శుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. పరిసరాలు శుభ్రంగా లేక పోతే మలేరియా ,డెంగ్యూ లాంటి అంటువ్యాధులు వ్యాప్తి చెందుతాయన్నారు. 2014 కు ముందు కేవలం 36 శాతం మంది ప్రజలకు మాత్రమే వ్యక్తిగత మరుగుదొడ్లు ఉండేవని, అప్పటికి ఒక్క జిల్లా కానీ, ఒక్క గ్రామం కానీ బహిరంగ మల మూత్ర విసర్జన రహిత గ్రామంగా ప్రకటించలేదన్నారు. కానీ ఇప్పుడు రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. 2014 అక్టోబర్ 2 నాటికి కేవలం 28 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్లు ఉంటే ఇప్పుడు ఆ సంఖ్య 56 లక్షలకు చేరిందన్నారు. కేవలం 3 ఏళ్లలోనే 27 లక్షల 43 వేల మరుగుదొడ్లు నిర్మించామని, రూ. 3200 కోట్లు ఖర్చు చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీ ఈ కార్యక్రమం కోసం ఆంధ్రప్రదేశ్‌కు సహకారం అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. 5931 పంచాయతీలను, 6 జిల్లాలను ఇప్పటికే బహిరంగ మల మూత్ర విసర్జన రహిత గ్రామలుగా, జిల్లాలుగా ప్రకటించామన్నారు. విద్యార్థి స్థాయి నుండే స్వచ్ఛతపై అవగాహన పెరిగేలా ప్రత్యేకంగా రూపొందించిన కిట్స్ అందజేస్తున్నామన్నారు. త్వరలోనే బహిరంగ మల మూత్ర విసర్జన రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మారబోతుందన్నారు. గ్రామాల్లో చెత్త లేకుండా చెత్త నుండి సంపద సృష్టించేందుకు ప్రతి గ్రామంలో డంప్ యార్డులు నిర్మిస్తున్నామన్నారు. ప్రతి ఇంటికి ఆర్ఎఫ్ఐడి కార్డ్ బిగించి చెత్త సేకరణ క్రమం తప్పకుండా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత తాగునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, 2018 జూన్ లోపు కృష్ణా జిల్లా లోని ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తామన్నారు. సెన్సార్ల ఏర్పాటు ద్వారా ఓవర్ హెడ్ ట్యాంక్స్‌లో నీటి నాణ్యత తెలుసుకుని సురక్షితమైన తాగునీరు అందిస్తామన్నారు. 12,918 గ్రామాల్లో 2019 లోపుగా 30 లక్షల ఎల్ఈడి బల్బులు ఏర్పాటటు చేయనున్నట్లు లోకేష్ వెల్లడించారు. 67 ఏళ్ల వయస్సులో నవ యువకుడిలా మన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు కష్ట పడుతున్నారని, వచ్చే ఎన్నికల్లో మీరు ముఖ్యమంత్రి చంద్రబాబు కి మీ ఓటుని కానుకగా ఇవ్వాలని లోకేష్ పిలుపునిచ్చారు.

మౌలిక సదుపాయాల ఆధారంగా రేటింగ్‌లు

ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా జన్మభూమి కార్య క్రమం తీసుకొచ్చామని మంత్రి లోకేష్ అన్నారు. అధికారులే ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరిస్తారన్నారు. అప్పులతో పాలన మొదలైనా అన్నీ హామీలు నెరవేరుస్తున్నామని ఆయన చెప్పారు. ఏడాది ఆఖరుకు అందరికీ సురక్షితమైన తాగునీరు అందిస్తామన్నారు. రాష్ట్రంలో 80శాతం మరుగుదొడ్లు పూర్తిచేశామని మంత్రి తెలిపారు. ప్రతిగ్రామానికి 10స్టార్ పాయింట్లు కేటాయిస్తున్నామని, మౌలిక సదుపాయాల ఆధారంగా రేటింగ్‌లు ఇస్తామని లోకేశ్ పేర్కొన్నారు.



బెగ్గర్స్ ఫ్రీ సిటీగా హైదరాబాద్

- బిచ్చగాళ్ల సమాచారమిస్తే రూ.500 పారితోషకం
- ఈనెల 7నుంచి మార్చి8వరకు నిషేధం

(హైదరాబాద్, క్రైం బ్యూరో): హైదరాబాద్ నగరాన్ని బెగ్గర్ ఫ్రీ సిటీ (యాచక రహిత నగరం)గా మార్చే దిశగా పోలీసులు ముందుకెళ్తున్నారు. దీనిలో భాగంగా హైదరాబాద్‌లో మరో రెండు నెలలపాటు బిచ్చగాళ్లపై నిషేధం విధిస్తూ పోలీసులు నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 7 నుంచి మార్చి 8 వరకు యాచకులపై నిషేధం విధించినట్లు సీపీ శ్రీనివాసరావు తెలిపారు. నగరంలో బిచ్చగాళ్ల సమాచారమిచ్చిన వారికి రూ.500 పారితోషికం అందజేస్తా మన్నారు. బిచ్చగాళ్ల సమాచారాన్ని 040 24511791, 040 24527846 నంబర్లకు తెలియజేయాలన్నారు. జంక్షన్లలో బిచ్చగాళ్లు కనిపిస్తే చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. వాహనదారులు, పాదచారులకు ఇబ్బం దులు కలిగిస్తున్న దృష్ట్యా యాచకులను ఇప్పటికే చంచల్‌గూడ, చర్లపల్లి జైళ్ల ఆశ్రమాల్లో పెట్టిన విషయం తెలిసిందే.నగరంలో భిక్షాటనపై నిషేధం విధించారు పోలీసులు. ఈ నెల 7 నుంచి రెండు నెలల పాటు ఈ నిషేధం అమల్లో ఉంటుందని తెలిపారు. ట్రాఫిక్ సిగ్నళ్ల దగ్గర వాహనదారులకు అసౌ కర్యం కలిగిస్తున్నారని యాచకులపై నిషేధం విధిస్తు న్నట్లు చెప్పారు. అటు డ్రోన్ కెమెరాల వినియోగాన్ని కూడా నెలపాటు నిషేధిస్తున్నట్లు పేర్కొన్నారు. నిషిధ్ధాజ్ఞలను పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఉనికి కోసం.. ఉన్నత భవిత కోసం

- తల్లీకూతుళ్ళ అంతర్మథనం
- అక్కా తమ్ముళ్ళ మౌనపోరాటం
- ఇది శింగనమల నియోజకవర్గంలో రాజకీయం



అనంతపురం, మేజర్‌న్యూస్ : అనుబంధాలు.. ఆత్మీయతలను కోల్పోలేం.. అలాగని అందివచ్చే అవకాశాలను కాళ్ళతో తన్నుకోలేం.. కింకర్తవ్యం అన్నట్లుగా శింగనమల నియోజకవర్గంలోని ఒక రాజకీయ కుటుంబం సందిగ్ధంలో ఉంది. ఈ నియోజకవర్గం ప్రజాప్రతినిధిగా ఎన్నికైతే చాలు పదవుల పంట పండినట్లే. అనాదిగా వస్తున్న రాజకీయ ఫలితాలను విశ్లేషిస్తే ఇక్కడి నుండి ఎవరు గెలిచినా ఉన్నత పదవి ఖాయం. అంతేగాక ఈ నియోజకవర్గంలో ఏ పార్టీ అభ్యర్థి గెలిస్తే ఆ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందనే నమ్మకం ఉంది.

ఉన్నత స్థానం గ్యారంటీ అనేందుకు సాక్ష్యాలివే:

పాతికేళ్ళ క్రితం ఈ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా శమంతకమణి మొదటిసారి శాసనసభలో అడుగుపెట్టారు. అనుకోకుండా ఆమెను అదృష్టం వరించింది. ముఖ్యమంత్రులు డాక్టర్ చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కరరెడ్డిల మంత్రి వర్గంలో ఆమె మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. అనంతరం నందమూరి తారకరామారావు ప్రభంజనంలో నూతనంగా ఎమ్మెల్యే అయిన కొత్తపల్లి జయరాంకు మంత్రి పదవి వరించింది. 2004లో జరిగిన ఎన్నికలలో డాక్టర్‌గా జీవితాన్ని కొనసాగిస్తున్న సాకేశైలజానాథ్ మొదటిసారి రాజకీయాలలోకి వచ్చిన తక్షణం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మంత్రివర్గంలో మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. శమంతకమణి మరోసారి ఎమ్మెల్యే కావడానికి ప్రయత్నించకుండా అనివార్యకారణాలతో తన కుమార్తె యామినిబాలను శాసనసభకు పంపినా శమంతకమణికి మరో పదవి వరించింది. ఒక కుటుంబంలో ఒక పదవి ఉంది కదా చాలు అనుకోకుండా ఆమె పార్టీకి అందచేసిన సేవలను, సీనియారిటీని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి శాసనమండలి సభ్యురాలిగా అవకాశం కల్పించారు.

వారసులదే రాజ్యం.. ఇక్కడి వారసులెవరు?

జిల్లా వ్యాప్తంగా వారసులు రానున్నారహో అంటూ జిల్లాలో అగ్రశ్రేణి నాయకులు సైతం డప్పుకొట్టి మరీ సంకేతాలు ప్రజలకు అందచేస్తున్నారు. అన్ని రకాల పదవులు అనుభవించాం. అనుభవంతోపాటు వయసు పెరిగింది. ఇక తమ పిల్లలకు రాజకీయాలలో పీటవేస్తామని పరోక్షంగా కొందరు, ప్రత్యక్షంగా కొందరు నాయకులు గత కొంతకాలంగా తెలియచేస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో తాను కూడా వారసున్ని వచ్చే ఎన్నికలలో రంగంలో దించాలని శమంతకమణి భావించి తదనుగుణంగా పావులు కదుపుతున్నారు. యువనాయకుడిగా కుమారుడు అశోక్‌ను రాజకీయాలవైపు మళ్ళించి పార్టీ నేతలు, సహచరులతో కూడా ఇక నా కుమారుడే అన్ని బాధ్యతలు చూసుకుం టారని సందర్భానుసారంగా తెలియచేస్తూ వచ్చారు.

అంతేకాకుండా నియోజక వర్గంలోని అధికా రులు, అనధికారులకు కూడా తన కుమారుడు చెప్పిన పనులు ఏవైనా సరే చేసి పెట్టాలని, ప్రజల సమస్యలు తీర్చే బాధ్యతలు కూడా ఆయనే చూసుకుంటారని స్పష్టంచేశారు. ఆమెకు పదవులు కావాలనే కోరికను పక్కన పెట్టి కుమారుని భవిష్యత్ కోసం ఆరాట పడుతుండగా కొత్తగా పదవిని రుచి చూసిన కుమార్తె యామినిబాల తనను పట్టించుకోకుండా అమ్మ తమ్ముడికోసం పీఠాన్ని భద్రపర చడం ఏమిటని అంతర్మథనం చెందుతున్నట్లు సమాచారం. త్వరలో స్థానిక ఎన్నికలు, అనంతరం సార్వత్రిక ఎన్నికలు రానున్న తరుణంలో ఒకే కుటుంబం లో ఈ నియోజకవర్గానికి, రాజకీయ వారసత్వం ఎవరిదనే విషయంలో మౌనపోరాటం సాగుతోందని విశ్వసనీయవర్గాల సమాచారం.

రెండు కళ్ళలో ఏకన్నువద్దనాలో తెలియక సతమతం:

ఒకవైపు కుమారుడు, మరోవైపు కుమార్తె ఎవరిని బలపరచాలనే విషయంలో శమంతకమణి సందిగ్ధంలో ఉన్నా, కుమారుని భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ఆయనకే తన సంపూర్ణమద్దతును అందచేస్తున్నారని సన్నిహితులు తెలిపారు. ఏదిఏమైనా ఒకే కుటుంబంలో పదవుల కోసం కుమ్ములాట జరుగుతున్నా..ఈ రాజకీయాలు వీధినపడకుండా గుంభనంగా ఒకరిని ఒకరు చర్చించుకుంటున్నారని తెలుస్తోంది. కాగా తమ్ముని కోసం తన రాజకీయ భవితను త్యాగం చేసేందుకు అక్క యామినిబాల కూడా సిద్ధంగా లేదని ఆ వర్గాలు తెలియచేస్తున్నాయి. ఏదిఏమైనా శింగనమల రాజకీయం కొత్త మలుపులు తిరగడం ఖాయమని పరిశీలకులు అంటున్నారు.


ప్రజలు మెచ్చే పోలీస్ కావాలి

డిజిపి మహేందర్‌రెడ్డి



(హైదరాబాద్, క్రైం బ్యూరో): ప్రజలకు నచ్చే విధంగా, మెచ్చే విధంగా తెలం గాణ పోలీస్ యంత్రాంగం మొత్తం పనిచేస్తుందని రాష్ట్ర డీజీపీ మహేందర్‌రెడ్డి అన్నారు. జిల్లాల పర్యటనలో భాగంగా డీజీపీ నేడు మహబూబాబాద్, వరంగల్ అర్బన్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా డీజీపీ స్పందిస్తూ.. మహబూబాబాద్ జిల్లా పోలీసుల పనితీరు బాగుందని కొనియాడారు. పోలీసుల పనితీరుతో రాష్ట్రవ్యాప్తంగా నేరాల సంఖ్య తగ్గిందని చెప్పారు. శాంతి భద్రతల విషయంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో పౌరులకు ఒకే విధానం పాటిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి పనితీరు బాగుందని ప్రశంసించారు. అదేవిధంగా వరంగల్ అర్బన్ జిల్లాలో పర్యటించిన డీజీపీ హన్మకొండ మోడల్ పోలీస్ స్టేషన్‌ను అదేవిధంగా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నిర్మిస్తున్న పోలీస్ కమాండ్ సెంటర్‌ను పరిశీలించారు. అనంతరం నిట్ లో పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్ష చేశారు. వరంగల్‌ను అభివృద్ధి చేసి యువతకు ఉద్యోగావకాశాలు పెరిగేలా కృషి చేస్తామని డీజీపీ మహేందర్‌రెడ్డి అన్నారు. అనంతరం నిట్‌లో పోలీసు అధికారులతో డీజీపీ మహేందర్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. సమీక్షలో డీజీపీ మాట్లాడుతూ దేశానికే ఆదర్శమైన పోలీసింగ్ వ్యవస్థను రాష్ట్రంలో అమలు చేస్తామని అన్నారు. రాష్ట్రానికి రెండో రాజధాని అయిన వరంగల్ అభివృద్ధికి తోడ్పడుతామన్నారు. కానిస్టేబుల్ పదోన్నతులపై హైకోర్టులో స్టే ఉన్నట్లు చెప్పారు. ప్రతి పౌరుడు యూనిఫాం లేని పోలీసుగా భావించాలని సూచించారు. ప్రతీ పోలీస్‌స్టేషన్‌ను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధించడం జరుగుతుందని తెలిపారు.

నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు బొబ్బిలి రాక



బొబ్బిలి, సూర్యప్రతినిధి: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన ఖరారైంది. శుక్రవారం బొబ్బిలిలో జరగనున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఆయన నేరుగా పాల్గొంటారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్ర 5 గంటల వరకు ఆయా కార్యక్రమాల్లో పాల్గొంటారు. మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు, కలెక్టర్ వివేక్‌యాదవ్, ఎస్పీ పాలరాజులు ఈ మేరకు ఏర్పాట్లను పర్యవేక్షించారు. పారిశ్రామికవాడలో గతంలో నిర్మించిన హెలిప్యాడ్‌ను పరిశీలించారు. దీనికి మరమ్మతు చేపడుతున్నారు. ఈ సందర్భంగా మంత్రి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. హెలిప్యాడ్ వద్దకు వాహనం వెళ్లేవిధంగా అప్రోచ్‌రోడ్డు, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. హెలిప్యాడ్ చుట్టూ ఉన్నా చెత్తాచెదారం వరి నూర్పులకు సంబంధించిన కుప్పలు ఉండడంతో వాటిని వెంటనే తొలగించాలన్నారు. అక్కడినుంచి రాజా కళాశాల మైదానానికి చేరుకున్నారు. ఇక్కడ బహిరంగ సభ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. అనువైనది కావడంతో ఇక్కడే సభ ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేపడుతున్నారు. సుమారు 25 వేల మంది జనం పట్టేందుకు ఈ మైదానం సరిపోతుందని భావిస్తున్నారు. సభ ప్రదేశం వద్ద పలు విభాగాలకు చెందిన స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రామభద్రపురం, బాడంగి నుంచి వాహనాలు ఆంజనేయస్వామి గుడికి ఎదురుగా ఉన్న ఖాళీస్థలంలో ఉంచేందుకు నిర్ణయం తీసుకున్నారు. బలిజిపేట, తెర్లాం నుంచి వచ్చే వాహనాలను బైపాస్ రోడ్డును అనుసరించి ఉన్న ఖాళీస్థలంలో పార్కింగు చేయాలని ఆలోచిస్తున్నారు. సీతానగరం, మక్కువ, పార్వతీపురం వైపు నుంచి వచ్చే వాహనాలు పాతబొబ్బిలి వద్ద పార్కింగు చేసేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు. హెలిప్యాడ్, వేదిక త్వరితగతిన సిద్ధం చేయాలని మంత్రి అధికారులకు ఆదేశించారు

పర్యటన విజయవంతానికి కృషి-మంత్రి సుజయ్ కృష్ణా రంగారావు

బొబ్బిలిలో ముఖ్యమంత్రి పర్యటన విజయవంతానికి కృషి చేయనున్నట్లు మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు తెలిపారు. ముఖ్యమంత్రి స్వచ్ఛందంగా జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులకు సూచనలు ఇచ్చామన్నారు. ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడతారని చెప్పారు. స్టాల్స్‌ను కూడా ఏర్పాటు చేయాలని కోరామన్నారు. అధికారులంతా ఆయా పనుల్లో ఉన్నట్లు చెప్పారు. ఈ ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయన్నారు. ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి బొబ్బిలి సభకు వస్తున్నట్లు చెప్పారు.

అమరావతి పర్యాటక ఆకర్షణలో కొత్త శకం

కష్ణానదీలో ఇంటి పడవ విహారం



విజయవాడ, సూర్య బ్యూరో : కృష్ణా నదీ జలాలలో ఇక ఇంటి పడవ (హౌస్ బోట్) తేలియాడనుంది. ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ఆదిశగా కసరత్తును ప్రారంభించింది. ఇప్పటి వరకు ఇంటి పడవలకు వేదికగా ఉన్న కేరళ పర్యాటకానికి ఏమ్రాం తీసిపోని రీతిలో పర్యాటక శాఖ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. అయా రంగాల అభివృద్ధిలో ఉపాధి కల్పనకు పెద్దపీట వేయాలన్న సీఎం నారా చంద్రబాబు నాయిడు ఆకాంక్షలకు అనుగుణంగా ప్రత్యేకించి దళితుల స్వయం ఉపాధికి సైతం ఉపకరించేలా ఇది రూపుదిద్దుకుంటోంది. పర్యాటక రంగానికి ఆశాజనకమైన భవిష్యత్తు ఉండగా, తదనుగుణంగా సమాయత్తం కావాలని సిఎం చెబు తుండగా, ఈ తాజా ప్రతిపాదన జీవం పోసుకుంది. గురువారం సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీపై పర్యాటక, సాంస్క తిక శాఖ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా సమీక్ష నిర్వహించారు. ఈ సందరేంగా ఇంటి పడవకు సంబంధించిన ప్రాజెక్టుపై మీనా స్పష్టత ఇచ్చారు.

విజయవాడ ప్రకాశం బ్యారేజ్ చెంతన నదీ జలాలలో ఇంటి పడవలు పర్యాటకులకు మంచి అనుభూతిని ఇవ్వనుండగా, తొలిదశలో 15 పడవలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రతి పడవ ఏర్పాటుకు సుమారు రూ. కోటి వ్యయం కానుండగా, ఇందులో 15శాతాన్ని ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివద్ధి సంస్థ సబ్సిడీగా అందించనుంది. ఎస్‌సి కార్పొరేషన్ కొంత మొత్తాన్ని సబ్సిడీ రూపంలో భరించేందుకు సూత్రప్రాయంగా అంగీకరించింది. మిగిలిన మొత్తాన్ని బ్యాంకుల నుండి రుణం సమకూర్చేలా పర్యాటక శాఖ కార్యాచరణ సిద్దం చేస్తోంది. అయితే సాధారణ వ్యక్తులు సైతం ఈ ఇంటి పడవలను ఏర్పాటు చేసుకునే అవకాశం ఉండగా, వీరికి కూడా 15 శాతం ఎపిటిడిసి సబ్సిడీ వర్తిస్తుంది. మిగిలిన 85 శాతాన్ని స్వయంగా కాని, బ్యాంకు రుణం రూపంలోకాని లబ్ధిదారులు సమకూర్చుకోవలసి ఉంటుంది. ఈ మొత్తం వ్యవహారాన్ని ఎపిటిడిసి పర్యవేక్షించనుండగా, వీరికి అవసరమైన ఆన్‌లైన్ టికెటింగ్, మార్కెటింగ్‌కు పర్యాటక శాఖ బాధ్యత తీసుకుంటుందని ఈ సందర్భంగా ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. లబ్ధిదారుల ఎంపికలో అనుభవానికి అత్యధిక ప్రాధన్యత ఇస్తామని, అదే క్రమంలో ఆదాయ భాగస్వామ్యం అవశ్యకత కూడా ఉంటుందన్నారు. అయితే ఇప్పటికే ఎపిటిడిసి ఇంటి బోటు ఏర్పాటుకు అవసమైన వ్యయాన్ని అంచనా వేయటం జరిగిందని, పడవ సామర్ధ్యం సౌకర్యాల ప్రాతిపదికన రూ. 60 లక్షల నుండి కోటి ఇరవై లక్షల వరకు వ్యయం అవుతుందని, లబ్ధిదారులు ఏ బోటునైనా కొనుగోలు చేసుకోవచ్చుని, సబ్సడీ మ్రాం కోటి రూపాయల ప్రాజెక్టుకు లోబడే ఉంటుందని ముఖేష్ కుమార్ మీనా వివరించారు. అటు సాంఘిక సంక్షేమ శాఖ, ఇటు ఎస్‌సి కార్పోరేషన్‌తో పర్యాటక శాఖ సంప్రదింవులు జరువుతోందని, సాధ్యమైనంత త్వరగా ఇంటి పడవలను (హౌస్ బోట్) కష్ణానదిలో నదీ విహారం చేయించాలన్నదే పర్యాటక శాఖ లక్ష్యమన్నారు. సమీక్షా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ ముఖ్య కార్యనిర్వహణాధికారి హిమాన్షు శుక్లా, ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్ ఓఎస్‌డి లక్ష్మణ మూర్తి, గెల్లి ప్రసాద్, పర్యాటక అధికారులు మధుబాబు, ఎపిటిఎ అధికారులు డాక్టర్ రాజు, మురలీకష్ణ, ఉమాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం

పంచాయతి రాజ్, సమాచార శాఖల మంత్రి నారా లోకేష్



అమరావతి, సూర్య బ్యూరో : రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర పంచాయతి రాజ్, సమాచార సాంకేతిక శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. 'జన్మభూమి మావూరు' కార్యక్రమంలో భాగంగా 3 వ రోజైన గురువారం, గుంటూరు జిల్లా తెనాలి శాసనసభ నియోజకవర్గం కొల్లిపర మండలం అత్తోట గ్రామంలో ఏర్పాటు చేసిన 'జన్మభూమి - మా వూరు' కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాలొని ప్రసంగించారు. ప్రజలు అధికారుల వద్దకు రాకుండా అధికారులే ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడమే 'జన్మభూమి - మా వూరు' కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. అంతేకాకుండా గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలను కూడా కల్పించుకోవలసిన అవసరం ఉందన్నారు. 1100 నంబరుకు వచ్చిన ప్రతీ సమస్యను వెంటనే పరిష్కరిస్తున్నామని చెప్పారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం పెరిగిందని, ఆ సాంకేతిక పరిజ్ఞానంతో ప్రజల సమస్యలు పూర్తిగా పరిష్కారమై భవిష్యత్తులో ప్రజలు ఎటువంటి అర్జీలు పెట్టుకోకుండా చూడాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. విభజన జరిగి 16 వేల కోట్ల రూపాయలతో లోటు బడ్జెట్ ఉన్నా కూడా ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తోందన్నారు అత్తోట గ్రామంలో 1,824 మంది రైతులకు రుణ మాఫీ కింద రూ. 4.12 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అలాగే పొదువు సంఘాల సభ్యులకు రూ.10 వేలు పెట్టుబడి నిధి కింద అందించాలని నిర్ణయించామని, ఇప్పటి వరకూ 6 వేల రూపాయలు ఇచ్చామని, మిగిలిన 4 వేల రూపాయలు త్వరలో అందించనున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామం సంపూర్ణ అభివృద్ధి కోసం 10 నక్షత్రాలను నిర్ణయించామని చెప్పారు. మొదటిది గ్రామంలోని ప్రతి ఇంటికి మరుగుదొడ్డి, రెండోది విద్యుత్ సౌకర్యం, మూడోది గ్యాస్, నాలుగోది మంచి నీటి కుళాయి, అయిదవది డంపింగ్ యార్డ్, ఆరువది రహదారి అనుసంధానం, ఏడవది రూ.149/- లతో ఫైబరు కనెక్షన్, ఎనిమిదవది ప్రతి కుటుంబానికి నెలకు రూ.10 వేల ఆదాయం కల్పించడం, తొమ్మిదవది విద్య, పదవది ఆరోగ్యం, వంటి అంశాలను ఆధారంగా చేసుకుని గ్రామాలకు అవార్డులను అందించడం జరుగుతుందన్నారు. అత్తోటలో ఇప్పటికే 2.78 కిలో మీటర్ల రహదారిని నిర్మించామని, మిగిలిన సిమెంట్ రోడ్ 5.4 కిలోమీటర్ల, డ్రైనేజి 9 కిలో మీటర్లను రాబోయే 6 మాసాలలో పూర్తి చేస్తామని మంత్రి శ్రీ లోకేష్ గ్రామ సర్పంచ్ డానియల్ కు హామీ ఇచ్చారు. 2018 నవంబర్ 2 నాటికి రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో వీధి దీపాలను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలూ శ్రమిస్తుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల మంత్రి నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన అన్ని కార్యక్రమాలలోనూ 'ప్రజలే ముందు' అనే నినాదంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సభలో పాల్గొన్న వారందరి చేత 'జన్మభూమి' ప్రతిజ్ఞా చేయించారు. జిల్లా కలెక్టర్ కోన శశిధర్ మాట్లాడుతూ, 5వ విడత జన్మభూమి మా వూరు కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై తమ సమస్యలను, గ్రామ సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. కార్యక్రమానికి తెనాలి శాసన సభ్యులు శ్రీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షత వహించారు. తొలుత ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి లోకేష్ పరిశీలించారు. గర్భిణీ స్త్రీలకూ సీమంతం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు పలు పథకాలను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ అధ్యక్షురాలు షేక్ జానీ మూన్, శాసన మండలి సభ్యులు ఎ.ఎస్. రామక ష్ణ, నామినేటెడ్ల శాసన సభ్యులు శ్రీ ఫిలిప్ థాచర్, జన్మభూమి ప్రత్యేక అధికారి ప్రవీణ్ కుమార్ (ఐ.ఎ.ఎస్.), జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షురాలు కూచిపూడి విజయ, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తిరువూరు ఒకటవ ఆడిషనల్ మెజిస్ట్రేట్ కోర్టు హాలు ప్రారంభించిన జస్టీస్ వి.రామసుబ్రమణియన్

విజయవాడ, సూర్య బ్యూరో : కృష్ణాజిల్లా తిరువూరులో అడిషనల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్ కోర్టు హాలును ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు మరియు కృష్ణాజిల్లా పోర్టుపోలియో న్యాయమూర్తి జస్టిస్ వి.రామసుబ్రమణియన్ గురువారం హైదరాబాదు నుండి డిజిటల్ విధానంలో ప్రారంభించినట్లు కృష్ణాజిల్లా న్యాయమూర్తి వై.లక్ష్మణరావు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. దేశంలోనే రెండవదిగా డిజిటల్ ప్రక్రియలో ప్రారంభించిన కోర్టు భవనంగా తిరువూరు కోర్టు హాలు నిలవడం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేస్తున్న డిజిటల్ విధానంలో కోర్టు పరిపాలన అంశాలు కూడా చేరినట్లైందని ఆయన తెలిపారు. గురువారం సాయత్రం 5 గంటలకు హైదరాబాదు నుండి నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో డిజిటల్ విధానంలో లాంఛనంగా తిరువూరు 1వ ఆదనపు మెజిస్ట్రేట్ కోర్టు హాలు ప్రారంభించడం జరిగింది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఈ విధానంలో ప్రారంభించిన కోర్టు హాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రధమం అని ఆయన పేర్కొన్నారు.

భేషుగ్గా కేసీఆర్ పాలన



- పలువురు ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజావ్యతిరేకత
- వచ్చే ఎన్నికల్లో కొంతమంది సిట్టింగ్‌లకు నోఛాన్స్
- ప్రజాధరణ కలిగిన నేతలకే ప్రాధాన్యత
- ప్రభుత్వ పనితీరు, సంక్షేమపథకాల అమలుపట్ల ప్రజల్లో సానుకూలత
- కొన్నిచోట్ల స్థానిక ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజల్లో అసంతృప్తి
- పనితీరు మెరుగుపర్చుకోవాలని పలుమార్లు సూచించిన సీఎం కేసీఆర్
- అయినా తీరుమార్చుకోని కొంతమంది ఎమ్మెల్యేలు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన భేష్‌గా ఉన్నప్పటికీ, కొంతమంది పార్టీ ఎమ్మెల్యేలు, ఇతర పార్టీల నుంచి వలసవచ్చి టీఆర్ఎస్‌లో చేరిన శాసనసభ్యుల పనితీరుపై ప్రజల్లో అసంతృప్తి అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది పార్టీ ఎమ్మెల్యేల పనితీరుపై గులాబీదళపతి కేసీఆర్ పలు మార్లు చేయించిన సర్వేల్లో పలువురి పనితీరుపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమయినట్లు తెలుస్తోంది. పార్టీ ప్రజాప్రతినిధులు తమ పనితీరు మెరుగుపర్చుకోవాలని ప్రతిసారి సమావేశంలో ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేస్తున్నప్పటికీ, కొంతమంది పెడచెవిన పెడుతున్నట్లు తెలుస్తోంది.

ఇప్పుడు వారి పనితీరుపైనే ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నట్లు ఇటీవల నిర్వహించిన సర్వేలో వెల్లడయినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే పార్టీ ఎమ్మెల్యేల పనితీరుపై ఓ అంచనాకు వచ్చిన కేసీఆర్, రానున్నా ఎన్నికల్లో పలువురు సిట్టింగ్‌లను మార్చే అవకాశాలున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మెజారిటీ నియోజకవర్గాల్లో ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజాభిప్రాయం సానుకూలంగా ఉన్నా, కొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల పనితీరుపై అసంతృప్తి వ్యక్తమవుతుండడంతో, అక్కడ అభ్యర్థిని మార్చి ప్రజాధరణ కలిగివార్ని బరిలోకి దించాలని కేసీఆర్ భావిస్తున్నారంటున్నారు.

ప్రభుత్వ పనితీరు, వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు అంశాలపై ప్రజాభిప్రాయం పార్టీకి ఎంతో సానుకూలంగా ఉన్నప్పటికీ, కొందరు ఎమ్మెల్యేల విషయంలో మాత్రం ప్రజల వైఖరి భిన్నంగా ఉన్నట్లు కనిపిస్తుండడంతో, వారి వల్ల పార్టీ నష్టపోవడం ఇష్టంలేకనే అభ్యర్థుల్ని మార్చాలన్న నిర్ణయానికి ముఖ్యమంత్రి వచ్చారంటున్నారు. అయితే ఇప్పటికీ మించిపోయిందేమి లేదని భావిస్తున్న గులాబీదళపతి, ఇకనైనా ప్రజలతో మమేకం కావాలని పార్టీ శాసనసభ్యులకు సూచిస్తున్నారు. అయినా మాట వినని వార్ని మాత్రం వచ్చే ఎన్నికల్లో దూరంగా పెట్టాలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ప్రభుత్వ నిఘా వర్గాల ద్వారా పక్కా సమాచారాన్ని సేకరించిన పార్టీ అధినేత, పలువురి ఎమ్మెల్యేలకు ఇటీవల నిర్వహించిన సర్వే ఫలితాల నివేదికను అందజేసి, జాగ్రత్తపడాలని సూచించినట్లు సమాచారం. ఇక జంప్ జిలానీలుగా ముద్రపడిన ఇతర పార్టీలనుంచి వచ్చిన ఎమ్మెల్యేలకు వచ్చే ఎన్నికల్లో కష్టకాలమే అన్న అభిప్రాయం పార్టీవర్గాల్లో బలంగా వ్యక్తమవుతోంది.

పలువురు జంప్‌జిలానీల పట్ల ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతుండడం, వారి పనితీరు కూడా అంతంగా మాత్రంగానే ఉండడంతో, వచ్చే ఎన్నికల్లో పలువుర్ని పక్కనపెట్టి, అధికారంలోకి వచ్చిన తరువాత నామినేటెడ్ పదవుల్ని కట్టబెట్టే అవకాశాలున్నాయంటున్నారు.

ప్రస్తుతం ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్న పలువుర్ని వచ్చే ఎన్నికల్లో దూరంగా పెట్టి, అనంతరం ఎమ్మెల్సీగా అవకాశంకల్పించే అవకాశాలు లేకపోలేదంటున్నారు.

ఇప్పటికిప్పుడు ఎన్నికలంటూ జరిగితే వందకుపైగా స్థానాలు దక్కించుకోవడం ఖాయమని భావిస్తోన్న టీఆర్ఎస్ నాయకత్వం, గత ఎన్నికల్లో టీఆర్ఎస్ 63 స్థానాల్లో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ప్రభుత్వ ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు రాజకీయ పునరేకీకరణలో భాగంగా కాంగ్రెస్, టీడీపీ, వైఎస్సార్ కాంగ్రెస్, సీపీఐలకు చెందిన 25 మంది ఎమ్మెల్యేలు గులాబీ గూటికి చేరారు. అయితే వీరిలో చాలమంది పనితీరుపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతున్నట్లు సర్వే ఫలితాల్లో తేలడంతో పలువురు శాసనసభ్యులు ఆందోళన చెందుతున్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు ప్రజలు సహకరించాలి



హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్: స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు ప్రజలు సహకరిం చాలని నగరపంచాయితీ చైర్మన్ తరత గాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురు వారం నగరపంచాయితీ పరిధిలోని 9వ వార్డులో స్వచ్ఛ సర్వేక్షన్ భాగంగా పర్యటించి వార్డు ప్రజల సమస్యలను తెలుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బహిరంగ మలమూత్ర విసర్జన చేయరాదని పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలిని, తడి పొడి చెత్తలను వేరువేరుగా బట్టలలో అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో నగర పంచాయితీ కమీషనర్ నర్సింహ, వార్డు కౌన్సిలర్ తేజావత్ రవినాయక్, మరియు ఆవార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


షాదీఖానా కమిటీ చైర్మన్‌గా షంషుద్దీన్



హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్: నగరపంచాయితీ పరిదిలోని షాదీ ఖానా కమిటి చైర్మన్‌గా పట్టణానికి చెందిన సయ్యద్ షంషుద్దీన్ (మున్నా)ను ఎన్నుకుని విద్యుత్, ఎస్సీఅభివృద్ధిశాఖ మంత్రి జి. జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా నియామకపత్రం గురువారం అందజేశారు. నూతన కమిటి సభ్యులుగా ఎస్‌కే ముంతాజ్, యండి. జిలానీ, యండి. సిరాజుద్దీన్, యండి. మునీరుద్దీన్ లను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన చైర్మన్ మున్నా మట్లా డుతూ షాదీ ఖానా అభివృద్ధి శక్తివంచనలేకుండా కృషి చేస్తామన్నారు. తన నియామకానికి సహకరించిన మంత్రి జగదీష్‌రెడ్డి, నగరపంచాయితీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, అల్లం ప్రభాకర్‌రెడ్డి లకు కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు పిల్లి శ్రీనివాస్, తెజావత్ రవినాయక్, వల్లపు దాసుకృష్ణ, చింతకాయల రాము, జడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎవరు అడ్డుకున్నా ప్రాజెక్టుల నిర్మాణం ఆగదు : మంత్రి దేవినేని

విజయవాడ, సూర్య బ్యూరో : రాబోయే కాలంలో కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలో జగన్‌కు ఆ నియోజకవర్గం ప్రజలు బుద్ధి చెప్పనున్నారని పులివెందులలో వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తప్పక గెలవనుందని జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా మహే శ్వరరావు చెప్పారు. గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న ప్రాజెక్టులను అడ్డుకోవడానికి జగన్ అవినీతి పత్రిక, ఛానల్‌లో అడ్డగోలు రాతలు రాస్తూ ప్రాజెక్టుల అభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా రాయలసీమలో ప్రాజెక్టుల ద్వారా నీటిని అందిస్తుంటే ఓర్వలేక జగన్ మాట్లాడుతున్నారన్నారు. నాలుగు దశాబ్దాల పాటు పులివెందులలో సర్పంచ్ నుంచి ముఖ్యమంత్రి, నేటి ప్రతిపక్షనేత వరకు అనేక పదవులు అనుభవించి కనీసం పులివెందులకు నీళ్లు ఇవ్వలేద న్నారు. అలాండిది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గానికన్నా ముందుగా పులివెందుల నియోజకవర్గ రైతాంగానికి నీళ్లు అందిస్తే గేట్లు ఎత్తే లస్కర్లు అని ఎద్దేవా చేస్తూ మిడిసిపాటుగా మాట్లాడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి ఎంతో బాధ్యత తో ముందుచూపుతో రాష్ట్రంలో ఒక సుపరిపాలనను అందిస్తుంటే ప్రతిపక్ష నేత జగన్ తన పత్రిక, టీవీ ఛానల్‌లను అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా రాస్తూ మాట్లాడుతున్నా రన్నారు. ప్రతి శుక్రవారం కోర్టులకు వెళ్లు తూ కనీసం బాధ పశ్చా త్తాపం లేకుండా మాట్లాడుతున్నారన్నారు. ప్రతి రోజు ముఖ్యమంత్రి చెప్పిన 9 అంశాలపై కూడా చర్చిస్తూ రాబోయే రోజుల్లో చెప్పిన పనులన్నీ చేస్తామని మంత్రి చెప్పారు.



అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

- కోటి 60 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- సంక్షేమంలో ఏపి దేశంలోనే నెంబర్ వన్
- రాష్ట్ర అభివృద్ధి కోసం ఏ సీఎం పడని కష్టం సీఎం చంద్రబాబు పడుతున్నారు : స్పీకర్ కోడెల

అమరావతి, సూర్య బ్యూరో : నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం దేశంలో ఏ ముఖ్యమంత్రి పడని కష్టం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పడు తున్నారని ఏపీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. మూడో రోజు జన్మభూమి–మా ఊరు కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట నియోజక వర్గం రొంపిచర్ల మండలం పరగటిచర్ల గ్రామంలో పర్యటించిన ఆయన ఒక్క రోజే కోటి 60 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. గ్రామంలో నూతనంగా వేసిన సీసీ రోడ్లు, ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్ కింద నిర్మించిన ఇళ్లు ప్రారంభించడంతోపాటు వేయవలసిన రోడ్లు, కట్టవలసిన ఇళ్లకు. శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ కోడెల మాట్లాడుతూ 5వ విడత జన్మభూమి – మా ఊరు కార్యక్రమాలను ఉపయోగిం చుకుని ప్రజలు తమ సమస్యలు పరిష్కారించుకోవాలని పిలుపునిచ్చారు.

జన్మభూమి– మా ఊరు కార్యక్రమం ద్వారా మొత్తం ప్రభుత్వ శాఖలన్ని ప్రజల ముందుకు వచ్చాయని ఈ అవకాశం ప్రజల ఉపయోగించుకోవాలన్నా రు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు పరిపాలన దక్షితతో అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో దూసుకు పోతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం విషయంలో రాజధాని, పోలవరం,



పట్టిసీమ, సచివాల యం, 24 గంటల విద్యుత్, దేశంలోనే మొదటిసారిగా కృష్ణా, గోదావరి కలయిక, పెద్దఎత్తున విదేశీ పెట్టుబడులు, జాతీయ, అంతర్జా తీయ విశ్వవిద్యాల యాలు ఇలా ప్రపంచ బ్యాంకే పెట్టుబడులకు అనుకూలమైన రాష్ట్రం ఏపీని ప్రకటించిందంటే అది సీఎం చంద్రబాబు పరిపాల దక్షిత. సంక్షేమంలో 200 ఉన్న పెన్షన్ 1000 రూపాయల పెంపు, గ్రామాల్లో 80 శాతం సీసీ రోడ్లు, శ్మశాన వాటికలు, మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు, పంటకుంటలు, వ్యవసాయానికి రైతు రథం ట్రాక్టర్లు, ఆయిల్ ఇంజన్లు, తైవాన్ స్ప్రేయర్లు, సకాలంలో నాణ్యమైన ఎరువులు ఇలా ఎన్నో చేస్తుంది ఈ ప్రభుత్వం. దేశం లోనే మొదటిసారిగా ఆర్థిక లోటులో సైతం రాష్ట్ర బడ్జెట్లో 24వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత మన ప్రభుత్వానిది. గతంలో రైతులు ఎరువుల కోసం క్యూ లైన్‌లో ఉండి పోలీస్ లాఠీచార్జి తిన్నారు... కానీ నేడు రైతులకు ఎక్కడైనా అలాంటి పరిస్థితి ఉందా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎదుర్కొన కరెంట్ సమస్యలను అధికారంలోకి వచ్చిన వెంటనే రూపుమాపి 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తున్న ఘనత మన ప్రభుత్వానిది. గతంలో ప్రభుత్వ పథకాలు పేదలకు అందాలంటే లంచాలు ఇవ్వాలి కానీ నేడు ఈ పరిస్థితి ఎక్కడైనా ఉందా? ఒక పేట్లు ఇడ్లీకి పెట్టే కచ్చుతో 15 రూపాయలతో 5లక్షల ప్రమాద భీమా కల్పిస్తుంది. పేద ముస్లిం, యువతుల వివాహనికి వివిధ పథ కాల కింద వివాహానికి ప్రభుత్వం చేయూత నిస్తుంది.

ప్రజలు తమ తమ పిల్లలను స్కూలుకు పంపించడం, మొక్కలు నాటడం, కట్టుకున్న మరుగుదొడ్లు వాడుకోవడం, పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాల న్నారు. నియోజకవర్గం పరిధిలో కొత్తగా ఇళ్లు, రేషన్, పెన్షన్ కావలసిన పేదలు దరఖాస్తులు చేసుకో వాలి. ఇప్పటికే దాదావు 80శాతం రోడ్లు పూర్తయ్యాయి... మిగిలినవి రానున్న సంవత్సర కాలంలో పూర్తిచేసుకుందాం. ప్రపంచంలో ఎవ్వరూ ఊహించని విధంగా, ఆదర్శంగా తీసుకునే విధంగా శ్మశాన వాటికలు, మరుగుదొడ్ల నిర్మాణంతో రికార్డు సృష్టించాం. ఈ సందర్భంగా చంద్రన్న సంక్రాంతి కానుక కొత్త రేషన్ కార్డులు, పిల్లలకు అక్షరాభ్యాసం, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, చేశారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ కోడెల, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ చంద్రమోహన్, ఎంపీపీ రామారావు, మార్కెట్ యార్డు చైర్మన్ లింగా వెంకటేశ్వర్లు, నాయకులు వెంకటేశ్వరరెడ్డి, బ్రహ్మయ్య ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు. కోటప్పకొండ అభి వృద్ధి పనులను శాసన సభాపతి కోడెల శివప్రసాదరావు పరిశీలించారు. ఈ నెలలో సీఎం చంద్రబాబు కోటప్ప కొండ రానున్న దృష్ట్యా అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తిచేయాలని ఆధికా రులను ఆదేశించారు.

జన్మభూమి సభలా.. టీడీపీ ప్రచార కార్యక్రమాలా!



విజయవాడ, సూర్య బ్యూరో : ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని ఆర్భాటపు ప్రచారంతో ప్రభుత్వం ప్రారంభించిన ఐదో విడత జన్మభూమి సభలు అధి కార పార్టీ ప్రచార కార్యక్రమాల మాదిరిగా సాగు తున్నాయని సీపీఐ నగర కార్యదర్శి దోనేపూడి శంకర్ విమర్శించారు. గురువారం విలేకరుల సమావేశం లో మాట్లా డుతూ గత జన్మభూమి సభల్లో అంద జేసిన అర్జీలు పరిష్కారానికి నోచుకోక పోవడంతో ప్రస్తుతం నిర్వహిస్తున్న సభ లకు జనం రావడం లేదన్నారు. గతంలో ఇళ్ల కోసం సుమారు 3.16 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా, ఇప్పటికీ ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వలేదన్నారు. వితంతువులు, వికలాంగులు, వృద్ధులకు పింఛన్లు మంజూరు చేయడంలేద న్నారు. ఇప్పటికైనా సీఎం చంద్రబాబు జోక్యం చేసుకుని జన్మభూమి సభలను ప్రజాసమస్యల పరిష్కార వేదికలుగా మార్చాలని సూచించారు. జన్మభూమి సభల్లో ప్రతిపక్షాలకు ప్రాధాన్యం ఇవ్వాలని, అప్పుడే ప్రజాసమస్యలు వెలుగు లోకి వచ్చి పరిష్కారానికి నోచుకుంటాయని వివరించారు. విజయవాడ నగర పాలక సంస్థలో కాదేదీ అవినీతికి అనర్హం అన్నట్లుగా అధికార, ప్రతిపక్ష కార్పొ రేటర్లు కలిసి దందాలు సాగిస్తున్నారని దోనేపూడి శంకర్ విమర్శించారు. ప్రభుత్వ అక్రమాలను ప్రజలకు వివరించేందుకు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ పాదయాత్ర చేస్తుండగా, నగరంలో మాత్రం వైసీపీ కార్పొరేటర్లు టీడీపీ వారితో కలిసి అవినీతి పనుల్లో వాటాలు పంచుకుంటూ చెట్టాపట్టాలు వేసుకుని తిరుగు తున్నారని ఎద్దేవా చేశారు. సీపీఐ జాతీయ సమితి సమావేశాలు ఈ నెల 8, 9, 10 తేదీల్లో నగరంలోని దాసరి భవన్‌లో జరుగుతాయని దోనేపూడి శంకర్ తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసా కల్పించండి



విజయవాడ, సూర్య బ్యూరో : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేస్తున్న నూతన పెన్షన్ విధా నం సిపిఎస్‌ను రద్దు చేసి ఉద్యో గుల భవిష్యత్తుకు భరోసా కల్పించే వరకు ఉద్యోగులు ఐక్యపోరాట బాటను పట్టేం దుకు సిద్దంగా వున్నారని ఎపి ఎన్‌జీ వోస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, పెన్షన్ సాధన సమితి కన్వీనర్ ఎ. విద్యాసాగర్ తెలిపారు. గురువారం ఏర్పాటు సమావేశంలో కన్వీనర్ విద్యాసాగర్ మాట్లాడుతూ సిపిఎస్ విధానం అమలు చేయడం వల్ల రాష్ట్రంలో ఒక లక్ష 66 వేల మంది ఉద్యోగుల భవిష్యత్తు అగమ్య గోచరంగా తయారయిందన్నారు. సిపిఎస్ విధానం పర్యవసానాలు రోజు రోజుకి వెలుగులోకి వచ్చి ఉద్యోగులను ఆందోళనకు గురి చేస్తుందన్నారు. దీని వల్ల దేశవ్యాప్తంగా దాదావు 56 లక్షల మంది ఉద్యోగులు ఆర్థికంగా నష్టపోతు న్నారన్నారు. సి.పి.యస్ విధానాన్ని రద్దు చేయాలని 9న తాలూకా కేంద్రాలలో నిర్వహించే మహాధర్నా కార్యక్రమాలను విజయవంతం అయ్యేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విద్యాసాగర్ పిలుపునిచ్చారు. అనంతరం "పెన్షన్ సాధన సమితి" జిల్లా కమిటీ ఎకగ్రీవ ఎన్నిక జరిగింది. ఈ సమా వేశంలో నాయకులు ఎ.సాంబశివరావు, ఎస్పీ మనోహర్‌కుమార్, డి.శ్రీను, బి. ప్రదీప్, ఎం.శ్రీను, బిన్ని, కె. పోతురాజు వివిధ శాఖలకు చెందిన ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సర్ లూయిూ బ్రెయిలీ 209వ జన్మదిన వేడుకలు

- స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత

విజయవాడ, సూర్య బ్యూరో : అవయవ లోపంతో బాధపడేకన్నా దానిని ఒక ఛాలెంజ్‌గా తీసుకుని జీవితంలో ముందుకు సాగుతూ అనుకున్న లక్ష్యాలను సాధించడంలో విభిన్న ప్రతిభావంతులకు బ్రెయిలీ లిపి చాలా ఉపయుక్తకరంగా ఉంటుందని స్త్రీ, శిశు సంక్షేమం, విభిన్నప్రతిభావంతుల, హిజ్రాల, వయో వృద్ధుల సంక్షేమ శాఖల మంత్రి పరిటాల సునీత తెలిపారు. గురువారం అంధుల లిపి ప్రధాత సర్ లూయిూ బ్రెయిలీ 209వ జన్మదిన వేడుకల కార్యక్ర మంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ అంధుల కొరకు లిపిని కనుగొన్న లూయిూ బ్రెయిలీ జన్మదిన వేడుకలు ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవ త్సరం జనవరి 4న చేసుకుంటున్నారన్నారు. గత సంవత్సరం అనంతపురంలో 1500 మంది విభిన్న ప్రతిభావంతులతో కార్యక్రమాన్ని నిర్వహించా మన్నా రు. లూయిూ బ్రెయిలీ జన్మదిన వేడుకల ముఖ్య ఉద్దేశ్యం విభిన్న ప్రతిభావంతుల సమస్యలు అర్థం చేసుకుని వారి హక్కులు పరిరక్షిస్తూ సమాజంలో హుందాగా జీవించుటకు అన్ని వర్గాల సహాయ సహ కారాలు పెంపొందించే విధంగా నిర్వహిస్తున్నామన్నారు. లూయిూ బ్రెయిలీ తనకు కన్నులు కనిపించడం లేదని ఒక్కరోజు కూడా ఆలోచించకుండా అందరికీ మోడల్‌గా ఉండే విధంగా బ్రెయిలీ లిపిని సృష్టించారన్నారు. కనులు కనిపించకపోయినా కనులు ఉన్న వారికన్నా అధికంగా ప్రదర్శనలు ఇవ్వడం వారి ఆత్మస్థైర్యానికి నిదర్శనమ న్నారు. సమాజంలో వారు ఇబ్బందులు పడకూ డదే ఉద్దేశ్యంతో అందరితో సమానంగా ల్యాప్‌టాప్‌లు అందిస్తున్నామన్నారు. విభిన్న ప్రతిభావంతుల సమస్యలకు సంబంధించిన ఫైల్స్‌ను త్వరలోనే కార్యదర్శితో సమీక్ష చేసి పరిష్కా రం చేస్తామన్నారు. డిగ్రీ, పీజీ చదివిన వారికి ల్యాప్ టాప్‌లు ఇచ్చే విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి నిర్ణయం తీసుకుంటా మన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విభిన్న ప్రతిభావంతులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటారని తెలియజేశారు. ఏ శాఖలో ఎన్ని విభిన్న ప్రతిభా వంతుల ఉద్యోగాలు ఉన్నాయో పరిశీలించి అర్హులైన వారికి దక్కేలా చర్యలు చేపడతామన్నారు.

ఆర్పీడీ యాక్ట్‌కి సంబంధించి సర్వీస్ రూల్స్ పై కార్యదర్శితో మాట్లాడి చర్య లు తీసుకుంటామన్నారు. ఓ.ఎన్.జి.సి సహకారంతో రూ.20 లక్షల ఏర్పాటు చేసిన కృత్రిమ కాళ్లు, చేతులను మంత్రి అందించారు. అనంతరం మంత్రి చేతుల మీదుగా ఐదుగురికి ల్యాప్‌టాప్‌లు అందించారు. విభిన్న ప్రతిభావం తుల, హిజ్రాల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉమ్మడి రాష్ట్రంలో కూడా విభిన్న ప్రతిభావంతులకు ఎన్నో అవకాశాలు కల్పించారని అందులో రిజర్వే షన్లు ఈ ప్రభుత్వ కాలంలోనే ప్రారంభ మయ్యాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అంధుల జనాభా 2,03,167 మంది ఉన్నారని, బ్యాక్‌లాగ్ ఖాళీలను ప్రభుత్వం మార్చి 31, 2018 లోపు భర్తీ చేసే విధంగా సమయాన్ని పెంచిందన్నారు. ఈ



కార్యక్రమంలో లూయిూ బ్రెయిలీ జన్మదిన వేడుకల కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ కమీషనర్, మేనేజింగ్ డైరెక్టర్ కర్రి రాజ భౌమ హరి నారాయణ చక్రవర్తి, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అరుణ్ కుమార్, విభిన్న ప్రతిభావంతుల ఉద్యోగ సంఘం అధ్యక్షులు కె.రవీంద్రబాబు, కార్యదర్శి సుబ్బయ్య, సెంట్రల్ యూనివర్శిటి ఆసిస్టెంట్ ప్రొఫెసర్ అన్నవరం, 13 జిల్లాల నుండి విభిన్న ప్రతిభావంతులు తదితరులు పాల్గొన్నారు.

6న ఏపీసీఆర్‌డీఏ సదస్సులు



విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీసీ ఆర్‌డీఏ) ఆధ్వర్యంలో జనవరి 6 తేదీన ఉదయం 11 గంటలకు, మధ్యాహ్నం 3 గంటలకు, మందడం, నీరుకొండ గ్రామాలలో సదస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ చెరుకూరి శ్రీధర్ తెలిపారు. వరద నియంత్రణ చర్యలకి సంబంధించిన సామాజిక ప్రభావ అంచనా–పునరావాస కార్యాచరణ ప్రణాళిక, వరద నియంత్రణ చర్యలకి సంబంధించిన పర్యావరణ ప్రభావ అంచనా–పర్యావరణ నిర్వహణ ప్రణాళికల నివేదికలపై నిర్వహిస్తున్న ఈ సదస్సులలో ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతి నిధులు, మేధావులు, ప్రకతి ప్రియులు, సంఘసేవకులు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొని తమ సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. మరిన్ని వివరాలు ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీసీ ఆర్‌డీఏ) వెబ్‌సైట్‌లో పొందు పరచడం జరిగిందన్నారు.

దళితుల దాడులపై స్పందించండి : పిసిసి



విజయవాడ, సూర్య బ్యూరో : దేశవ్యాప్తంగా దళితులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న దాడు లు సంఫ్ పరివార్ శక్తుల బరి తెగింపునకు నిదర్శ నం అని ఏపిసిసి ప్రధాన కార్యదర్శి మీసాల రాజే శ్వర రావు, అధికార ప్రతినిధి వి. గురునాథం మండి పడ్డారు. మహారాష్ట్రలోని కొరెగావ్ గ్రామంలో దళి తులపై జరిగిన దాడులకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో తుమ్మలపల్లి కళాక్షేత్రం ఎదుట అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. శాంతియుతంగా 200 సంవత్సరాల నుంచి ప్రతిఏటా దివంగత నాయకులను స్మరించుకుంటూ కార్యక్రమాలు చేస్తున్న దళితులపై అన్యాయంగా బిజెపి మతతత్వ, ఆర్ఎస్ఎస్, భజరంగదళ్ కార్యకర్తలు కుట్ర పూరితంగా దళితులపై దాడులకు తెగబడటాన్ని తీవ్రంగా ఖండించారు. ఆహార అలవాట్లమీద దళితులను ఒక పక్క చంపుతూ మరో పక్క మైనార్టీలను కూడా చంపటాన్ని రోజు రోజుకి బిజెపి ప్రభుత్వ అండదండలతోనే దేశ వ్యాప్తంగా దాడులు జరుగుతున్నారు. నిరసన కార్యక్రమంలో ఏపిసిసి ప్రధాన కార్యదర్శి, అధికార ప్రతినిధి వి. గురునాథం, వెన్నా రమేష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, కుర్షిదా, శ్రీలక్ష్మి, ప్రమీలా గాంధీ, నగర బిసి సెల్ చైర్మన్ దుర్గాప్రసాద్ తదితరులున్నారు.

ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ శిఖరాగ్ర సమావేశం

విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమను రాష్ట్రంలోని రైతుల ప్రయోజనం కోసం మరింత సమర్థవంతంగా అమలు చేసే దిశలో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం జరిగిన వుడ్ ప్రాసెసింగ్ ఇం డస్ట్రీ శిఖరాగ్ర సమావేశం 2018 మూడు రోజుల ప్రదర్శనలో ఆయన మాట్లా డుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సమర్థవంతంగా మోగా వుడ్ పార్క్, శీతల గొలుసు కార్యక్రమాలను అభివృద్ధి చేసి ఆహార ప్రాసెసింగ్ యూనిట్ల విస్తరణకు చర్యలు చేపడుతున్నామన్నారు. 351 ఒప్పందాల ద్వారా రు. 10 వేల 551 కోట్ల పెట్టు బడిని సాధించగలిగామని రాబోయే 5 సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌లో సమగ్ర మైన పాలసీలను అమలులోకి తీసుకురాగలుగుతున్నామన్నారు. ఆహార ఉత్ప త్తులు వృథాను తగ్గించడం ద్వారా రైతులు పండించే పంటకు సరైన ఆదా యాన్ని అదనంగా అందించడం సాధ్యమవుతుందన్నారు. ఈజ్ ఆఫ్ డ్యూయింగ్ బిజినెస్‌లో ఆంధ్రప్రదేశ్ మొదటిస్థానంలో నిలుస్తోందని ఆహార ప్రాసెసింగ్ విభాగాల ఏర్పాటు, విస్తరణ కోసం నోడల్ ఏజెన్సీ ద్వారా పర్యవేక్షణ కోసం నోడల్ ఏజెన్సీలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఇప్ప టికే 2 వందల ప్రాజెక్టులను రూ. 6 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో ఏర్పాటయ్యాయని వాటి ద్వారా 50 వేల మంది ప్రజలకు ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించే దిశలో సింగిల్ డస్క్ విధానాలో 21 రోజులలో అనుమతులను మంజూరు చేస్తున్నామన్నారు. వ్యవ



సాయ రంగంలోని ఆంధ్రప్రదేశ్ సామర్థ్యం క్రమ క్రమంగా హార్టీకల్చర్, ఆక్వా కల్చర్ రంగాల వైపు అడుగువేస్తున్నాయన్నారు. వ్యవసాయ రంగంలో నాలుగు శాతం కంటే తక్కువ వృద్ధిరేటు ఉంటే వుడ్ ప్రాసెసింగ్ ద్వారా ఆ స్థాయిని 8 శాతానికి వృద్ధిని సాధించగలుగుతామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రధానంగా వ్యవసాయ ఆధారిత రంగంపై ఆధారపడి 27 నుంచి 29 శాతం వృద్ధి సాధి స్తుంటే దేశ స్థాయిలో ఆ శాతం 16 శాతంగా వుందన్నారు. వుడ్ ప్రాసె సింగ్ విభాగ కార్యదర్శి ముఖ్యమంత్రి కార్యదర్శి గిరిజా శంకర్ మాట్లాడుతూ ఆహార

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్

ఉత్పత్తి వినియోగంకు అనుగుణంగా అధునాతన పద్ధతులకు అను గుణంగా ప్రాసెసింగ్ ఏర్పాటు చేయాల్సి వుందన్నారు. వుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ అభి వృద్ధిలో ప్రాథమిక రంగాన్ని పారిశ్రామిక రంగంగా రూపు దిద్దాల్సిన అవశ్యకత వుందన్నారు. కస్టమ్స్ కమీషనర్ కోక సుధ మాట్లాడుతూ వుడ్ ప్రాసెసింగ్ పరి శ్రమ ద్వారా జరిగే ఉత్పత్తులకు ఎక్స్‌పోర్ట్ సామర్థ్యం గణనీయంగా ఉంటుం దన్నారు. ఎక్స్‌పోర్ట్‌లో జీఎస్‌టి అమలు పన్నుల చెల్లింవు వంటి అంశాలు సరళీ కృత విధానాలో అమలు చేయడం జరుగుతోందన్నారు. స్థానిక మార్కెట్‌లో కంటే ఎక్స్‌పోర్ట్ రంగం ద్వారానే లాభాలు గణనీయంగా పెరిగి ఎక్కువ స్థాయిలో ఆదాయాన్ని పొందే వీలు ఉంటుందన్నారు. జిఎస్‌టివల్ల మధ్యతరహా పరిశ్ర మల రంగంలో 75 శాతం మేర, చిన్నతరహా పరిశ్రమల రంగం లో 100 శాతం మేర లబ్ధి పొందగలుగుతారని ఆమె తెలిపారు. ఫ్యాట్‌సి అధ్యక్షులు గౌర శ్రీనివాస్ మాట్లాడుతూ రెండు రోజులపాటు సెమినార్లు, ఒక రోజు స్టాల్స్ ప్రద ర్శన శిఖరాగ్ర సమావేశం వురస్కరించుకుని ఏర్పాటు చేశామన్నారు. జనవరి 4 నుండి 6 వరకు శిఖరాగ్ర సమావేశంను పెద్దఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో వుడ్ ప్రాసెసింగ్, డెవలప్ కమిటీ చైర్మన్ భాస్కరరెడ్డి, ఫ్యాట్‌సి సెక్రటరీ జనరల్ టిఎస్ అప్పారావు, ఫ్యాట్‌సి వైస్ ప్రెసిడెంట్ కరుణేంద్ర యస్.జాస్తి, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.

'జన్మభూమి-మాఊరు' కార్యక్రమం

సాధ్యమైనంత త్వరగా వినతులను పరిష్కరించాలి

విజయవాడ, సూర్య బ్యూరో : 2వ తేదీ...


యాక్టివిటీ ఎ మొత్తం వచ్చిన వినతులు : 67,003, మొత్తం పాల్గొన్న ప్రజల సంఖ్య : 3,53,241, రేషన్ కార్డుల పంపిణీ : 13,943, కొత్తగా మంజూరు చేసిన పింఛన్లు : 7,953, ఇళ్ల స్థలాల పంపిణీ : 2,567, వివిధ రకాల పనిముట్ల పంపిణీ : 2,368, నిర్వహిం చిన హెల్త్ క్యాంపులు : 1,180, నమోదు చేసు కున్న రోగుల సంఖ్య : 68,021, నిర్వహించిన వెటర్నరీ క్యాంపులు : 2,095, యాక్టివిటీ బి వివిధ రకాల పోటీలు, కార్యక్రమాల్లో విజేత లకు బహుమతులు : 7,410.

3వ తేదీ...

యాక్టివిటీ ఎ మొత్తం వచ్చిన వినతులు : 1,65,841, మొత్తం పాల్గొన్న ప్రజల సంఖ్య : 8,47,470, రేషన్‌కార్డుల పంపిణీ : 35,277, కొత్తగా మంజూరు చేసిన పింఛన్లు : 16,747, ఇళ్ల స్థలాల పంపిణీ : 4,494, వివిధ రకాల పనిముట్ల పంపిణీ :3,468, నిర్వహించిన హెల్త్ క్యాంపులు : 2,915, నమోదు చేసుకున్న రోగుల సంఖ్య : 1,65,523, నిర్వహించిన వెటర్నరీ క్యాంపులు : 9,162, యాక్టివిటీ బి వివిధ పోటీలు, కార్యక్రమాలలో విజేతలకు బహుమతులు : 35,217.

4వ తేదీ...

యాక్టివిటీ ఎ ఈరోజు ఇప్పటివరకు అందిన



సమాచారం ప్రకారం మొత్తం వచ్చిన వినతులు : 67,726, మొత్తం పాల్గొన్న ప్రజల సంఖ్య : 3,31,615, రేషన్ కార్డుల పంపిణీ : 10,588, కొత్తగా మంజూరు చేసిన పింఛన్లు : 6,059, ఇళ్ల స్థలాల పంపిణీ : 2,359, వివిధ రకాల పనిముట్ల పంపిణీ : 4,290, నిర్వహిం చిన హెల్త్ క్యాంపులు : 1,161, నమోదు చేసు కున్న రోగుల సంఖ్య : 75,133, నిర్వహించిన వెటర్నరీ క్యాంపులు : 1,813, యాక్టివిటీ బి వివిధ పోటీలు, కార్యక్రమాలలో విజేతలకు బహుమతులు : 11,522. 2, 3, 4 తేదీలు కలిపి మొత్తం 3 రోజులు వచ్చిన వినతులు : 3,00,570, మొత్తం 3 రోజుల్లో జన్మభూమి గ్రామసభలకు ప్రజల సంఖ్య : 15,32,336, అత్యధికంగా గృహనిర్మాణం, రేషన్ కార్డులు, పెన్ష న్లుకు సంబంధించి వినతులు ఎక్కువ. వీటన్నింటిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమో దు. సాధ్యమైనంత త్వరగా ఈ వినతులను పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

చంద్రన్న సారథ్యంలో నవ్యాంధ్ర ప్రగతి పథం

- లోటు బడ్జెట్‌లోనూ సంక్షేమ పథకాలు అమలు
- రూ 1600 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు
- స్వచ్ఛాంధ్రప్రదేశ్‌ను ప్రవేశపెట్టిన చంద్రబాబు దేశానికే ఆదర్శం
- సంతోషంగా జరుపుకోవాలనే చంద్రన్న సంక్రాంతి కానుకలు
- తాళ్ళూరు, ముండ్లమూరు మండలాల్లో 'జన్మభూమి - మా ఊరు'లో రాష్ట్ర మంత్రి శిద్ధా
- లబ్ధిదారులకు చంద్రన్న భీమా, సంక్రాంతి కానుకలు
- మహిళలకు కుట్టు మిషన్లు పంపిణి
- తెలుగింటి మహిళలు ఆత్మ గౌరవంతో జీవించాలనే లక్ష్యంతో 100 వోడీఎఫ్‌కు కృషి

ఒంగోలు, సూర్యప్రతినిధి : తాళ్లూరు మండలంలోని మన్నేపల్లి గ్రామంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ కార్య క్రమంలో మంత్రి శిద్ధా రాఘవరావు ముఖ్య అతిథిగా హాజరైయ్యా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రూ. 16500 కోట్ల లోటు బడ్జెట్‌లో ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నవ్యాంధ్రను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. రైతు, డ్వాక్రా, రుణాలు మాఫీ చేసి చరిత్ర సృష్టించారన్నారు. ప్రభుత్వం రనైతు సాదికారిత ఏర్పాటు చేసి రైతులకు రుణ మాఫీ చేస్తామన్నారు. అంతే కాకుండా ఎస్సీ కార్పొరేషన్, కాపు కార్పొరేషన్ బ్రహ్మణ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఎంతో మంది ఆర్థికోన్నతికి పాటుపడిన ప్రభుత్వం టిడిపి ప్రభుత్వం అన్నారు. చంద్రన్న భీమా నిరుపేదలకు ధీమా అన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రభుత్వం ప్రజా మన్నలు అందుకున్నారన్నారు. ప్రతీ పేదవాడు పండుగలను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో రూ 350 విలువ చేసే చంద్రన్న సంక్రాంతి కానుకలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే దర్శి నుంచి చీమకుర్తికి డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తి దశలో ఉందన్నారు. మోగిలి గుండాల చెరువు రిజర్వాయర్ చేస్తున్నమన్నారు. నాపై నమ్మకంతో గెలిపించారు. అందుకే ప్రతీ ఒక్క ప్రాంతం సుందరంగా తీర్చిదిద్దుతున్నా మన్నారు. అలాగే మోగిలి ఉండాల రిజర్వాయర్ రూ 25 కోట్లతో హెచ్చించి పూర్తి చేసి సత్తా నాకుందన్నారు. అలాగే డ్రైవింగ్ స్కూల్‌కు ఏర్పాటు చేశాం, రూ




2 కోట్లతో మినిస్టేడియం రూ 2 కోట్లతో పార్కు ఏర్పాటుచేశామని వివరించారు. నిరుపేదలకు అండగా ప్రభుత్వం ఉందన్నారు. లబ్ధిదారులకు చంద్రన్న భీమా, సంక్రాంతి కానుకలు అందజేశారు.


ఈ కార్యక్రమంలో ఎండీవో రాజేష్‌బాబు, ఎంఆర్‌వో కేవీ కృష్ణరావు, మండల పార్టీ అధ్యక్షులు సాగం కొండారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మనం రమేష్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు షేక్ కాలేష వాలి మనేపల్లి సమర, ఓబుల్‌రెడ్డి, గోపిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, దర్శి కన్సటెన్సీ అధికారి బీ రవి, ఎంఇవో జీ సుబ్బయ్య, ఎంపీపీ జీ మోషే, గ్రామాల ప్రజలు ఉన్నారు.

ప్రసార మాధ్యమాల్లో వస్తున్న వార్తలు అవాస్తవం


ఖండించిన వేదాంత హాస్పటల్స్ ఎం.డి డాక్టర్ సిహెచ్ రామకృష్ణ




అమరావతి, సూర్య బ్యూరో : కిడ్నీ రాకెట్ వ్యాపారం అంటూ ప్రసార మాధ్యమాల్లో వస్తు న్న కథనాలను వేదాంత హాస్పటల్స్ ఎం.డి సిహెచ్ రామకృష్ణ ఖండించారు. తమకు సం బంధం లేని అంశాన్ని బలవంతంగా అంట గట్టే ప్రయత్నం చేస్తున్నామని ఆరోపించారు. తమ ఛానల్స్ రేటింగ్ కోసం గుడ్డ కాల్చి వేదాంత హాస్పటల్స్ మోహాన వేశారని మండిపడ్డారు. నిజానికి మీడియాలో ఆరోపిస్తున్న సదరు రోగి శివనాగేశ్వరరావు వేదాంత వైద్య శాలలో ఎలాంటి కిడ్ని మార్పిడి ఆపరేషన్ జరగలేదని తేల్చి చెప్పారు. అయితే అతను తమ హాస్పటల్‌కి వచ్చిన మాట వాస్తవమేనని అంగీకరించారు. తమ వద్దకు వచ్చే సరికి అతని రెండూ కిడ్నీలు పూర్తిగా ఫెయిలైనట్లు తెలిపారు. బంధువుల్లో ఎవరైనా కిడ్నీ డోనర్ ఉంటే తెచ్చుకోమని తాము సూచించినట్లు వివరించారు. బంధువులు లేరని అతను తెలిపిన పిమ్మట బయటి వ్యక్తుల నుంచి కిడ్నీ దానం పొందేందుకు అవసరమైన గుంటూరు గవర్నమెంట్ హాస్ప టల్ కమిటి అనుమతి కోసం శివనాగేశ్వరరావుకు సంబంధిత లెటర్ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఇక ఆ తర్వాత వేదాంత హాస్పటల్ బయట జరిగే అవకతవకలకు తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసారు. అది సరి చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులదే తప్ప తమది కాదని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే వ్యవహరించిన తమ వేదాంత హాస్పిట ల్‌కి, కిడ్నీ రాకెట్ వ్యాపారానికి సంబంధం ఏమిటన్నది ఎలక్ట్రానిక్ మీడియానే ప్రజలకు వివరించి చెప్పాలని డా. రామకృష్ణ డిమాండ్ చేసారు.



సూర్య
విహారి



సూర్య
హైదరాబాద్
శుక్రవారం
5 జనవరి 2018



తెలుగువాడి కాశ్మీరం

లంబసింగి చూసొద్దాం!!


దట్టంగా కమ్ముకున్న పొగమంచు...ఓవైపు ఇంకా కురుస్తున్న మంచు తుంపరులు...ఈడ్చికొట్టే అతిచల్లని గాలులు...ఒకవైపు వలస పూల సోయగాలు...మరోవైపు ఆకుపచ్చని హరితారణ్యం అందాలు.... అంతా ప్రకృతి సోయగాల మయం...వెరసి అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణం...ఇవన్నీ చూడాలంటే ఏ స్విట్జర్లాండ్‌కో...కనీసం కాశ్మీర్ కో వెళ్లాలనుకుంటున్నారో...అవసరం లేనేలేదు...మన ఆంధ్రప్రదేశ్లోనే అలాంటి ప్రదేశం ఒకటుంది...అందుకే దాన్ని ఆంధ్రా కాశ్మీర్ అంటారు. అదే లంబసింగి..., ఆంధ్రాకాశ్మీర్ లంబసింగికి పర్యాటకులు పోటెత్తారు. సెలవులన్నీ కలసి రావడంతో ఈ అతి శీతల ప్రాంతానికి ప్రకృతి ప్రేమికులు తరలివచ్చారు. ఎక్కడెక్కడి నుంచో పర్యాటకులు ఇంకా ఇక్కడకు వెల్లువలా వస్తూనే ఉన్నారు ఎక్కడ ఈ లంబసింగి..., ఎక్కడ ఈ లంబసింగి..., విశాఖ జిల్లాలో సముద్ర మట్టానికి 3500 అడుగుల ఎత్తులో ఉంది ఈ లంబసింగి. చింతపల్లి వెళ్లే మార్గంలో నర్సీపట్నం దాటిన తర్వాత 60 కిలోమీటర్ల దూరంలో ఉంది ఈ ప్రాంతం. నాలుగేళ్ల క్రితం ఒక్కసారిగా వాతావరణం సున్నా డిగ్రీలకు పడిపోవడంతో అప్పట్నుంచి ఈ ప్రాంతం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. లంబసింగిలో ఇప్పుడు కూడా కనిష్ట ఉష్ణోగ్రతలే నమోదవుతున్నాయి.

లంబసింగి అనగానే గజగజా వణికించే చలి గుర్తుకొస్తుంది. ఎందుకంటే, అక్కడి చెట్లకు మంచు ముత్యాల్లా కాస్తాయి. తెల్లని మంచు తెరల మధ్య ఆ చిన్ని మన్యం మంచి ముత్యంలా మెరిసిపోతోంది. రోజులో కొన్ని గంటలు కనిపించే సూర్యుడు కూడా వెన్నెల కురిపించే చంద్రునిలా ఆహ్లాదపరుస్తాడు. పొగమంచు చేసే మ్యాజిక్ కారణంగా మన్యం మంచుతో ముద్దయిపోయినట్లు కనిపిస్తుంది. దట్టమైన అడవీ మార్గంలో పచ్చని చెట్లు.. కొండకోనలు.. వాటి మధ్య సేదదీరేలా కనిపించే పల్లెలు. ఈ అపురూప దృాఎశ్యాలు చూసేందుకు రెండు కళ్ళూ సరిపోవు. ప్రకృతి ప్రేమికులు రెక్కలు కట్టుకు వాలిపోతున్న ఆ గిరిపల్లెను ఈ వారం 'జర్నీ'లో.. పలకరించొద్దాం పదండి!!, విశాఖపట్నం జిల్లా చింతపల్లి మండలంలో ఉంది లంబసింగి. సముద్రమట్టానికి 1355 మీటర్ల ఎత్తులో, అతి తక్కువ జనాభా ఉన్న ఈ పల్లె ప్రకృతి అందాలను తనలో దాచుకుంది. ఈ గ్రామాన్ని చేరుకోవాలంటే నర్సీపట్నం మీదుగా ప్రయాణించాలి. విశాఖపట్నం నుంచి నర్సీపట్నం కేవలం 110 కిలోమీటర్ల దూరం. అక్కడి నుంచి లంబసింగి వెళ్ళేందుకు ఆర్టిసి బస్సులు, ప్రయివేటు వాహనాలు అందుబాటులో ఉంటాయి. నర్సీపట్నం నుంచి లంబసింగి గ్రామానికి సుమారు 30 కిలోమీటర్లు ఉంటుంది. ఎత్తయిన కొండల నడుమ వంపులు తిరుగుతూ వెళ్ళే ఘాట్రోడ్డులో ప్రయాణం అంటే ఆ అనుభవాన్ని మాటల్లో వర్ణించలేం. ఈ దారిలో ప్రయాణం ప్రకృాఎతి ప్రేమికులకు కన్నుల పండుగలా ఉంటుంది. కొంత దూరం ప్రయాణం తర్వాత అదే దారిలో హోయలొలికించే జలపాతాన్ని చూడొచ్చు. ఘాట్ రోడ్డును ఆనుకుని ఉన్న అమ్మవారి ఆలయం దగ్గర నుంచి కాళి నడకన కిందకు దిగాల్సి ఉంటుంది. కొంత దూరం నడిచాక అలసటను దూరం చేసేట్టుగా యాభై అడుగుల ఎత్తు నుంచి జాలువారే జలధార తారసపడుతుంది. చల్లని ఆ స్వచ్ఛమైన నీరు పాదాలను తాకినప్పుడు ప్రకృతి ప్రపంచంలో సేదదీరినట్లు అనిపిస్తుంది. సమయం గడుస్తున్నా సూర్యుడు సైతం చంద్రునిలా చల్లదనాన్ని కురిపిస్తున్నాడా? అనే అనుభూతి కలుగుతుంది. అలా మంచుతెరలు చీల్చుకుంటూ చేసే పయనం ఎంతో ముచ్చట గొలుపుతుంది. దారి ఆరంభంలో పెద్దగా చలి ఉండనప్పటికీ రానురానూ పెరుగుతూ వస్తుంది. అంటే, లంబసింగి ప్రాంతానికి చేరువైనట్లే.

ఉష్ణోగ్రతలు 4డిగ్రీలకు లోపలే ఉండటంతో ఏజెన్సీ ప్రాంతంలో బాగా దట్టంగా పొగమంచు కమ్ముకుంటోంది., పర్యాటకుల సందడే సందడి..., దీంతో ఎక్కడెక్కడి ప్రకృతి ప్రేమికులు లంబసింగి దారిపడుతున్నారు. ఇక లంబసింగి ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటలకే పర్యాటకులతో జాతరని తలపించింది. శనివారం రాత సొంత, ప్రైవేటు వాహనాల్లో వచ్చి గుడారాలు వేసుకొని రాత్రంతా జాగారం చేశారు. దట్టంగా కురుస్తున్న పొగమంచును ఆస్వాదిస్తూ ఆహ్లాదంగా గడిపారు. సూర్యోదయం కోసం ఎదురు చూస్తూ కొంతమంది పర్యాటకులు కట్టెలు, కిరోసిన్ వెంట తెచ్చుకుని మరీ చలిమంట వేసుకున్నారు. యువతీయువకులు ఆ నెగళ్ల చుట్టూ తిరుగుతూ ఆటపాటలతో సందడి చేశారు. ఉదయం ఆరు గంటలకు కొద్దిగా వెలుతురు రావడంతో పర్యాటకులు తమ సెల్ఫోన్లలో ప్రకృా ఎతి అందాల బ్యాక్ డ్రాప్ తో సెల్ఫీలు, గ్రూప్ ఫొటోలు తీసుకుంటూ హడావుడి చేశారు., సుదూర ప్రాంతాల నుంచి...., విశాఖ పరిసర ప్రాంతాల నుంచే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి కూడా పర్యాటకులు లంబసింగికి తరలిరావడంతో ఈ మార్గంలో రహదారులు కిక్కిరిసిపోయాయి. విశాఖపట్నం, విజయవాడ, హైదరాబాద్ నుంచే కాకుండా ఏకంగా బెంగళూరు నుంచి కూడా వాహనాల్లో లంబసింగికి పర్యాటకులు వచ్చారంటే ఈ ప్రదేశానికి ఎంత క్రేజ్ ఏర్పడిందో అర్థం చేసుకోవచ్చు. అంతేకాదు ఉదయం తొమ్మిది గంటల వరకూ పర్యాటకులు వస్తూనే ఉన్నారంటే పరిస్థితి ఎలా ఉందో అంచనా వేసుకోవచ్చు. దీనికితోడు పర్యాటక శాఖ కూడా ఈ ప్రాంతంలో మౌళిక సదుపాయాలు బాగానే కల్పించడం వల్ల పర్యాటకులు ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొనే అవకాశం లేదు., వాహనాలతో ట్రాఫిక్ జామ్..., వాహనాలతో ట్రాఫిక్ జామ్..., ఇలా పోటెత్తిన పర్యాటకులతో లంబసింగి జంక్షన్ ఉదయం ఆరు గంటల నుంచి పది గంటల వరకు కార్లతో కిక్కిరిసిపోయింది. జంక్షన్ నుంచి బురదవీధి వరకు నాలుగు కిలోమీటర్ల మేరకు వాహనాలు బారులుతీరాయి. మరోవైపు తాజంగి రిజర్వాయర్ నుంచి తాజంగి గ్రామం బీటాలైన్ వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేరకు వాహనాలు నిలిచిపోయాయి.,

ఏడాది పొడుగునా ఇదే వాతావరణం....

ఒక్క చలికాలంలోనే అనుకుంటే, పొరపాటే, ఇక్కడ ఏడాది పొడవునా, ఇదే వాతావరణం ఉంటుంది. మండు వేసవిలో ఇక్కడ టెంపరేచర్ 20 డిగ్రీలు దాటడం కష్టం అంటారు స్థానికులు. అయితే, చలికాలంలో మైనస్ డిగ్రీలకు చేరుకుంటుంది., నిత్యం భోగిమంటలే!, మైదాన ప్రాంతానికి కేవలం 30



కిలోమీటర్ల దూరంలో ఉన్న లంబసింగిలో కనిపించే వైవిధ్యభరితమైన వాతావరణం పర్యాటకులను ఆశ్చర్యంలో ముంచెత్తుతుంది. పక్కగా నడిచేవారిని సైతం గుర్తుపట్టలేనంతగా ఉంటుంది ఇక్కడి మంచు ప్రభావం. ఏటవాలు కొండలపై ఘుమ ఘుమలాడే పచ్చని కాఫీ తోటలు చూపరుల రెప్పవాల్చనీయవంటే నమ్మండి. అంతేకాదండోరు! మనకు సంక్రాంతి ముందురోజునే భోగిమంటలు కనిపిస్తాయి. ఇక్కడ మాత్రం నిత్యం భోగి మంటలు తారసపడతాయి. గ్రామంలో ఎక్కడ చూసినా ఏడాది పొడవునా చలిమంటలు కనిపిస్తుంటాయి. గిరిజన ప్రజలు ఉండే ఈ ప్రాంతంలో స్త్రీ, పురుషులిద్దరూ వ్యవసాయపనులు చేసుకుంటూ కనిపిస్తారు. గడ్డకట్టించే చలిలోనూ ఎంతో ఆప్యాయంగా సందర్శకులను పలకరిస్తారు. అలాంటి ప్రతికూల వాతావరణంలో జీవనమంటే ఓ పోరా టమనే చెప్పాలి. ఉదయం పది గంటల వరకూ సూర్యుని ఆచూకీ కనిపించదంటే ఒకింత ఆశ్చర్యానికి గురికాక తప్పదు. ఇటీవల కాలంలో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకుల తాకిడి కూడా ఎక్కువగా కనిపిస్తోంది., డ్రైవింగ్ ఓ సవాల్!, స్థానికంగా ఈ ప్రాంతాన్ని 'కొర్రుబయలు' అని పిలుస్తారు. ఈ పేరు వెనుక చిన్న కథ ఉంది. కొర్రు అంటే బిగుసుకుపోవడం, బయలు అంటే బయట అని అర్థం. ఓసారి గ్రామానికి వచ్చిన ఓ వ్యక్తి ఆరుబయట చలిలో కూర్చుని బిగుసుకుపోయాడట. అప్పుడు ఆ వ్యక్తికి పెట్టిన పేరే కొర్రుబయలు. కాలక్రమేణా ఈ పేరు తెరమరుగై, లంబసింగిగా మారిందని స్థానికులు చెబుతున్నారు. విశాఖపట్నం, నర్సీపట్నం నుంచి వచ్చే వాహనాల డ్రైవర్లు ఈ రోడ్డు మార్గంలో ప్రయాణమంటే చాలా అప్రమత్తంగా వ్యవహరిస్తారు. నిత్యం కురిసే పొగమంచు ప్రభావం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక, ఈ మార్గంలో అనేక ప్రమాదాలు జరిగాయి. అందుకే ఈ రహదారిలో డ్రైవర్లు నిత్యం అప్రమత్తంగా ఉంటారు. పర్యావరణ సమతుల్యం కారణంగా ఇటీవల లంబసింగి ప్రాంతం ప్రాచుర్యం పొందుతోంది.

ఎన్నో ప్రకృతి అందాలను తనలో దాచుకుని పర్యావరణ ప్రేమికులను ఆకర్షిస్తోన్న లంబసింగిని పర్యాటక ప్రాంతంగా గుర్తించడంలో మాత్రం అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది.

వసతులు కరువు

ఇంతటి అద్భుతమైన ప్రదేశాన్ని చూసిన పర్యాటకుల ఆనందానికి అవధులే ఉండవు. అయితే.. ఇక్కడే స్టే చేసి ప్రకృతి అందాలను మరింత ఆస్వాదించాలనుకున్న పర్యాటకులకు.. ఇక్కడి పరిస్థితు లు నిరాశ పరుస్తున్నాయి. ఉండేందుకు సరైన వసతులు లేకపోవడంతో పర్యాటకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి వాతావరణాన్ని పర్యాటకులు ఎంతగానో ఎంజాయ్ చేస్తుంటారు. ఇలాంటి ప్రాంతం మన రాష్ట్రంలో ఉండడం మన అదృష్టం అంటున్నారు పర్యాటకులు. ఇక్కడే వుట్టి పెరిగినా... ఇంతవరకు ఇలాంటి అందాలను ఆస్వాదించకపోవడం బాధాకరంగా ఉందంటున్నారు పలువురు పర్యాటకులు. అయితే.. ఇంత చక్కని ప్రదేశంలో సరైన వసతులు లేవంటున్నారు పర్యాటకులు. ప్రభుత్వం వసతులు కల్పిస్తే లంబసింగి వచ్చే పర్యాటకుల సంఖ్య ఇంకా పెరుగుతుందంటున్నారు. ఇక్కడ రాత్రివూట విడిది చేసేందుకు ఎలాంటి సౌక ర్యాలూ ఉండవు. నీరు, ఆహారం వంటివి ముందుగానే సిద్ధం చేసుకోవాలి. చలిని తట్టుకునేందుకు తగు జాగ్రత్తలు తీసుకుంటే, పర్యటనను పూర్తిగా ఆస్వాదించవచ్చు. రెండు మూడురోజులు పర్యటించాలని భావించేవారికి ఇక్కడికి ముప్పై కిలోమీటర్ల దూరంలో ఉన్న నర్సీపట్నంలో హోటల్స్, లాడ్జిలు అందుబాటు ధరలలో ఉంటాయి. ఇక్కడే సందర్శకులు విడిది చేసేలా శాశ్వత నిర్మాణాలు చేపట్టాలని పర్యాటకులు కోరుతున్నారు. తొలి సారి విచ్చేసి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న పర్యాటకుల అనుభూతి అనిర్వచనీయం. ఇక్కడ సరైన వసతులు లేకపోయినప్పటికీ... పర్యాటకులంతా రాత్రి సమయాల్లో టెంట్లు వేసుకుని ఎంజాయ్ చేస్తున్నారు. ముఖ్యంగా వీకెండ్ డేస్ను ఇక్కడ సెలబ్రేట్ చేసుకుంటున్నారు., మంచు సోయగాలతో పాటు... వలస పూల సుగంధ పరిమళాలు టూరిస్టను అబ్బురపరుస్తున్నాయి. ప్రతి ఒక్కరూ ఈ అందాలను చూసి తీరాల్సిందేనని పర్యాటకలంటున్నారు. ఇప్పుడిప్పుడే ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రచిస్తోంది. టూరిస్టకు కోసం ఓ రిసార్ట్ను నిర్మించింది. మరికొన్ని రిసార్ట్లను ప్రైవేట్-ప్రభుత్వ భాగస్వామ్యంతో నిర్మిస్తున్నారు. ఇక్కడకు వచ్చే పర్యాటకులు తనివి తీరా ప్రకృతి అందాలను ఆస్వాదించే విధంగా ఏర్పాట్లు చేస్తోంది. అయితే... ఈ పనులు త్వరగా పూర్తి చేస్తే ఆంధ్రా కాశ్మీరం అందాలను ఆస్వాదించే పర్యాటకుల సంఖ్య ఇంకా ఎక్కువగా పెరిగే అవకాశం ఉంది.,


దీనివల్ల ఈ సీజన్లో పనులకు వెళ్ళలేకపోతున్న వారికి ఉపాధి సైతం లభిస్తుందని భావిస్తున్నారు. విశాఖ వెళ్ళే పర్యాటకులు తప్పకుండా చూడాల్సిన ప్రదేశం లంబసింగి అని ఇప్పటికే మీకు అర్థమై ఉంటుంది. మరెందుకు ఆలస్యం హ్యాపీ జర్నీ..!,





సూర్య
హైదరాబాద్
శుక్రవారం
5 జనవరి 2018
10
cinema@suryaa.com
సూర్య సినిమా

ప్రవాసులకు ప్రణామాలంటున్న పవన్



ప్రవాస తెలుగు వారు చూపిస్తున్న అభిమానానికి శిరస్సు వంచి హృదయ పూర్వక ధన్యవాదాలని అన్నారు పవన్‌కల్యాణ్. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'అజ్ఞాతవాసి'. త్రివిక్రమ్ దర్శకుడు. కీర్తిసురేష్, అను ఇమ్మాన్యుయేల్ కథానాయికలు. అనిరుధ్ రవిచంద్రన్ స్వరాలు సమకూరుస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందరేంగా పవన్ ప్రవాస తెలుగువారిని ఉద్దేశించి మాట్లాడారు.

"ప్రవాస తెలుగువారందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు. ఉన్న వూరిని వదిలి పక్క వూరికి వెళ్లి పనిచేయటం ఎంతో కష్టం. అలాంటిది రాష్ట్రాన్ని వదిలి, దేశాన్ని వదిలి.. దేశం కాని దేశంలో చదువు కోవటం, అక్కడ పనిచేయటం ఇంకా కష్టం. దాంతో పాటు ఆత్మ గౌరవం దెబ్బతినకుండా అక్కడ ఓ జీవితాన్ని ఏర్పరచుకోవడం, అక్కడ స్థానికతను సంపాదించటం ఎంత కష్టమో నాకు బాగా తెలుసు. అందుకే మీరంటే నాకు చాలా గౌరవం. మీరెక్కడున్నా మీ వెనుక మీతో పాటే నేను. అక్కడ మీకో చిన్న సమస్య ఎదురైతే ఇక్కడ కోట్ల గొంతులు మీకు అండగా నిలుస్తాయి. సరిగ్గా 18 సంవత్సరాల క్రితం 'బద్రి' సినిమా అమెరికాలోని కొద్ది సెంటర్లలో విడుదలవగానే ఏదో పెద్ద విజయంగా చెప్పారు. అలాంటిది ఈరోజు 'అజ్ఞాతవాసి' ఏ భారతీయ చలన చిత్రానికి ఇవ్వనంత భారీ విడుదల ఇస్తున్నందుకు నాకు నిజంగా ఆశ్చర్యంగా, ఆనందంగానూ ఉంది. మీరు చూపించే ఈ ప్రేమకు, గౌరవానికి శిరస్సు వంచి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను." అని అన్నారు. 'అజ్ఞాతవాసి' చిత్రాన్ని హారిక, హాసిని క్రియేషన్స్ పతాకం ఎస్.రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్నారు

మరోసారి బిగ్గరగా జై బాలయ్య అంటారు

డబుల్ యాక్షన్‌తో డబుల్ ధమాకా



-సి.కళ్యాణ్



అగ్ర కథానాయకుడు బాలకృష్ణతో సి.కళ్యాణ్ నిర్మిస్తున్న సినిమా జైసింహా మరో పది రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానుండగా.. సంచలన దర్శకుడు వి.వి.వినాయక్ దర్శకత్వంలో సాయి ధరమ్ తేజ్‌తో రూపొందిస్తున్న 'ఇంటెలిజెంట్' వచ్చే నెలలో విడుదల కోసం శరవేగంతో ముస్తాబవుతోంది. ఈ రెండూ కాకుండా సి.కళ్యాణ్ నిర్మిస్తున్నమరో చిత్రం రానా హీరోగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని సి.కళ్యాణ్ తెలుగుతోపాటు, తమిళంలోనూ నిర్మిస్తున్నారు. '1945' అనే పేరు పెట్టిన ఈ చిత్రం సమ్మర్‌లో రిలీజ్ కానుంది. ఒకేసారి మూడు మెగా ప్రాజెక్ట్స్ ఒంటి చేత్తో డీల్ చేస్తున్నారంటే దాన్ని బట్టి నిర్మాతగా సి.కళ్యాణ్ సత్తాను అంచనా వేయొచ్చు. 'జై సింహ'. ఈ నెల 12న రిలీజ్ అవుతున్న సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఆ విశేషాలు ఆయన మాటల్లోనే!

కార్యక్రమాలు అన్నీ పూర్తయినట్టే. సెన్సార్ కూడా అయిపోయింది. యు బై ఎ సర్టిఫికెట్ వచ్చింది. ఈ విషయంలో నిజంగా మా హీరో బాలకృష్ణకి థ్యాంక్స్ చెప్పాలి. చాలా బాగా సహకరించారు. ఆయన వలనే సినిమా అనుకున్నట్టు పూర్తైంది. సినిమాలో బాలకృష్ణతో పాటు నయనతార, ప్రకాష్ రాజ్, హరిప్రియల పాత్రలు చాలా కీలకం. సినిమా చూసిన తర్వాత వారి నటన, పాత్రలు గుర్తుండిపోతాయి. బాలకృష్ణ నయనతారలది సక్సెస్ ఫుల్ కాంబినేషన్. ఈసారి కూడా సక్సెస్ అవుతుంది. ఈ సినిమా స్టార్ట్ చేసే టైంకి నయనతారకు అసలు డేట్స్ లేవు. ముందు కుదరదు అన్నారు. కానీ కథ వినగానే ఓకే చెప్పి డేట్స్ అడ్జెస్ట్ చేశారు. వారిద్దరి ట్రాక్ ఆడవాళ్లకే కాకుండా మగవాళ్లకు కూడా ఎంతగానో నచ్చుతుంది. కె.ఎస్.రవికుమార్ చాలా బాగా చేశారు. ముందుగా అనుకున్నట్టే సినిమాను తీశారు. ఈ సినిమాతో ఆయన మరోసారి ప్రూవ్ చేసుకుంటారు. సినిమాలో బాలకృష్ణ డ్యాన్సుల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించాలి. ఈ విషయంలో అయనకు హ్యాట్సాఫ్ చెప్పాలి. మేమందరం వద్దన్నా కూడా కాదని ఎన్నో కష్టమైన మూమెంట్స్ చేశారు. యంగ్ హీరోలు వేసే స్టెప్స్ వేశారు. సినిమాలో హైలెట్స్ గురించి చెప్పాలంటే.. కుంభకోణంలో ఒక ఎపిసోడ్ తీశాం. అందులో 2000 మంది పురోహితులు నటించారు. ఆ ఎపిసోడ్ చాలా బాగా వచ్చింది. సినిమాకున్న హైలెట్స్‌లో అది కూడా ఒకటి. అలాగే వైజాగ్లో జరిగే ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ ఇంకా మేజర్ హైలెట్. ఇక క్లైమాక్స్ ఎపిసోడ్ అయితే అందరూ లేచి చప్పట్లు కొట్టేలా ఉంటుంది. మరొకసారి అందరూ బిగ్గరగా జై బాలయ్య అంటారు!

తాజాగా విడుదల చేసిన పోస్టర్ ని బట్టి ఈ చిత్రంలో బాలకృష్ణ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన రెండు గెటప్స్ సినిమా కథను చెప్పకనే చెబుతున్నాయి. బాలయ్య సరసన నయనతార, హరిప్రియలతోపాటు నటాషా కూడా నటిస్తుండడం తెలిసిందే. 'గౌతమీపుత్ర శాతకర్ణి' ఫేమ్ చిరంతన్ భట్ సంగీత సారధ్యంలో రూపొందిన పాటలు సినీ సంగీత ప్రియులను ఉర్రూతలూగిస్తుండడం ఈ చిత్రంపై అంచనాలు మరింత పెంచుతున్నాయి!

2018 బిలాంగ్స్ టు బన్ని

లగడపాటి శ్రీధర్



అల్లు అర్జున్, అను ఇమ్మాన్యుయేల్ జంటగా నటిస్తున్న సినిమా 'నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా'. వక్కంతం వంశీ దర్శకుడు. లగడపాటి శిరీషా శ్రీధర్ , బన్నీవాసు, కె.నాగబాబు నిర్మిస్తున్నారు. ఈ సినిమా 70 శాతం షూటింగ్ పూర్తి చేసుకుంది. ఇటీవల విడుదలైన ఫస్ట్ ఇంపాక్ట్‌కి మంచి స్పందన వస్తోంది. దీనికి సంబంధించి లగడపాటి శ్రీధర్ ప్రెస్‌మీట్ నిర్వహించారు.

ఆయన మాట్లాడుతూ 'ప్రేక్షకులకు బన్నీ మీద ఉన్న ప్రేమను నేను ప్రాక్టికల్‌గా చూశాను. మా సినిమా ఫస్ట్ ఇంపాక్ట్‌ను 29 గంటల్లో కోటి మంది చూశారు. మా టీమ్ తరవున అందుకు కృతజ్ఞతలు. అభిమానుల్లో ఈ సినిమా ఆశలు రేపింది. సినిమా అందుకు రెట్టింవుగా వస్తోంది. పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్. కొత్త కథ, అందుకు తగ్గ బాడీ లాంగ్వేజ్‌ను ఈ సినిమాలో ఆయన ఎంపిక చేసుకున్నారు. ఉత్తమ శ్రేణి సాంకేతికనివుణులు పనిచేస్తున్నారు. 2018 బన్నీ ఇయర్‌గా నిలుస్తుంది. ఇంటర్వెల్ అయ్యే సరికి హిట్ టాక్ తెచ్చుకునే సినిమాను తీయాలని నేను చాలా కలలు కనేవాడిని. అయితే ఫస్ట్ ఇంపాక్ట్‌కే ఇలాంటి టాక్ రావడం చాలా ఆనందంగా ఉంది. అత్యధిక మంది చూసిన వాటిలో మూడో వీడియోగా మా ఫస్ట్ ఇంపాక్ట్ ఉండటం ఆనందంగా ఉంది. అమీర్‌ఖాన్ తర్వాత అల్లు అర్జున్ అలాంటి ఇమేజ్‌ని తెచ్చుకుంటారనిపిస్తోంది. ఏప్రిల్ 27న సినిమాను విడుదలచేస్తాం. పాట్రియాటిక్, రొమాంటిక్, ఫ్యామిలీ, సొసైటీ యాంగిల్స్ ఉంటాయి. స్ట్రాంగ్ ఎమోషన్ కూడా ఉంటుంది. అన్నీ భాషల్లోనూ డబ్ చేద్దామని అనిపిస్తోంది. కానీ ఆయా భాషల్లో బన్నీ స్పెషల్‌గా సినిమాలు చేయాలనుకుంటున్నారు కాబట్టి, ఆయనతో మాట్లాడుదామని ఆగాను. ఈ నెల, వచ్చే నెల్లో కలిపి దాదావు 35-40 రోజులు చిత్రీకరిస్తే సినిమా పూర్తవుతుంది. మార్చికే ఫస్ట్ కాపీ వచ్చేస్తుంది. ఫారిన్ ఫైట్ మాస్టర్ కిచాతో పాటు పీటర్ హెయిన్స్, రవివర్మ, రామ్-లక్ష్మణ్ యాక్షన్ ఎపిసోడ్స్ డిజైన్ చేశారు. అవన్నీ చాలా బాగా వచ్చాయి' అన్నారు.

సంక్రాంతికి సరైన సినిమా రంగులరాట్నం



రాజ్‌తరుణ్

ఉయ్యాల జంపాల సినిమాతో రాజ్ తరుణ్‌కి తొలి అవకాశం ఇచ్చిన అన్నపూర్ణ స్టూడియోస్‌లో రాజ్ తరుణ్ నటించిన రెండో సినిమా రంగుల రాట్నం. ఈ సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సందర్భంగా రాజ్ తరుణ్ మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడారు. రంగులరాట్నం కుటుంబం అంతా కలిసి చూడదగ్గ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. మదర్ సెంటిమెంట్ బాగా వర్కవుట్ అయ్యింది. అందరికి కనెక్ట్ అయ్యే కథ ఇది. లవ్ స్టొరీతో పాటు చిన్న చిన్న ఎమోషన్స్ ఈ సినిమాలో బాగా పండాయి. ఒక మిడిల్ క్లాస్ అబ్బాయి క్యారెక్టర్ నాది. బాధ్యతలు తక్కువ ఉన్న పాత్ర ఇది. నా లుక్ ఈ సినిమాలో సహజంగా ఉంటుంది. అబ్బాయిలకు, అమ్మాయిలకు ఈ సినిమా ఎక్కడో ఒకచోట కనెక్ట్ అయ్యేలా ఈ సినిమా ఉండబోతుంది. ఆ పాయింట్ నచ్చి ఈ సినిమా చెయ్యడానికి ఒప్పుకున్నాను. అన్నపూర్ణ లాంటి పెద్ద బ్యానర్‌లో రెండోసారి వర్క్ చెయ్యడం హ్యాపీగా ఉంది. నేను తప్ప ఈ సినిమాలో నటించిన ఇతర నటీనటులు అందరూ దాదావు కొత్తవారే. ప్రతి సంక్రాంతికి మూడు నాలుగు సినిమాలు విడుదలవ్వడం సహజం. పండక్కి కుటుంబం అంతా కలిసి చూడదగ్గ సినిమా మాది. అందువల్ల మా సినిమా వేరే సినిమాలకు పోటీ అని నేను భావించను. జీవితం రంగుల రాట్నంలా తిరుగుతూ ఉంటుంది. మా సినిమాలో హీరో జీవితం కూడా అంతే. కథకు తగ్గ టైటిల్ అని భావించి ఈ టైటిల్ ఫిక్స్ చెయ్యడం జరిగింది. మా సినిమా లేడీ డైరెక్టర్ శ్రీరంజని అబ్బాయిల మనస్తత్వం చాలా బాగా అర్థం చేసుకొని సినిమా తెరకెక్కించింది. సెల్వ రాఘవన్ దగ్గర దర్శకత్వ శాఖలో వర్క్ చేసింది. తనకు కావాల్సింది తను బాగా రాబట్టుకుంది. సినిమా నేను చూశాను. నాకు బాగా నచ్చింది. సినిమా చూస్తునంతసేపు హ్యాపీగా ఫీల్ అయ్యాను. రంగుల రాట్నం సినిమా సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సెన్సార్ పూర్తి అయ్యాక విడుదల తేది ప్రకటిస్తాము!

ఏం చెబుతాడో ఏంటో?



మ్యూజిక్ డైరెక్టర్ ఆర్.పి.పట్నాయక్...తెలుగు సినీ ప్రేక్షకులకు పరిచయ అక్కర్లేని పేరు. చిత్రం, జయం, నువ్వు-నేను, సంతోషం, మనసంతా నువ్వే, నువ్వు లేక నేను లేను వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలకు సంగీతం అందించిన ఆర్.పి.పట్నాయక్. దర్శక నిర్మాతగా మారిన తర్వాత తన సంగీతంతో మ్యూజిక్ ప్రేమికులను అలరించడం తగ్గిపోయింది. అయితే సంగీత ప్రేమికుల కోసం ఆర్.పి ఇప్పుడు 'నీతో ఏదో చెప్పాలని ఉంది' అనే మెలోడీ వీడియో సాంగ్ విడుదల చేశారు. ఈ సాంగ్ ఆదిత్య మ్యూజిక్ ద్వారా మార్కెట్లోకి విడుదలవుతుంది. ప్రముఖ సంగీత దర్శకుడు కోటి పాటను విడుదల చేశారు. ఈ పాటకు సంగీతం అందించడమే కాకుండా ట్యూన్‌కు తగ్గ సాహిత్యం కూడా ఆర్.పి.పట్నాయక్ అందించడం విశేషం. ఈ సాంగ్‌ను ఆస్ట్రేలియాలో చిత్రీకరించారు. బాహుబలి సినిమాలో మమతల తల్లి.. పాటను పాడిన సత్య యామిని పాడగా, సత్య యామిని, అనుదీప్ కలిసి ఈ ఆల్బంలో నటించారు. జనవరి 5 నుంచి ఈ పాట ఆన్‌లైన్‌లో అందరికీ అందుబాటులో ఉంటుంది. ఈ కార్యక్రమంలో రఘు కుంచె, విజయలక్ష్మి, వేణు, రవివర్మ, జెమిని సురేష్, యామినీ, అనుదీప్, మనీషా, ఆదిత్య మ్యూజిక్ మాధవ్, సత్యదేవ్ తదితరులు పాల్గొన్నారు.

రగిలిపోతున్న రకుల్ ప్రీత్



తెలుగులో వరస పరాజయాలతో డీలా పడి ఉన్న రకుల్ ప్రీత్ ఆవేశంతో రగిలిపోతూ హిందీ సినిమాలపై దృష్టి పెడుతోంది. నీరజ్ పాండే దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్న రకుల్ తాజాగా అజయ్ దేవగన్ హీరోగా మరో సినిమా కూడా చేస్తోంది. అనిల్ కపూర్-మాధురి దీక్షిత్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్న 'టోటల్ ధమాల్' అనే ఈ చిత్రంలో అజయ్‌కి జంటగా నటిస్తోంది. అందువల్లే ఆమె తెలుగులో, తమిళంలో సినిమాలు చేసేందుకు కాల్షీట్స్ కేటాయించలేకపోతోంది. విజయ్‌కి జంటగా మురుగదాస్ దర్శకత్వంలో స్టార్ట్ కానున్న తమిళ సినిమాలో తొలుత రకుల్‌ని ఎంపిక చేసినప్పటికీ.. హిందీ సినిమా షెడ్యూల్ వల్ల ఆ సినిమాకి టైమ్ కేటాయించలేకపోయింది. దాంతో రకుల్ స్థానంలో కీర్తి సురేష్ ని తీసుకున్నారు. అలాగే తెలుగులోనూ రామ్ చరణ్ సినిమాకి రకుల్‌ని అనుకున్నప్పటికీ డేట్స్ ప్రాబ్లెమ్ వల్లే ఈ సినిమాకి కూడా రకుల్ సైన్ చేయలేకపోయిందని తెలుస్తోంది. అయితే.. రకుల్ హిందీ సినిమా చేస్తున్న విషయం తెలియక.. రకుల్‌ని వరసబెట్టి సినిమాల్లోంచి తీసేస్తున్నారంటూ వస్తున్న వార్తలతో రగిలిపోతున్న రకుల్.. హిందీలో తన సొగసుల సత్తా చాటి.. తన పనైపోయిందని విమర్శిస్తున్నవారికి గట్టిగా సమాధానం చెప్పాలని గట్టిగా కోరుకుంటోందని తెలుస్తోంది!

ఫిబ్రవరిలో తారామణి

డి. వి. సినీ క్రియేషన్స్ బ్యానర్‌పై యస్వంత్ మూవీస్ ప్రెసెంట్స్ సగర్వంగా సమర్పించు చిత్రం 'తారామణి' ఈ చిత్రం తమిళంలో చిన్న సినిమాగా విడుదలయ్యి బిగ్గెస్ట్ హిట్ సాధించి భారీ కలెక్షన్స్‌ను రాబట్టుకుంది. ఇప్పుడు ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల కోసం నిర్మాత డి. వెంకటేష్ అందించనున్నారు. హీరోయిన్స్ ఆండ్రియా, అంజలి ప్రధాన పాత్రధారులుగా వసంత్ కుమార్ హీరోగా నటించిన ఈ చిత్రం ప్రస్తుతం సెన్సార్ పూర్తి చేసుకొని 'ఎ' సర్టిఫికెట్ పొంది ఫిబ్రవరి నెలాఖరున ప్రేక్షకుల ముందుకు రానుంది.. ఈ సందర్భంగా నిర్మాత డి.వెంకటేష్ మాట్లాడుతూ తమిళంలో తారామణి అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. నేటి యువత ప్రవర్తనకు అద్దం పట్టేలా ఈ చిత్ర కథాంశం ఉండడంతో ప్రేక్షకులు బాగా ఆదరించారు. అందుకే ఇంతమంచి మెసేజ్ ఉన్న తారామణి చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు అందించాలనే ప్రయత్నం చేయడం జరుగుతోంది... ఈ చిత్రాన్ని అందిస్తున్నందుకు గర్వంగాను సంతోషంగానూ ఫీల్ అవుతున్నా... తమిళంలో కంటే తెలుగులో ఇంకా పెద్ద విజయం సాధిస్తుందని నమ్ముతున్నాను. ఈ చిత్రం పేరుకే డబ్బింగ్ అయినా తెలుగు యువతను ఆకట్టుకునేలా ఉంటుంది. ప్రస్తుతం ఈ చిత్రం సెన్సార్ పూర్తి చేసుకొని 'ఎ' సర్టిఫికెట్ పొందింది.. ఫిబ్రవరి నెలాఖరులో తారామణి చిత్రాన్ని విడుదల చేయనున్నాం' అన్నారు. ఈ చిత్రానికి మ్యూజిక్: యువన్ శంకర్ రాజా, డిఒపి: తేని ఈశ్వర్, కథ- దర్శకత్వం: రామ్.



నయనతార తక్షణ కర్తవ్యం?

నయనతార ప్రధాన పాత్రలో గోపి నైనర్ దర్శకత్వంలో శివ లింగ, విక్రమ్ వేధా వంటి సూపర్ హిట్ చిత్రాలను అందించి, 450 పైగా చిత్రాలను డిస్టిబ్యూట్ చేసిన ఆర్ రవీంద్రన్, నార్త్ స్టార్ ఎంటర్టైన్మెంట్స్ అధినేత శరత్ మరార్ సంయుక్తంగా ట్రైడెంట్ ఆర్ట్స్ పతాకంపై తమిళంలో నిర్మించిన ఆరమ్ చిత్రాన్ని తెలుగులో కర్తవ్యం పేరుతో విడుదల చేస్తున్నారు. ఇది ఒక పొలిటికల్ డ్రామా. నయనతార ఒక డిస్ట్రిక్ట్ కలెక్టర్‌గా నటించింది. తెలుగులో ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని క్లీన్ యూ సర్టిఫికెట్‌తో త్వరలో విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ సందర్భంగా ఆర్ రవీంద్రన్ మాట్లాడుతూ 'తమిళంలో ఈ చిత్రం సూపర్ హిట్‌గా నిలిచింది. నయనతార కెరీర్‌లోనే పెద్ద విజయం సాధించిన ఈ సినిమా తెలుగులో కూడా మంచి విజయం సాధిస్తుంది అని నమ్మకం మాకు ఉంది. పవన్ కళ్యాణ్‌తో గబ్బర్ సింగ్, సర్దార్ గబ్బర్ సింగ్ వంటి సూపర్ హిట్ చిత్రాలు అందించిన నిర్మాత శరత్ మరార్‌తో కలిసి ఈ చిత్రాన్ని విడుదల చేయటం చాలా సంతోషంగా ఉంది' అన్నారు. ఈ చిత్రానికి జీబ్రాన్ సంగీతం అందించగా.. చక్రం, డేంజర్, కృష్ణార్జునచిత్రాలకి పనిచేసిన ఓం ప్రకాష్ కెమరామెన్ పనిచేస్తున్నారు.





బ్లూ వేల్ కారణంగా దేశంలో ఎవరూ చనిపోలేదు : స్పష్టం చేసిన కేంద్రం

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
5 జనవరి 2018

- లోక్‌సభలో వెల్లడించిన హోమ్ శాఖ సహాయ మంత్రి
- కమిటీ విచారణలో తేలిందని వ్యాఖ్య

న్యూఢిల్లీ : గత ఏడాది సంచలనం సృష్టించిన స్మార్ట్ ఫోన్ గేమ్ బ్లూవేల్ కారణంగా దేశంలో ఎవరూ చనిపోలేదని కేంద్రం స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా కొంత మంది టీనేజర్ల ఆత్మహత్యలకు ఈ గేమ్ కారణమని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే, వీటిలో ఎంత నిజం ఉందో తెలుసుకోవడానికి ప్రభుత్వం చొరవ తీసుకుందని, అందు కోసం ఓ కమిటీ కూడా ఏర్పాటు చేసిందని చెబుతూ ఆ కమిటీ నివేదికను కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి హన్స్‌రాజ్ అహిర్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ డైరెక్టర్ జనరల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కమిటీ బ్లూవేల్ కారణంగా జరిగిన ఆత్మహత్యలపై అధ్యయనం చేసింది. ఇందులో భాగంగా ఆత్మహత్య చేసుకున్న చిన్నారుల ఇంటర్నెట్, సోషల్ మీడియా, చాటింగ్ కార్యకలాపాలను విశ్లేషించారు. ఈ విశ్లేషణలో భాగంగా వారి ఆత్మహత్యకు బ్లూవేల్ గేమ్ కారణం కాదని, వేరే ఇతర కారణాలతోనే వారు మరణించినట్లు తేలిందని హన్స్‌రాజ్ తెలిపారు. వివిధ రకాల టాస్కులు చేయవలసిందని చెబుతూ చివరి లెవల్లో ఆత్మహత్య చేసుకోవాలని బ్లూవేల్ గేమ్ ఆదేశాలు ఇస్తుంది. ఆ గేమ్‌లో లీనమైన వారు ఆ ఆదేశాన్ని పాటించి ప్రాణాలు తీసుకునేందుకు సిద్ధపడతారు.

రజనీకాంత్‌కు మద్దతు ప్రకటించిన హీరో విశాల్

- రజనీ కోసం కార్యకర్తగా పని చేస్తా
- అన్ని స్థానాల్లో ప్రచారం చేస్తా
- ఆర్కే నగర్ ఉప ఎన్నికలో దినకరన్‌కు మద్దతు ఇచ్చిన విశాల్
- తన తండ్రి వద్ద రజనీ ఆశీర్వాదం తీసుకోవడంపై స్టాలిన్ మండిపాటు
- కరుణానిధి ఆశీర్వాదం తీసుకున్న రజనీకాంత్
- ద్రవిడ సిద్ధాంతాలను కనుమరుగు చేయాలని చూస్తున్నారు
- ఎవరికి ఓటు వేయాలో ప్రజలకు తెలుసు
- డీఎంకే నేత స్టాలిన్



చెన్నై : రాజకీయాల్లోకి వస్తున్నానని ప్రకటించిన సూపర్ స్టార్ రజనీకాంత్‌కు తమిళ సినీ పరిశ్రమ నుంచి మద్దతు పెరుగుతోంది. రజనీ పార్టీలో రాఘవ లారెన్స్ చేరే అవకాశం ఉందని ఓ వైపు తెలుస్తోంది. మరో వైపు యంగ్ హీరో, తెలుగు వ్యక్తి విశాల్ సైతం రజనీకి మద్దతు పలికాడు. రజనీ కోసం ఓ కార్యకర్తలా పని చేస్తానని, మొత్తం 234 స్థానాల్లో ప్రచారం చేస్తానని విశాల్ తెలిపాడు. రజనీకి విశాల్ మద్దతు పలకడం కీలక పరిణామమని విశ్లేషకులు చెబుతున్నారు. ఆర్కే నగర్ ఉప ఎన్నికలో విశాల్ నామినేషన్ వేసిన సంగతి తెలిసిందే. అయితే, అతని నామినేషన్‌ను తిరస్కరించారు. దీంతో, నిరుత్సాహానికి గురైన విశాల్ ఆ ఎన్నికలో శశికళ సోదరి కుమారుడు దినకరన్‌కు మద్దతు పలికాడు. ఆ తరువాత దినకరన్ ఘన విజయం సాధించారు. తాజాగా రజనీకి విశాల్ మద్దతు పలకడం తమిళనాట చర్చనీయంగా మారింది.

తన తండ్రి వద్ద రజనీ ఆశీర్వాదం తీసుకోవడంపై స్టాలిన్ మండిపాటు : త్వరలో రాజకీయ పార్టీ పెట్టాలని భావిస్తున్న దక్షిణాది సూపర్ స్టార్, తమిళ తలైవా రజనీకాంత్, స్వయంగా డీఎంకే అధినేత కరుణానిధి వద్దకు వచ్చి ఆశీర్వాదం తీసుకోవడంపై ఆయన కుమారుడు స్టాలిన్ మండిపడ్డారు. తమిళనాడులో ద్రవిడ సిద్ధాంతాలను కనుమరుగు చేయాలని కొందరు ప్రయత్నిస్తున్నారని, వారి ఆటలు సాగవని హెచ్చరించారు. తమిళ ప్రజల్లో ద్రవిడ వేదాంతం వేళ్లూనుకుపోయిందని, దాన్ని తొలగించే శక్తి భవిష్యత్ తరాలకు కూడా లేదని అన్నారు. ద్రవిడ సిద్ధాంతంపై రజనీకాంత్‌కు నమ్మకం లేదన్నట్టుగా వ్యాఖ్యానించిన స్టాలిన్ ఎవరికి ఓటు వేయాలో, ఎవరికి ఓటు వేయకూడదో తమిళ ప్రజలకు తెలుసునని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో జరిగే ఎన్నికలు భారత్‌ను ఏలుతున్న ఆర్యులకు, తమ ఉనికి కోసం శ్రమిస్తున్న ద్రవిడులకు మధ్య జరిగే పోరాటంగా ఆయన అభివర్ణించారు. కొత్త పార్టీలు పెడుతున్న వారి వెనుక బీజేపీ హస్తం ఉందని, రాష్ట్రంలో వారి ఆలోచనలు సాగవని త్వరలోనే నిరూపణ అవుతుందని అన్నారు. కాగా, తనను ఆశీర్వదించాలని రజనీకాంత్ స్వయంగా వెళ్లి కరుణానిధిని కలిసిన గంటల వ్యవధిలో స్టాలిన్ ఈ ఆరోపణలు చేయడం గమనార్హం.

మోదీ కోసం ఇజ్రాయెల్ ప్రధాని అరుదైన కానుక!

- కొన్ని నెలల క్రితం ఇజ్రాయెల్‌లో మోదీ పర్యటన



న్యూఢిల్లీ : కొన్ని నెలల క్రితం ప్రధాని నరేంద్ర మోడీ ఇజ్రాయెల్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. ఆ సందర్భంగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యహూతో కలిసి మోడీ సముద్ర తీరంలో బగ్గీ జీపులో ప్రయాణించారు. కాగా, నెతన్యహూ ఈ నెల 14న భారత్‌కు రానున్నారు. మోడీ కోసం ఆయన ఆ జీపును తీసుకువస్తున్నారు. ఆ జీపు ధర 3,90,000 షెకెల్స్ (దాదాపు రూ.70 లక్షలకు పైగా) ఉంటుంది. ఆ జీపునకు రోజుకు 20 వేల లీటర్ల సముద్రపు నీటిని తాగునీరుగా శుద్ధి చేసే ప్రత్యేకత ఉంది. అదే అపరిశుభ్ర నదీ జలాలనైతే రోజుకు 80 వేల లీటర్ల వరకు శుద్ధి చేసే సామర్థ్యం ఉంది. వరదలు వచ్చినప్పుడు తాగునీటి కోసం ఉపయోగకరంగా ఉంటుంది. అలాగే, దీని వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి.

కొత్త టీవీ చానల్, వార్తా పత్రిక ప్రారంభించబోతున్న అన్నా డీఎంకే



చెన్నై : తమిళనాడులో తమ పార్టీ ప్రచారం, కార్యకలాపాల విస్తరణ కోసం త్వరలో ఓ కొత్త టీవీ చానల్, వార్తాపత్రికను అన్నా డీఎంకే పార్టీ ప్రారంభించబోతోంది. వార్తాపత్రికకు నామ్ అమ్మ అని, టీవీ చానల్‌కు అమ్మ టీవీ అని పేర్లు పెట్టనున్నారు. ఇప్పటికే వార్తాపత్రిక ఆవిష్కరణకు సంబంధించి అన్ని రకాల పనులు పూర్తయ్యాయని పార్టీ వర్గాలు వెల్లడించాయి. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల వివరణలు, ప్రతిపక్షాలకు కౌంటర్లు ఇవ్వడమే ధ్యేయంగా ఈ పత్రికను నెలకొల్పనున్నట్లు తెలుస్తోంది. అన్నా డీఎంకే స్థాపకుడు ఎంజీ రామచంద్రన్ జయంతి రోజైన జనవరి 17న గానీ, జయలలిత జయంతి రోజైన ఫిబ్రవరి 24న గానీ ఈ వార్తాపత్రికను ప్రారంభించనున్నట్లు సమాచారం. నామ్ అమ్మ పత్రికకు ఎడిటర్‌గా మరుధు అళగురాజ్ వ్యవహరించనున్నారు. గతంలో నమధు ఎంజీఆర్ పత్రికకు ఆయన ఎడిటర్‌గా పని చేశారు. ప్రస్తుతం ఈ నమధు ఎంజీఆర్ పత్రికను శశికళ కుటుంబ సభ్యులు చూసుకుంటున్నారు.

వేర్వేరు సంవత్సరాల్లో పుట్టిన కవలలు!

ఇద్దరి మధ్య తేడా 18 నిమిషాలే



కాలిఫోర్నియా : వాళ్లిద్దరూ కవలలే. కేవలం 18 నిమిషాల తేడాతో జన్మించారు. కానీ వారి పుట్టిన తేదీల మధ్య ఏడాది తేడా! ఇలా జరగడానికి కారణం కొత్త సంవత్సరం. అవును. అమెరికాలోని కాలిఫోర్నియాకు చెందిన మరియా ఎస్పరెంజాకు ఇద్దరు కవలలు పుట్టారు. 2017 డిసెంబర్ 31 అర్ధరాత్రి 11.58 గంటలకు బాబు జన్మిం చగా, 2018 జనవరి 1న 00.16 గంటలకు పాప జన్మించింది. వీరికి జోయాక్విన్ జూని యర్ ఓంటివెరోస్, ఐతానా దె జీసస్ ఓంటివెరోస్ అని పేర్లు పెట్టారు. నిజానికి వాళ్లిద్దరూ జనవరి 27న జన్మించాల్సి ఉందట. అయితే, డిసెంబర్ 31నే మరియాకు పురిటి నొప్పులు రావడంతో డెలానో రీజినల్ మెడికల్ సెంటర్‌కు తీసుకువచ్చారట. అక్కడి డాక్టర్లు ఆమెకు డెలివరీ చేశారట. తమ 35 ఏళ్ల కెరీర్లో ఇలాంటి అరుదైన ఘటన చూడలేదని అక్కడి డాక్టర్లు చెప్పారు. అలాగే వారి ఆసుపత్రి సంప్రదాయంలో భాగంగా కొత్త సంవత్సరంలో జన్మించిన మొదటి శిశువులకు 3000 డాలర్లు బహుమతిగా ఇచ్చినట్లు వారు తెలిపారు.

మలేసియాకి మారిపోయిన '2.0' టీజర్ రిలీజ్ వేడుక

మలేసియాలో కోలీవుడ్ స్టార్ నైట్



చెన్నై : భారీ బడ్జెట్‌తో, భారీ తారాగణంతో '2.0' చిత్రం తెరకెక్కింది. రజనీకాంత్, అక్షయ్ కుమార్, ఎమీ జాక్సన్ ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సినిమా కోసం అభిమానులంతా ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ఇటీవల దుబాయిలో ఈ సినిమా ఆడియో ఫంక్షన్‌ను ఒక రేంజ్‌లో నిర్వహించారు. ఆ తరువాత టీజర్ విడుదలను హైదరాబాద్‌లో నిర్వహిస్తామని చెప్పారు. కానీ ఆ ఆలోచనను విరమించుకున్నారనేది తాజా సమాచారం. ఈ టీజర్‌ను మలేసియాలో విడుదల చేయాలనే నిర్ణయానికి వచ్చారట. మలేసియాలో తమిళులు ఎక్కువగా ఉండడం వల్ల ప్లాన్ అక్కడికి మారిపోయిందని అంటున్నారు. ఈ నెల 6న అక్కడ 'కోలీవుడ్ స్టార్ నైట్' ను నిర్వహించి, ఆ వేదికపై టీజర్‌ను రిలీజ్ చేస్తారట. ఆ తరువాత కొంత గ్యాప్ తీసుకుని ట్రైలర్‌ను చెన్నైలో విడుదల చేయనున్నారు. తమిళ సంవత్సరాదిని పురస్కరించుకుని ఏప్రిల్ 14న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు.

ఉత్తర కొరియాపై కేరళ ముఖ్యమంత్రి ప్రశంసల జల్లు

ఉత్తర కొరియా అమెరికా ఒత్తిళ్లకు ఏమాత్రం తలొగ్గడం లేదు



తిరువనంతపురం : ఉత్తర కొరియా వరుసగా క్షిపణి పరీక్షలు చేస్తూ యుద్ధ భయాన్ని రేకెత్తిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆ దేశాన్ని ప్రశంసిస్తూ వ్యాఖ్యలు చేయడం ఆశ్చర్యం కలిగించాయి. ఓ కార్యక్రమంలో విజయన్ మాట్లాడుతూ, అమెరికా ఒత్తిళ్లకు ఉత్తర కొరియా ఏమాత్రం తలొగ్గడం లేదని అన్నారు. విజయవంతంగా అమెరికా వ్యతిరేక అజెండా అనుసరిస్తోందని, సామ్రాజ్యవాద శక్తులతో ఎలా పోరాడాలో తెలపడానికి ఆ దేశమే ఉదాహరణ అని అన్నారు. గతంలో కేరళ సీపీఎం రాష్ట్ర కార్యదర్శి కొడియేరి బాలకృష్ణన్ కూడా ఇటువంటి వ్యాఖ్యలే చేశారు.

చైనా అమ్ములపొదిలోకి హైపర్‌సోనిక్ మిసైల్

భారత్, అమెరికాలే టార్గెట్!

బీజింగ్ : అత్యంత సూటిగా, వేగంగా లక్ష్యాలను తాకగల హైపర్‌సోనిక్ క్షిపణి డీఎఫ్-17 చైనా అమ్ములపొదిలో చేరింది. నవంబర్ 1న తొలిసారి, వారం తరువాత మరోసారి దీనిని పరీక్షించింది. భారత్, అమెరికాలే లక్ష్యంగా దీనిని అభివృద్ధి చేసినట్టు తెలుస్తోంది. అలాగే జపాన్‌లోని కొన్ని కీలక ప్రాంతాలను కూడా ఇది ఛేదించగలదు. ఈ హైపర్‌సోనిక్ గ్లైడెడ్ వెహికల్ (హెచ్‌జీవీ)ని 2020 నాటికి సైన్యంలోకి చేర్చడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. మంగోలియాలోని జియాక్యువాన్ ప్రాంతంలో క్షిపణిని పరీక్షించారు. ఖండాంతర క్షిపణుల కంటే వేగంగా, తక్కువ ఎత్తులో ఇవి ప్రయాణించడం వల్ల నిఘా విమానాలకు ఇవి చిక్కే అవకాశం లేదు. పరీక్ష దశలో ఇది గంటకు 1400 కిలో మీటర్ల వేగంతో ప్రయాణించింది. ప్రపంచంలోని మూడు అతిపెద్ద అణ్వస్త్ర దేశాలైన అమెరికా, రష్యా, చైనా హెచ్‌జీవీ టెక్నాలజీని ఎప్పుడో సొంతం చేసుకున్నాయి. భారత్, జపాన్ దేశాల్లోని లక్ష్యాలను ఇవి ఛేదించే అవకాశం ఉండడంతో ఈ రెండు దేశాలకు వీటితో ముప్పు పొంచి ఉన్నట్టే.

కొండచిలువను రైలులో మరచిపోయిన ప్రయాణికుడు

- 150 కిలో మీటర్లు ప్రయాణించిన పాము!
- కొండచిలువను పట్టుకుని రైలెక్కిన ప్రయాణికుడు
- సంచిని మరచిపోయి దిగిపోయాడు
- ఐడీ కార్డుల ఆధారంతో అరెస్ట్



తిరువనంతపురం : కొండచిలువను పట్టుకుని దానిని సంచిలో వేసుకున్న ఓ వ్యక్తి దానితో పాటు రైలు ఎక్కాడు. అయితే దిగేటప్పుడు మాత్రం ఆ సంచిని మరచిపోయాడు. ఆ పాము 150 కిలో మీటర్లు ప్రయాణించినా ఎవరూ ఆ సంచిని పట్టించుకోలేదు. చివరకు బ్యాగులో ఏదో కదులుతున్న విషయాన్ని గుర్తించిన ప్రయాణికుడు ఒకరు అధికారులకు సమాచారం అందించడంతో, వారు వచ్చి సంచిని తనిఖీ చేశారు. అందులో కొండచిలువ ఉండడంతో అందరూ ఆశ్చర్యపోయారు. కేరళలో జరిగిందీ ఘటన. అలప్పుజాకు చెందిన జిజో జార్జ్ (29) ఈ నెల 1న పాలక్కాడ్‌లో అక్రమంగా ఓ కొండచిలువను పట్టుకున్నాడు. దానిని తన సంచిలో వేసుకుని పాలక్కాడ్‌లో ఒట్టప్పాలం-ఎర్నాకుళం రైలు ఎక్కాడు. సంచిని సీటు కింద పెట్టిన జార్జ్ ఎర్నాకుళంలో దానిని మరచిపోయి రైలు దిగాడు. కొండచిలువను పెట్టిన సంచిలోనే అతని ఐడీ కార్డులు, ఇతర వస్తువులు కూడా ఉన్నాయి. కొండ చిలువ ఉన్న సంచి రైలుతో పాటు అలాగే 150 కిలో మీటర్లు ప్రయాణించింది. అయినా ఎవరూ పట్టించుకోలేదు. చివరికి ఓ ప్రయాణికుడు దానిని గమనించి అధికారుల దృష్టికి తీసుకెళ్లాడు. వారు అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. వారువచ్చి బ్యాగును తెరిచి చూసి ఆశ్చర్యపోయారు. అందులో బతికి ఉన్న కొండచిలువ ఉండడంతో దానిని తీసుకెళ్లి కొట్టాయం అడవుల్లో వదిలేశారు. బ్యాగులోని ఐడీ కార్డుల ఆధారంగా అలప్పుజాలోని ఆయన ఇంటిలో జార్జ్‌ను అదుపులోకి తీసుకున్నారు. న్యూ ఇయర్ సెలెబ్రేషన్స్‌లో భాగంగా కొండచిలువను చంపి కూర వండుకునేందుకే దానిని పట్టుకున్నట్టు పోలీసులు అనుమానిస్తున్నారు.

జయలలిత మరణంపై ఎన్నో అనుమానాలు



చెన్నై : ఎంబామింగ్‌లో భాగంగానే జయలలిత ఎడమ దవడపై రంధ్రాలు చేసినట్టు మద్రాస్ మెడికల్ కాలేజీ (ఎంఎంసీ) అనాటమీ విభాగం చీఫ్ డాక్టర్ సుధా శేషయ్యన్ విచారణ కమిటీకి తెలిపారు. జయలలిత మృతిపై ఏర్పాటైన జస్టిస్ ఆర్ముగస్వామి కమిటీ ఎదుట హాజరై సాక్ష్యం చెప్పారు. జయకు అత్యంత సన్నిహితురాలైన ఆమెకు జయ మరణించిన రోజు రాత్రి పది గంటలకు ఆసుపత్రి నుంచి ఫోన్ వచ్చింది. ప్రజలు సందర్శించే వరకు మృతదేహం చెడిపోకుండా, దుర్వాసన రాకుండా ఎంబామింగ్ చేయడానికి తనను రమ్మన్నారని ఆమె పేర్కొన్నారు. తన వైద్య బృందంతో ఆసుపత్రికి చేరుకుని మృతదేహంలోకి రసాయనాలు ఎక్కించేందుకు జయ ఎడమ దవడపై నాలుగు రంధ్రాలు చేసినట్టు వివరించారు. మెథనాల్ సహా వివిధ రసాయనాలు కలిగిన ఐదున్నర లీటర్ల మిశ్రమాన్ని జయ శరీరంలోకి ఇంజెక్షన్ల ద్వారా ఎక్కించినట్టు తెలిపారు. తీవ్ర అస్వస్థతకు గురైన జయలలిత చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో చేరారు. 75 రోజుల చికిత్స తరువాత 2016 డిసెంబర్ 5న తుదిశ్వాస విడిచారు. ఆమె మృతిపై నెలకొన్న అనుమానాలను నివృత్తి చేసేందుకు హైకోర్టు రిటైర్డ్ జడ్జి ఆర్ముగస్వామి నేతృత్వంలో విచారణ కమిటీ ఏర్పాటైంది. ఇప్పటికే పలువురిని ప్రశ్నించిన కమిటీ విచారణను వేగవంతం చేసింది.

కమ్ముకున్న పొగమంచు

- చుట్టూ జనం ఉన్నా ఏమీ కనిపించని వైనం
- యువతిపై అఘాయిత్యం చేసిన కామాంధుడు
- పొగమంచును అనుకూలంగా చేసుకున్న నిందితుడు
- చండీగఢ్‌లో ఘటన
- నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

చండీగఢ్ : దట్టంగా కమ్ముకున్న పొగమంచు, చుట్టూ జనం ఉన్నా ఎవరికీ ఏమీ కనిపించని పరిస్థితి. దాన్నే అలుసుగా తీసుకున్న ఓ కామాంధుడు తన కంటికి కనిపించిన ఓ యువతిని బలాత్కరించాడు. ఈ ఘటన గత నాలుగు రోజులుగా భారీగా పొగమంచు కురుస్తున్న చండీగఢ్‌లో జరిగింది. చుట్టూ ఏమీ కనిపించని విధంగా పొగమంచు కమ్మేయడంతో ఇదే అదనుగా భావించిన ఓ యువకుడు నయాగావ్ ప్రాంతంలో ఓ షాపులో పని చేసి ఇంటికి వస్తున్న యువతిపై అత్యాచారం చేశాడు. చంపుతానని బెదరించడంతో పాటు గతంలో ఓ హత్య కూడా చేశానని చెప్పిన సదరు యువకుడి బలం ముందు బాధితురాలు ఏమీ చేయలేకపోయింది. చుట్టూ పొగమంచు కమ్మేసి ఉండడంతో జనాలు తిరుగుతున్నా ఆమెకు సాయం అందలేదని తెలుస్తోంది. ఇక బాధితురాలి ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించగా అత్యాచారం జరిగినట్టు నివేదిక వెల్లడైంది. దీంతో నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు కేసును దర్యాప్తు జరుపుతున్నట్లు వెల్లడించారు.

తైవాన్ కోర్టు సంచలన తీర్పు

- పెంచి పెద్దవాడిని చేసినందుకు తల్లికి రూ. 4.8 కోట్లు చెల్లించాలని కుమారులకు ఆదేశం
- 20 ఏళ్ల క్రితం తల్లితో ఒప్పందం చేసుకున్న కుమారులు
- వృద్ధురాలు కావడంతో తల్లిని పట్టించుకోని వైనం
- కింది కోర్టు తీర్పును సమర్థించిన సుప్రీం కోర్టు
- డబ్బులు చెల్లించాల్సిందేనని ఆదేశం



తైపీ : తైవాన్ అత్యున్నత న్యాయస్థానం సంచలన తీర్పు చెప్పింది. కుమారుడిని పెంచి, పెద్ద చేసి, విద్యా బుద్ధులు నేర్పినందుకు గాను తైవాన్ కరెన్సీలో 22.33 మిలియన్లు (రూ. 4.8 కోట్లు) చెల్లించాలని ఆదేశించింది. ఈ మేరకు కింది కోర్టు ఇచ్చిన తీర్పు సుప్రీం కోర్టు సమర్థించింది. లో అనే మహిళ 1990లో తన భర్తతో విడాకులు తీసుకుంది. అనంతరం తన ఇద్దరు కుమారులను పెంచి పెద్ద చేసింది. అయితే, ఆమె వృద్ధురాలైన తరువాత కొడుకులు ఇద్దరూ ఆమెను పట్టించుకోవడం మానేశారు. అయితే, కుమారుల వయసు 20 ఏళ్లు ఉన్నప్పుడు తల్లితో వారు ఓ ఒప్పందం కుదుర్చుకున్నారు. తమ ఆదాయంలో 60 శాతాన్ని తల్లికి ఇస్తామని పత్రాలు రాసుకున్నారు. ఒప్పందం కుదుర్చుకుని తరువాత మరచిపోయిన కుమారులకు తల్లి పలు మార్లు గుర్తు చేసింది. అయితే తమను ఇబ్బందులకు గురిచేయవద్దంటూ వారి గాళ్‌ఫ్రెండ్స్ లాయర్ల ద్వారా తల్లికి నోటీసులు పంపించారు. దీంతో లో ఎనిమిదేళ్ల క్రితం కోర్టును ఆశ్రయించింది. కుమారులు ఇద్దరి నుంచి చెరి 5 మిలియన్ తైవాన్ డాలర్లను ఇప్పించాల్సిందిగా కోరింది. కేసును విచారించిన కింది కోర్టు ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం డబ్బులు చెల్లించాల్సిందేనని తీర్పు చెప్పింది. అయితే, కుమారులను పెంచడం తల్లి బాధ్యత అని, దానిని ఆర్థికపరమైన అంశంగా చూడకూడదని వాదిస్తూ వారు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. బుధవారం కేసును విచారించిన న్యాయస్థానం కింది కోర్టు తీర్పును సమర్థించింది. తల్లికి రూ. 4.8 కోట్లు చెల్లించాల్సిందిగా ఆదేశించింది. ఇద్దరూ చెల్లించగలిగే స్థితిలోనే ఉన్నారు కాబట్టి ఇచ్చి తీరాల్సిందేనని స్పష్టం చేసింది.

గోదావరి జిల్లాల్లో కోడి పందేలు

- బరిలో పాకిస్తాన్ కోళ్లు!
- గోదావరి జిల్లాల కోళ్లతో తలపడేందుకు పాకిస్తాన్ కోళ్లు
- తైవాన్, ఇండోనేషియా, మలేషియా బ్రీడ్స్ కోళ్లను తెప్పిస్తున్న వైనం
- ఆయా దేశపు కోళ్లను తెప్పించుకుంటున్న నిర్వాహకులు



రాజమహేంద్రవరం : మరి వారం రోజుల్లో సంక్రాంతి పండగ రానున్నది. ఈ సంక్రాంతి అనగానే, ఇంటి ముంగిట అమ్మాయిలు అందంగా వేసే రంగు రంగుల ముగ్గులు, నోరూరించే పిండి వంటలు, భోగి మంటలు, సంక్రాంతి కానుకగా విడుదలయ్యే ప్రముఖ హీరోల సినిమాలు, సందడి చేసే అభిమానులు.. కనపడతారు. ఆసక్తికరమైన మరో విషయాన్ని కూడా ఈ సందర్భంగా ప్రస్తావించాలి. గోదావరి జిల్లాల్లో నిర్వహించే కోడిపందేలు! పందెం బరిలో దిగే కోడి పుంజులు. వాటి నిర్వాహకులు ఎంతో ఉత్సాహంగా పోటీ పడతారు. ఇప్పటికే కోనసీమలో ఈ సందడి మొదలైంది. ఈసారి జరిగే కోడి పందేలకు ఓ ప్రత్యేకత ఉంది. గోదావరి జిల్లాల కోళ్లతో తలపడేందుకు పాకిస్తాన్ కోళ్లను కూడా సిద్ధం చేస్తున్నారు. కోనసీమ పందెం కోళ్ల పెంపకందారులు ఆ దేశపు కోళ్ల బ్రీడ్‌ను ఇక్కడికి తెప్పించుకుని పెంచుతున్నారు. పాక్ కోళ్లకు మంచి డిమాండ్ ఉంది. కేవలం పాక్ దేశపు కోళ్లనే కాకుండా తైవాన్, ఇండోనేషియా, మలేషియా దేశాల నుంచి ఆయా బ్రీడ్స్ కోళ్లను తెప్పించి పెంచుతున్నారని సమాచారం. కోళ్ల కాళ్లకు కత్తులు కట్టకుండా వేసే పందేల్లో పాక్ బ్రీడ్ కోళ్లు బాగా ఉపయోగపడతాయని చెబుతున్నారు. కాగా, గతంలో వేల రూపాయలతో మొదలైన కోడి పందేలు ఇప్పుడు కోట్ల రూపాయలకు చేరాయి. గత ఏడాది తూర్పు గోదావరి జిల్లాలో వంద కోట్ల రూపాయలకు పైగా చేతులు మారాయి. పశ్చిమ గోదావరి జిల్లా కూడా అదే బాటలో పయనించింది. ఆసక్తికరమైన మరో విషయం ఏమిటంటే, పందెంలో వీరోచితంగా పోరాడి మరణించిన కోడి పుంజుల మాంసానికి మంచి డిమాండ్ ఉంటుంది. ఎందుకంటే, పందెం కోళ్లకు బలమైన ఆహారం తినిపిస్తారు. ఒక్కో కోడి కోసం వేల నుంచి లక్షల రూపాయలు ఖర్చు చేసి మరీ, వాటిని ఎంతో బలంగా నిర్వాహకులు తయారు చేస్తారు. దీంతో, పందెంలో వీర మరణం పొందిన కోడి పుంజు మాంసం మంచి ధర పలుకుతుంది.

ఉగ్రవాదులపై ధోరణి మార్చుకున్న పాక్

- నటనా? నిజమా?
- అమెరికా నుంచి తీవ్ర ఒత్తిడి
- నిధులను ఆపేస్తామని హెచ్చరించిన ట్రంప్
- ఉగ్ర సంస్థల ఆస్తుల సీజ్ కు కదిలిన ప్రభుత్వం
- ఏ ఆస్తులను సీజ్ చేసిందీ చెప్పని పాలకులు



ఇస్లామాబాద్ : అమెరికా హెచ్చరికల ఫలితమో లేక వివిధ దేశాల నుంచి వస్తున్న ఒత్తిడో లేక స్వదేశీ ప్రజలకు పాలకులపై విశ్వాసాన్ని పెంచాలన్న ఆలోచనో తెలియదు గానీ, పాకిస్తాన్ ప్రభుత్వం ఉగ్రవాదులు, వారి సంస్థలపై చర్యలు ప్రారంభించినట్టు కనిపిస్తోంది. పాకిస్తాన్‌లో వాస్తవ పరిస్థితి ఏమిటో తెలియదు గానీ, హఫీజ్ సయీద్ నిర్వహించిన జమాతే ఉద్ దవాతో పాటు లష్కరే తోయిబా వంటి సంస్థల ఆస్తులను సీజ్ చేసే పనులను మొదలు పెట్టినట్టు వార్తలు వస్తున్నాయి. ఉగ్రవాదాన్ని ఆపాల్సిందేనని, అప్పటి వరకూ ఒక్క రూపాయి కూడా ఆ దేశానికి ఇచ్చేది లేదని, 48 గంటల్లోగా చర్యలు ప్రారంభించాలని స్వయంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు పాక్‌పై పెను ప్రభావాన్నే చూపాయని అంతర్జాతీయ రాజకీయ విశ్లేషకులు ఇప్పుడు అంచనా వేస్తున్నారు. అమెరికా హెచ్చరికలతో తమ ధోరణిని మార్చుకున్నట్టు ప్రపంచానికి తెలియజేయాలన్న ఆలోచనలో పడ్డ పాక్ ఇప్పటికే హఫీజ్ సయీద్ సొంత ఉగ్రవాద సంస్థ జమాతే ఉద్ దవా ఇకపై ఎటువంటి విరాళాలనూ స్వీకరించరాదని ఆదేశాలు జారీ చేసింది. అంతే కాదు, ఆ సంస్థ ఆస్తులను ప్రస్తుతం సీజ్ చేస్తున్నామని ప్రకటించింది. అయితే ఏయే ఆస్తులను సీజ్ చేసిందీ మాత్రం ఇంకా పాక్ వెల్లడించక పోవడం గమనార్హం.

దినకరన్‌పై కమలహాసన్ తీవ్ర ఆరోపణలు

- ధన బలంతోనే గెలిచారు
- అన్నా డీఎంకే కూడా వోటర్లకు వెల కట్టింది
- వోటర్లు అమ్ముడుపోయారు



చెన్నై : కేవలం ధన బలంతోనే ఆర్కేనగర్ ఉప ఎన్నికలో శశికళ సోదరి కుమారుడు దినకరన్ గెలుపొందారని ప్రముఖ నటుడు కమలహాసన్ తీవ్ర ఆరోపణలు చేశారు. మన దేశ ప్రజాస్వామ్యానికి, తమిళనాడు రాజకీయాలకు ఆర్కేనగర్ ఉప ఎన్నికలు మాయని మచ్చగా మిగిలాయని విమర్శించారు. వోటర్లను కొనుగోలు చేయడం ద్వారానే దినకరన్ గెలుపు సాధ్యమైందని అన్నారు. పాలక పక్షం అన్నా డీఎంకే కూడా వోటర్లకు వెల కట్టిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తమిళ మేగజీన్ 'ఆనంద వికటన్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కమల్ ఈ వ్యాఖ్యలు చేశారు. వోటర్లపై కూడా కమల్ విమర్శలు గుప్పించారు. మీరు అమ్ముడుపోయారంటూ వ్యాఖ్యానించారు. మరో వైపు కమల్ వ్యాఖ్యలను దినకరన్ ఖండించారు. తన గెలుపును జీర్ణించుకోలేకే కమల్ ఇలాంటి వ్యాఖ్యలు చేశారని ఆయన అన్నారు.

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
5 జనవరి 2018



కొత్త రూ. 10 నోటు రాబోతోంది

- గాంధీ 'సీరీస్‌లో భాగంగా కొత్త నోట్లు
- చాకోలెట్ బ్రౌన్ కలర్
- ఓ వైపు కోణార్క్ సూర్య దేవాలయం

న్యూఢిల్లీ : కొత్త రూ. 10 నోట్లను రిజర్వ్ బ్యాంక్ జారీ చేయబోతోంది. గాంధీ సీరీస్‌లో రాబోతున్న ఈ నోట్లు చాకోలెట్ బ్రౌన్ కలర్‌లో ఉండబోతున్నాయి.

ఈ నోటుపై ఓ వైపు కోణార్క్ సూర్య దేవాలయం ఉండబోతోంది. ఇప్పటికే 100 కోట్ల పీసులను ప్రింట్ చేసినట్టు అధికారులు తెలిపారు. 2015లోనే ఈ నోటు డిజైన్‌ను రూపొందించింది. గత వారంలో ఈ డిజైన్‌కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. నకిలీ నోట్లను అరికట్టే క్రమంలో, తక్కువ డినామినేషన్ నోట్లను ప్రవేశపెడుతోంది.

2016 నవంబర్ 8న పెద్ద నోట్ల చలామణీని రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం ఆ తరువాత చలామణిలో ఉన్న 86 శాతం కరెన్సీని వెనక్కి తీసుకుంది. అప్పటి నుంచి కొత్త నోట్లను ప్రవేశపెడుతూ వస్తోంది.

పెళ్లి పీటలు ఎక్కనున్న దీపికా పదుకునే, రణవీర్ సింగ్



ముంబయి : బాలీవుడ్‌లో మరో భారీ వివాహ వేడుక జరగబోతోందని జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. దీపికా పదుకునే, రణవీర్ సింగ్ వివాహ బంధంతో ఒక్కటి కాబోతున్నారనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. శుక్రవారం (5) దీపిక పుట్టిన రోజు. శుక్రవారంతో ఆమె 32వ ఏట అడుగు పెడుతోంది. పుట్టిన రోజు వేడుకను సెలబ్రేట్ చేసుకోవడానికి వీరిద్దరూ ఇప్పటికే సీక్రెట్‌గా శ్రీలంకకు చేరుకున్నారు. ఈ వేడుకలోనే వీరిద్దరూ ఉంగరాలను మార్చుకోబోతున్నారని జాతీయ మీడియా చెబుతోంది. నిశ్చితార్థం తరువాత మరి కొన్ని రోజుల్లోనే వివాహ వేడుక ఉంటుందని అంటోంది. గత ఐదు సంవత్సరాలుగా వీరిద్దరూ డేటింగ్ చేస్తున్నారు. మరో వైపు, కొత్త సంవత్సరం వేడుకలను దీపిక, రణవీర్ మాల్దీవుల్లోని ఓ లగ్జరీ రిసార్ట్‌లో సెలబ్రేట్ చేసుకున్నారు. అక్కడి నుంచి వారి కుటుంబ సభ్యులతో కలసి శ్రీలంక చేరుకున్నారు.

ఫేస్‌బుక్‌లో ఎక్కువ ప్రస్తావనకు వచ్చిన పార్లమెంటేరియన్లు మోడీ, సచిన్



న్యూఢిల్లీ : సోషల్ మీడియా దిగ్గజం ఫేస్‌బుక్ నివేదిక ప్రకారం గత ఏడాది ఎక్కువగా ప్రస్తావనకు వచ్చిన పార్లమెంటేరియన్లుగా ప్రధాని నరేంద్ర మోడీ, సచిన్ టెండూ ల్కర్ నిలిచారు. ఎక్కువగా ప్రస్తావనకు వచ్చిన లోక్‌సభ సభ్యునిగా మోడీ, రాజ్యసభ సభ్యునిగా సచిన్ నిలిచినట్లు ఫేస్‌బుక్ వెల్లడించింది. 2017లో వచ్చిన లైకులు, షేర్లు, కామెంట్లను విశ్లేషించి ఈ నివేదిక రూపొందించారు. వీరితో పాటు ఆర్కే సిన్హా, అమిత్ షా, అసదుద్దీన్ ఓవైసీ, భాగవత్ మన్ గురించి ఎక్కువగా ప్రస్తావన వచ్చినట్లు ఫేస్‌బుక్ తెలియజేసింది. ఇక ప్రధాని కార్యాల యం, రాష్ట్రపతి కార్యాలయాలు ఎక్కువగా ప్రస్తావనకు వచ్చిన అధికారిక కేంద్రాలుగా నిలిచాయి. మంత్రిత్వశాఖల్లో విదేశాంగ శాఖ మొదటి స్థానంలో నిలిచింది. రాష్ట్ర నాయకుల విషయానికి వస్తే ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, రాజస్థాన్ ముఖ్యమంత్రి వసుంధర రాజే పాపులర్‌గా ఉన్నారు. రాజకీయ పార్టీల్లో బీజేపీ ముందంజలో ఉండగా, ఆమ్ ఆద్మీ, కాంగ్రెస్ పార్టీలు తరువాతి స్థానాల్లో నిలిచాయి.

వామ్మో...! తప్పులే...తప్పులు..!!



- రెవెన్యూ నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం
- భూ రికార్డుల ప్రక్షాళనలో వెలుగులోకి
- నిజామాబాద్‌జిల్లాలో ఏకంగా పెరిగిన భూమి 4.42 లక్షల ఎకరాలు
- 2.4 కోట్ల ఎకరాలకు గాను 75 లక్షల ఎకరాల రికార్డుల్లో తప్పులే
- ఇప్పటిదాకా 66 లక్షల ఎకరాల రికార్డులను సరి చేశారు
- ఒక్క నిజామాబాద్‌లోనే 8 లక్షల ఎకరాల్లో తప్పులు
- కామారెడ్డి, ఖమ్మం జిల్లాల్లో 5 లక్షల ఎకరాల రికార్డుల్లో తప్పులే
- గడువు ముగిసినా ఇంకా 8 జిల్లాల్లో కొనసాగుతున్న ప్రక్రియ

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: వామ్మో...భూ రికార్డులన్నీ తప్పుల తడకలే. ఇంత కాలంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భూములకు సంబంధించిన రికార్డులలో తప్పుల వల్ల భూ యజమానులు ఏ రకంగా నరకాన్ని అనుభ వించారో ఇట్టే తెలుస్తుంది. రికార్డుల్లో ఉన్న తప్పులను ఆసరగా చేసుకొని రెవెన్యూ సిబ్బంది రైతులను ముప్పుతిప్పలు పెట్టేశారు. తప్పులు సరిదిద్దా లంటూ నిత్యం రెవెన్యూ కార్యాలయాలకు చెప్పులు అరిగేలా తిరిగారు. రెవె న్యూ అధికారులు, సిబ్బంది అమ్యామ్యాలు పుచ్చుకొని సరిదిద్దినట్లు నటించే శారు. భూ రికార్డుల్లో తప్పులు ఒకటి కాదు.. రెండు కాదు... ఏకంగా 74 లక్షల తప్పులు. ఏళ్ల తరబడి దిద్దుబాటుకు నోచుకోని భూ రికార్డుల్లో ఉన్న లోపాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'భూ రికార్డుల ప్రక్షాళన' లో వెలుగులోకి వస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 1.7 కోట్ల సర్వే నంబర్లలో 2.4 కోట్ల ఎకరాల భూ విస్తీర్ణం ఉంటే అందులో సుమారు మూడో వంతు.. అంటే 75లక్షల ఎకరాలకు సంబంధించిన రికార్డుల్లో తప్పులు నమోదయ్యా యనే గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇన్నాళ్లూ తప్పులతడకగా సాగిన రెవె న్యూ వ్యవహా రాలను ఎత్తిపొడుస్తున్నాయి. చిన్నదైనా, పెద్దదైనా తప్పులను సరిచేయకపోవడం, దశాబ్దాల తరబడి ఆ తప్పులు అలాగే కొనసాగడం రెవెన్యూ యంత్రాంగం నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది.

లక్షల ఎకరాల రికార్డుల్లో తప్పులు

గత ఏడాది సెప్టెంబర్ 15 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమంలో రికార్డులలో తప్పులు కోకొల్లలుగా వెలుగులోకి వస్తున్నాయి. ఎప్పుడో నిజాం కాలంలో సరిచేసిన రికార్డులను పూర్తిగా సవరించి రైతులకు పెట్టుబడి సాయం అందిస్తామంటూ ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రక్రియలో మొదటి నుంచీ విస్మయకర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. డిసెంబర్ 31, 2017 నాటికే ఈ ప్రక్షాళన కార్యక్రమం గడువు అధికారికంగా ముగిసినా అక్కడక్కడా ఇంకా రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం జరుగుతూనే ఉంది. అయితే, గురువారం వరకు అందిన లెక్కల ప్రకారం మొత్తం 74,42,980 ఎకరాల రికార్డుల్లో తప్పులున్నాయని తేలింది. ముఖ్యంగా కొన్ని జిల్లాల్లో అయితే ఈ తప్పులు లక్షల సంఖ్యలో నమోదయ్యాయి. నిజామాబాద్ జిల్లాలో 9,44,290 ఎకరాల భూ విస్తీర్ణం ఉంటే అది కాస్తా భూ రికార్డుల ప్రక్షాళన తర్వాత ఏకంగా 13,86,943 ఎకరాలకు పెరిగింది. ఇందులో 8,09,827 ఎకరాల రికార్డుల్లో తప్పులు నమోదయ్యాయంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక, సంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, మేడ్చల్‌మల్కాజ్‌గిరి మినహా అన్ని జిల్లాల్లో లక్ష ఎకరాలకు పైగానే తప్పులు కనిపించాయి. ఖమ్మం, కామారెడ్డి జిల్లాల్లో ఇలా నమోదయిన తప్పుల సంఖ్య 5 లక్షలు దాటిందని రెవెన్యూ వర్గాలు వెల్లడించాయి. మంచిర్యాలలో 4.38 లక్షలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 3.46 లక్షల ఎకరాల రికార్డుల్లో తప్పులు నమోదయ్యాయని అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. మిగిలిన అన్ని జిల్లాల్లోనూ పరిశీలిస్తే అత్యల్పంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రికార్డుల్లో తప్పులు తక్కువగా ఉన్నాయని తేలింది. ఇక్కడ మొత్తం భూ విస్తీర్ణం 2,63,582 ఎకరాలుంటే, రికార్డుల పరిశీలన తర్వాత అది 2,92,788 ఎకరాలకు చేరగా, అందులో 2,75,171 ఎకరాల రికార్డులు సరిగా ఉన్నాయని తేలింది. అంటే ఆ జిల్లాలో కేవలం 17,617 ఎకరాల రికార్డుల్లోనే తప్పులు తేలాయి. అందులోనూ 10,935 ఎకరాల రికార్డులను సరిచేయగా, ఇంకా 6,681 ఎకరాల రికార్డులను సరిచేయాల్సి ఉంది. ఇలా లక్షల సంఖ్యలో నమోదయిన తప్పుల్లో ఇప్పటివరకు 66,52,986 ఎకరాల విస్తీర్ణంలోని రికార్డులను సరిచేశారు. మరో 28 లక్షల ఎకరాల్లో రికార్డులను సరిచేసే ప్రక్రియలో రెవెన్యూ యంత్రాంగం నిమగ్నమై ఉంది.

మరో వారం ఆగితేనే

వాస్తవానికి, గత ఏడాది డిసెంబర్ 31తోనే భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం ముగియాల్సి ఉన్నా ఇప్పటి వరకు 22 జిల్లాల్లోనే ఈ ప్రక్రియ పూర్తయిందని అధికారులు చెబుతున్నారు.


సంగారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్ రూరల్, పెద్దపల్లి, జోగుళాంబ గద్వాల జిల్లాల్లో కొంత మేర పూర్తి కావాల్సి ఉంది. మిగిలిన అన్ని జిల్లాల్లో పాత సేత్వార్‌లు, ఖాస్రా పహాణీలలో ఉన్న సర్వే నంబర్ల కన్నా ఎక్కువ సర్వే నంబర్లలోనే పరిశీలన పూర్తయింది.

ఈ ఎనిమిది జిల్లాల్లోనూ నేడో, రేపో ప్రక్రియ పూర్తి కానుంది. అయితే, తప్పులను సరిచేయడంతో పాటు అన్‌లైన్ రికార్డులను కేటగిరీల వారీగా తయారు చేసేందుకు మరో వారంరోజులు పడుతుందని అధికారులంటున్నారు.

ఈ వారం ఆగితేనే రాష్ట్రంలోని భూ కమతాలకు సంబంధించిన పక్కా లెక్కల్లో స్పష్టత వస్తుందని రెవెన్యూ అధికారులు పేర్కొంటున్నారు.

అక్కినేని కుటుంబానికి షాక్ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం

ఎఫ్సీఆర్ఏ లైసెన్స్ కోల్పోయిన అక్కినేని ఇంటర్నేషనల్ ఫౌండేషన్



న్యూఢిల్లీ : అక్కినేని ఫ్యామిలీకి కేంద్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. 'అక్కినేని ఇంటర్నేషనల్ ఫౌండేషన్'కు చెందిన ఎఫ్సీఆర్ఏ లైసెన్స్‌ను రద్దు చేసింది. దేశ వ్యాప్తంగా ఆదాయపు వివరాలు ఇవ్వని పలు ఎన్జీవోల గుర్తింపును రద్దు చేసినట్టు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు రాజ్యసభలో ప్రకటించారు. వాటిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలు ఎన్జీవోలు ఉన్నాయి. తెలంగాణకు చెందిన 190, ఏపీకి చెందిన 450 సంస్థలు ఆ జాబితాలో ఉన్నాయి. ఆ లిస్టులో అక్కినేని ఫౌండేషన్ కూడా ఉంది. విదేశాల నుంచి విరాళాలు అందుకుంటున్న ఎన్జీవోలు వార్షిక ఆదాయ వివరాలను ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ ఆదేశాలను బేఖాతరు చేస్తూ, వివరాలను సమర్పించని సంస్థలపై తాజాగా కేంద్రం వేటు వేసింది. ఎఫ్సీఆర్ఏ లేని ఎన్జీవోలు విదేశాల నుంచి విరాళాలను పొందలేవు. అక్కినేని ఇంటర్నేషనల్ ఫౌండేషన్‌ను 2005లో అక్కినేని నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ ఫౌండేషన్ ద్వారా పలువురు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇస్తున్నారు. మెరిట్ విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ అందజేస్తున్నారు. వీటితో పాటు పలు సేవా కార్యక్రమాలు, కుటుంబ వైద్య శిబిరాలను సంస్థ నిర్వహిస్తోంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044